సూర్య
18వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం | 27 జూలై 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 276
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ విదియ రా.11.29 వరకు, ఆశ్లేష సా.5.30 వరకు వర్జ్యం ఉ.6.16 నుంచి 7.53 వరకు
రాహు కాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## మాల్దీవులతో సంబంధాలు
# బలోపేతం

- మాల్దీవుల పర్యటనలో ప్రముఖ నేతలతో మోడీ
- భారత్‌తో విడదీరాయని బంధం ఉంది
- సుదీర్ఘ బంధానికి హిందూ మహా సముద్రమే సజీవ సాక్ష్యం
- మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు



6లో

మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ ఆసక్తిగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి భారత్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మాల్దీవుల పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ, శనివారం దేశ ఉపాధ్యక్షుడు ఉజ్ హుస్సేన్ మహ్మద్, ఉపాధ్యక్షుడు హుస్సేన్ మహ్మద్ లతీఫ్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యారు. భారత్–మాల్దీవుల మధ్య కీలక సంబంధాల అంశాలపై దృష్టి సారించారని తెలిపారు. మౌలిక వసతులు, సాంకేతికత, వాతావరణ మార్పు, ఇంధనం వంటి అనేక రంగాల్లో మా దేశాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి. ఇది మన ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. రానున్న సంవత్సరాల్లో ఈ భాగస్వామ్యం మరింతగా బలోపేతం చేసుకోవాలని ఆశిస్తున్నా' అని ప్రధాని మోడీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## యూఎస్ వీసా మరింత కఠినం



- పౌరసత్వం కోసం పరీక్షలు తప్పని సరి
- యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ నూతన అధ్యక్షుడు జోసెఫ్ ఎడ్లో వెల్లడి

వివరాలు-6లో

## కేదార్‌నాథ్ యాత్ర నిలిపివేత



6లో

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గత కొన్ని రోజులు భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తోన్నాయి. నదులు పొంగిపొర్లటంతో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అధికారులు ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లుగా ప్రకటించారు.

## జవాన్ల త్యాగం
# మరువలేం

- ప్రతీ తరానికి వారు స్ఫూర్తిదాయకమే
- కార్గిల్ అమరవీరులకు ముర్ము, మోడీ నివాళులు
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్, విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేలు నివాళి
- జవాన్ల అసాధారణ శౌర్యం, ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతీక
- కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియో విడుదల

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ, యుద్ధంలో ధైర్యసాహసాలతో పోరాడిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



6లో

## 40 దేశాలకు
# ఉచిత టూరిస్టు వీసా

శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం




6లో

## మణిపూర్‌లో భద్రతా బలగాలకు
# విజయం

- భారీ ఎత్తున ఆయుధాల స్వాధీనం
- పెద్ద సంఖ్యలో గన్స్, బుల్లెట్స్, గ్రెనేడ్స్



6లో

మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణలో విద్యకే
# అధిక ప్రాధాన్యత

- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- ఐటిఐలను ఏటిసిలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది
- అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అభివృద్ధి చేస్తాం
- శాతవాహనులు పాలించిన గడ్డ.. కరీంనగర్
- ఈ జిల్లా బిడ్డగా మరింత అభివృద్ధి చేస్తా
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. యంగ్ ఇండియా, స్కిల్ ఇండియా, యంగ్ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఐటిఐలను ఏటిసిలుగా, అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.



3లో



## జైపాల్‌రెడ్డి స్ఫూర్తితో
# ప్రభుత్వం నడుస్తోంది

- వారి స్ఫూర్తితో రాజకీయాల్లో కొనసాగాలి : ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్
- సీఎం రేవంత్ రెడ్డి

కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని, ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్మెంట్ పెరిగిందని అన్నారు. రాజకీయాల్లో కార్యకర్తలు కనుమరుగై వాలంటీర్లు పెరిగిపోయారని పెర్కోన్నారు. పీవీ నరసింహారావు, జైపాల్రెడ్డి స్ఫూర్తి రాజకీయాల్లో కొనసాగాలని పిలుపునిచ్చారు.

## ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా
# హైదరాబాద్



- అప్పటికీ.. ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో ఎన్నో మార్పులు
- సమానత్వ శిల్పులు, హక్కుల సంరక్షకులు న్యాయవాదులు
- వృత్తిగా కాదు... సమాజం పట్ల బాధ్యతగా చూడాలని యువ న్యాయవాదులకు మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు-2లో

## అంతా ఇంతే!




మా అమ్మాయికి అమెరికా సంబంధం వద్దు, ఇండియా సంబంధం చూడండి

## చేనేత అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష



3లో

- ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి తుమ్మల
- మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించబోయే చీరల ఉత్పత్తి వేగవంతం చేయాలి
- మంత్రి తుమ్మల

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకపోతే రాష్ట్రవ్యాప్తంగా
# బిజెపికి హరావో ఉద్యమం

- మైనార్టీ రిజర్వేషన్లను సాకు చూపించి బీసీల రిజర్వేషన్లకు గండి కొట్టొద్దు
- బీసీ రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి మాటలు పూర్తిగా అవాస్తవం
- బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే వరకు కేంద్ర ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా పోరాటం చేస్తాం
- ఆగస్టు 7న గోవాలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నాం
- బీసీ మహిళా సంఘం వాల్ పోస్టర్ ఆవిష్కరణలో బీసీ
- సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించవలసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై అవాస్తవాలు మాట్లాడదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కిషన్ రెడ్డి నిన్న దిల్లీలో మాట్లాడిన మాటల్లో ఏమాత్రం నిజం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.



3లో

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు
# రూ.5 లక్షలు



2లో

- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్
- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## గోవా గవర్నర్‌గా అశోక్
# ప్రమాణస్వీకారం

- ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- దర్బార్ హాల్‌లో బాధ్యతల స్వీకరణ
- హాజరైన అధికార, తెలుగుదేశం ప్రముఖులు
- ఏపి అంతటా వెల్లువెత్తుతున్న అభినందనలు




6లో

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. పనాజీలోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆయనతో ప్రమాణం చేయించారు.



## వరంగల్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలని... జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లు, గురుకుల పాఠశాలలను సీఎం ఆదేశాల మేరకు వారంలో ఒకటి, రెండుసార్లు సందర్శించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రివ్యూ సమావేశంలో మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో రివ్యూ మీటింగు జరిగింది. వరంగల్ నగర అభివృద్ధి, వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై మంత్రులు సంయుక్తంగా సమీక్షించారు. ఈ సమావేశం ఇన్–చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరగగా, మంత్రి సీతక్క, ప్రభుత్వ అడ్వైజర్ వేం నరేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించాలని మంత్రి సురేఖ చెప్పారు. వెటర్నరీ ఆసుపత్రులను కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో పశువులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డిపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు.

# జైపాల్‌రెడ్డి స్ఫూర్తితో మా ప్రభుత్వం నడుస్తోంది

**● సీఎం రేవంత్ రెడ్డి ● వారి స్ఫూర్తితో రాజకీయాల్లో కొనసాగాలి : ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని, ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్మెంట్ పెరిగిందని అన్నారు. రాజకీయాల్లో కార్యకర్తలు కనుమరుగై వాలంటీర్లు పెరిగిపోయారని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు, జైపాల్రెడ్డి స్ఫూర్తి రాజకీయాల్లో కొనసాగాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చింది : కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు అమోఘమని, ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు ఇవ్వాళ ఏ ప్రతిపక్ష పార్టీకైనా మంచి చేస్తున్నాయని కొనియాడారు. 1969- 2019 వరకు 50 ఏళ్లు ప్రజల కోసమే కృషి చేశారని తెలిపారు. ఆయన కల్వకుర్తి ఎంఎల్ఏగా ఉన్నప్పుడు అక్కడ కరెంట్ తేవడానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. గొప్ప వక్త అందుకే ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు.

అందరికీ నిరసన తెలిపే హక్కు ఉంది : తాను సీఎం అయ్యాక శాసన సభలో ఎవరినీ సస్పెండ్ చేయలేదని, తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే ధర్నా చౌక్ తిరిగి ప్రారంభించామని పేర్కొన్నారు. అందరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, జైపాల్ రెడ్డి స్ఫూర్తితో తమ ప్రభుత్వం నడుస్తుందని తెలిపారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ అవార్డు అందుకున్న వారికి అభినందనలు తెలియజేశారు.





తెలంగాణ కోసం జైపాల్రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియాగాంధీ కూడా ఓసారి చెప్పారు. ఇవాళ ఐడియాలజీ పాలిటిక్స్ కనుమరుగై స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయి. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్మెంట్ పెరిగింది. రాజకీయాల్లో కార్యకర్తలు కనుమరుగై వాలంటీర్లు పెరిగిపోయారు. పీవీ నరసింహారావు, జైపాల్రెడ్డి స్ఫూర్తి రాజకీయాల్లో కొనసాగాలి. అని సీఎం రేవంత్ రెడ్డి, అన్నారు.

మోహన్గురుస్వామికి సూదిని జైపాల్రెడ్డి అవార్డు ప్రదానం : ఇక్ఫాయ్, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోహన్గురుస్వామికి సూదిని జైపాల్రెడ్డి అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అందజేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ లోని తార కన్వెన్షన్ హాలులో అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధికి సంబంధించి రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా మండలాల, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి లతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు 10 వేల 50 మంది కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 27 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

**● వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి ● ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్**

**● వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు ● రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్–చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్లో ఆర్ ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్ధిదారులను గుర్తించి 863 ప్లాట్లు కేటాయించడం జరిగిందని తెలపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్టైల్ పార్కులో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు. భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్వే, గ్లాస్బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, 2.06 కోట్ల రూపాయిల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి గారు సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. హాస్టల్ లో విద్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, శ్రీ అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.





# ఎరువుల లోటు లేకుండా చూస్తాం

**ఎరువుల నిల్వలపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో సమీక్ష**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎరువుల సరఫరాపై సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించగా, వ్యవసాయశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి వానాకాలం (ఖరీఫ్) సీజన్ ప్రారంభానికి ముందు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో సమావేశమై, వారి అవసరాలను పరిశీలించి ఎరువుల సరఫరాకు సంబంధించిన వార్షిక కేటాయింపులు చేసే ప్రక్రియలో భాగంగా 2025 ఖరీఫ్ సీజన్కు కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించింది. కేటాయించిన మొత్తం 9.80 ఎల్ఎంటిఎస్ ను నెలవారీ ప్రణాళికల రూపంలో రాష్ట్రానికి పంపిణీ చేయాల్సి ఉండగా, ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025 వరకు మొత్తం 5.00 ఎల్ఎంటి ఎస్ యూరియా సరఫరా చేయాలని కేంద్రం ప్రణాళిక చేసింది. అయితే ఈ మూడునెలల కాలంలో రాష్ట్రానికి కేవలం 3.07 ఎల్ఎం టీఎస్ మాత్రమే సరఫరా కావడం జరిగింది. దీనివల్ల మొత్తం 1.93 ఎల్ఎంటిఎస్ యూరియా లోటు ఏర్పడింది. నెలవారీగా పరిశీలిస్తే, ఏప్రిల్ నెలలో 1.70 ఎల్ఎంటిఎస్ కి గాను 1.21 ఎల్ఎంటిఎస్ మాత్రమే సరఫరా కాగా, 0.49 ఎల్ఎంటిఎస్ (29%) లోటు ఏర్పడింది. మే నెలలో 1.60 ఎల్ఎంటిఎస్ సరఫరా చేయాల్సి ఉండగా కేవలం 0.88 ఎల్ఎంటిఎస్ మాత్రమే అందింది. ఇది 0.72 ఎల్ఎంటిఎస్ లోటు. జూన్ నెలలో కూడా ఇదే విధంగా 1.70 ఎల్ఎంటిఎస్ ప్రణాళికకు 0.98 ఎల్ఎంటిఎస్ మాత్రమే సరఫరా కావడం వల్ల 0.72 ఎల్ఎంటి (42%) లోటు నమోదైంది అని మంత్రి తెలిపారు.

దీనితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సరఫరా పెంచాలని డిమాండ్ చేస్తూ, మే నెలలో రెండు సార్లు, జూన్ నెలలో రెండు సార్లు, జులైలో ఒకసారి లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కూడా ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జూన్, జులై నెలలో లేఖలు రాయడమే కాకుండా, స్వయంగా కేంద్ర రసాయన ఎరువుల మంత్రి గారిని కలిసి ప్రత్యేకంగా వినతిపత్రం సమర్పించారు. అయినప్పటికి కేంద్ర ఎరువుల శాఖ జులై నెలకు రాష్ట్రానికి కేటాయించిన తదనుగుణంగా మంత్రి ఆదేశాల మేరకు నిన్న జాయింట్ సెక్రటరీ శివశంకర్ కేంద్ర ఎరువుల శాఖ అధికారులను కల్సి, రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను త్వరితగతిన పంపించాల్సిందిగా కోరగా, వచ్చే మాసములో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు, రాష్ట్ర అవసరాల మేరకు పంపిణి చేస్తామని కేంద్ర ప్రభుత్వ అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే 4.73 ఎల్ ఎం టి ఎస్ యూరియాను రైతులు కొనుగోలు చేశారని, వచ్చే ఆగస్టు మాసములో యూరియా వాడకం ఎక్కువగా వుంటుందని, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

దీనిలో మొత్తం ఆగస్టు మాసంలో నెలవారి కేటాయింపులతో పాటు, ఇప్పటి దాకా ఏర్పడిన 1.93 లక్షల మెట్రిక్ టన్నుల లోటుతో పాటు జులై మాసంలో ఇంకా సరఫరా కావాల్సిన 0.44 ఎల్ఎంటి ఎస్ ఎరువులను, ఆగస్టు నెలవారి కేటాయింపులతో కలిపి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని కేంద్ర మంత్రి నడ్డా ను మరోమారు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంగా రాష్ట్రములో ఎక్కడా కూడా యూరియా ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు అమ్మకుండా పటిష్ట చర్యలను ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యములో చేపట్టడం జరిగిందని డైరెక్టర్ మంత్రిగారికి తెలియజేయగా, వివిధ ఎరువుల కంపెనీల డీలర్లను ఏ ప్రొడక్టు లింకులు పెట్టకుండా విక్రయించేటందుకు వీలుగా కంపెనీ ప్రతినిధులను ఆదేశించాల్సిందిగా, అదేసమయంలో ఏ డీలరు కూడా లింక్ పెట్టి అమ్మితే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి ఆదేశించారు.

## ఎలక్ట్రానిక్స్ రంగంలో గేమ్‌ఛేంజర్!

**● స్వదేశీ మైక్రోచిప్ రూపొందించిన ఉస్మానియా వర్సిటీ ● ఓయూలో స్వీయ ఆధారిత సెమీకండక్టర్ రూపకల్పన ●స్వదేశీ మైక్రోచిప్ తయారు చేసిన తొలి వర్సిటీగా ఓయూ రికార్డు ● పరిశోధనలు నిర్వహించి చిప్ తయారు చేసిన విద్యార్థులు ● పరిశోధకులను అభినందించిన ఓయూ వీసీ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ఇంజినీరింగ్ కాలేజీ రూపొందించిన స్వదేశీ మైక్రోచిప్ సిద్ధమైంది. స్వీయ ఆధారిత సెమీకండక్టర్ చిప్ను వర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ నగరంలోని సీబీఐటీ సహకారంతో ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ పరిశోధనలు నిర్వహించారు.

స్వదేశీ మైక్రోచిప్ తయారు చేసిన తొలి వర్సిటీగా : పంజాబ్ మొహాలి ఎస్సీఎల్(సెమీకండక్టర్ ల్యాబొరేటరీ) ప్రయోగశాలలో ఈ చిప్ పనితీరును అక్కడి సైంటిస్టు పరిశీలించి ఆమోదించడంతో స్వదేశీ మైక్రోచిప్పై అధికార ముద్ర పడింది. దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో స్వదేశీ మైక్రోచిప్ తయారుచేసిన తొలి వర్సిటీగా ఓయూ చరిత్ర సృష్టించిందని ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం వెల్లడించారు. సూక్ష్మస్థాయిలో పరిశోధనలు నిర్వహించి విజయం సాధించిన ప్రొఫెసర్లు, విద్యార్థులను ఆయన అభినందించారు.

బ్లూటూత్ ఫ్రీక్వెన్సీ ఆధారంగా : బ్లూటూత్ ఫ్రీక్వెన్సీ ఆధారంగా పనిచేసే ఈ సెమీకండక్టర్ చిప్, గడియారం, స్మార్ట్ఫోన్, రాకెట్లలోని యంత్రాల అంతర్గత సామర్థ్యం పెంచుతుంది. ఫ్రీక్వెన్సీ సింథసైజర్ పేరుతో దీన్ని వ్యవహరిస్తున్నారు. చిప్ టు స్టార్టప్ పథకం కింద ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసింది. ఇక డిజిటల్ పద్ధతుల్లో పనిచేసే వాహనాలు, పరికరాలు, ఇతర వస్తువుల అంతర్గత సామర్థ్యాన్ని ఈ మైక్రోచిప్ పెంచుతుంది. భవిష్యత్లో వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలున్నాయి.

ఎలక్ట్రానిక్ వస్తువుల రూపకల్పనలో గేమ్ ఛేంజర్ : ఫ్రీక్వెన్సీ సింథసైజర్ చిప్ మన ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల రూపకల్పనలో గేమ్ఛేంజర్. మెకానికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 90 శాతం మైక్రోచిప్లను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం బ్లూటూత్ పరిజ్ఞానంతో పరిమితంగా సమాచారాన్ని, వీడియోలను, ఫైళ్లను ఇతరులకు పంపేందుకు వీలుండగా ఈ చిప్ ఉంటే అపరిమిత డేటాను ట్రాన్స్ఫర్ చేయవచ్చని ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.చంద్రశేఖర్ తెలిపారు.

సెమీకండక్టర్లు ఎందుకంత కీలకం : మొబైల్ ఫోన్లు, ల్యాప్టాప్లు, స్మార్ట్ టీవీలు మొదలు మోటారు కార్లు, ఫైటర్ జెట్ విమానాల వరకు ఏది నడవాలన్నా మైక్రోచిప్ సెమీకండక్టర్లు చాలా అవసరం. ఒక రకంగా చెప్పాలంటే ఎలక్ట్రానిక్ సాధనాలకు మైక్రోచిప్లు ఊపిరి లాంటివి. ఇవి ముఖ్యంగా దక్షిణ కొరియా, తైవాన్, చైనా లాంటి దేశాల్లో తయారవుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యమున్నటువంటి సెమీకండక్టర్ల డిజైన్, ఉత్పత్తి దిశగా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాయి. ఈ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువ.

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రపంచంలోనే తెలంగాణను నైపుణ్య రాజధానిగా మార్చేదిశగా తెలంగాణ సర్కారు అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్న యూ.కెకు చెందిన సెమీకండక్టర్ దిగ్గజ సంస్థ ఆర్మ్ హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులతో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు ఇప్పటికే భేటీ అయ్యారు. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు రాష్ట్రంలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామిక అభివృద్ధి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధి చెందితే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయి.

## సంపదపై ఆధిపత్యం

# రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం

**● పౌరుల హక్కుల ద్రోహానికి సమానం ● ఆర్థిక అసమానతలు ప్రమాదకరం ● 284 మంది చేతిలో 98 లక్షల కోట్ల సంపద కేంద్రీకృతమై ఉంది ● దేశ జీడీపీలో ఇది మూడో వంతు ● పేదలు సబ్సిడీలకే పరిమితం కావడం దురదృష్టకరం ● బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అగ్రవర్గాల చేతిలో ఆర్థిక వునాదులు కనిపిస్తున్నాయని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ పుణ్యమా అని గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకరంగా పెరిగిపోతున్నాయి. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంను అందిస్తానని చెప్పినప్పకిని సోషల్ , సెక్యులర్, డెమొక్రటిక్ రిపబ్లిక్గా అభివృద్ధి చెందాల్సిన భారతదేశం లో కొందరికి మాత్రమే అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. మిగతావారు ప్రభుత్వ సబ్సిడీల మీద బతకాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది. హురున్ ఇండియా 2025 రిపోర్ట్ ప్రకారం భారత దేశం లో బిలియన్ డాలర్ పై బడి సంపద ఉన్న 284మంది చేతిలో రూపాయలు 98 లక్షల కోట్ల దేశ సంపద కేంద్రకృతమైంది .ఇది దేశ జిడిపిలో 3వ వంతు అలాగే భారతదేశంలో అత్యధికంగా బిలినియర్లు ఉన్న రాష్ట్రంలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ బిలియన్ డాలర్ సంపద గల వాళ్ళు హైదరాబాద్ లో 18 మంది ఉండగా ఒక్కరూ కూడా బీసీ /ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ వర్గానికి చెందినవారు లేరు . ఇది కేవలం ప్రమాద సంకేతం మాత్రమే కాదు ఇది పౌర హక్కుల ద్రోహానికి సమానం. ఈ సంపద సృష్టి ప్రధానంగా ఫార్మా, రియల్ ఎస్టేట్, సినిమా, మీడియా, ప్రైవేట్ వైద్య, విద్యా రంగాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్,కాంట్రాక్టర్స్ జ్యువెలరీ, సిమెంట్, లాజిస్టిక్స్ రంగాల్లో చోటు చేసుకుంది. ఈ రంగాలన్నీ దశాబ్దాలుగా అగ్రవర్ణాల ఆధిపత్యంలో ఉన్నాయి. అవకాశం లేకుండా అణగారిపోయిన బీసీలకు ఈ రంగాల్లో ప్రవేశం సులభం కాదు. ఈ కారణంగా, భారతదేశంలో ధనవంతుడు మరింత ధనవంతుడు, పేదవాడు మరింత పేదవాడు అవుతున్నాడు ఈ స్థితి కేవలం ఆర్థిక అసమానతాలకే కాదు, సామాజిక సమతుల్యత కూడా దెబ్బతింటుంది. అనాదిగా అణ గారిన వర్గాల అభివృద్ధి నినాదానికే ,పుస్తకాలకే మాత్రం పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రైవేటీకరణ పేరుతో కార్మిక చట్టాలన్నీ మార్చేసి ఈ దేశంలో కార్మికులకు ఉపాధి భద్రత లేకుండా చేయడం జరిగింది. దేశం ఈరోజు నాలుగు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక పరిస్థితికి చేరినప్పటికిని తలసరి ఆదాయం 3000 డాలర్లకు మించి లేదు ఇది ఈ దేశంలో ఉన్నటువంటి మెజారిటీ బహుజనుల దుస్థితి . భారత రాజ్యాంగ లక్ష్యాలను సాకారం చేయాలంటే సంపద పునర్వినియోగం, సామాజిక సామరస్యానికి అనుగుణంగా ఆర్థిక విధానాల రూపకల్పన అత్యవసరం. లేదంటే, దేశ అభివృద్ధి కొందరికి మాత్రమే పరిమితమై, మెజారిటీ ప్రజలకు పేదరికం, నిరుద్యోగం, అనారోగ్యం,శ్రమ దోపిడీ ,అవమానాలే, వాస్తవిక భారత్‌గా మిగిలిపోతుంది. అగ్రకులాలు అధికారం రెండు కలిసిపోవడంతో బహుజనులకు ఎదగడానికి అవకాశాలు లేకుండా పోయాయి.ఇలాంటి పరిస్థితులు మార్చాలంటే బహుజనుల చేతికి రాజ్యాధికారం రావాలి. ప్రభుత్వ పాలసీలు మార్చాల్సిన అవసరం ఉంది .నిజానికి ఈ దేశ సంపద ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి చెందాలి .కొద్దిమందికే పరిమితం కాకూడదు .అందుకే బహుజనుల రాజ్యాధికారమే దీనికి పరిష్కార మార్గం.

**రాష్ట్రంలో18 మంది కుబేరుల జాబితా కులం ఈ విధం గా ఉన్నాయి**

1. దివి మురళి (దివిస్ లాబ్స్) 10 బిలియన్లు–కమ్మ
2. పి.పిచ్చి రెడ్డి –5.8 బిలియన్స్– రెడ్డి
3. టీవీ కృష్ణారెడ్డి (ఎం ఈ ఐ ఎల్) 5.6 బిలియన్లు– రెడ్డి
4. ప్రతాప్ సిరెడ్డి (అపోలో హాస్పిటల్స్) 3.3 బిలియన్లు– రెడ్డి
5. వి.వి.రాంప్రసాద్ రెడ్డి (అరబిందో ఫార్మా) 3.3 బిలియన్లు– రెడ్డి
6. బి. పార్ధ సారథి రెడ్డి (హెటిరో ల్యాబ్స్) 3.1 బిలియన్లు– రెడ్డి
7. కే. సతీష్ రెడ్డి (డాక్టర్ రెడ్డీస్) 2.3 బిలియన్లు – రెడ్డి
8. సుబ్రహ్మణ్యం రెడ్డి (అపర్ణ కన్స్ట్రక్షన్స్) 2.1 బిలియన్లు– రెడ్డి
9. సి.వెంకటేశ్వర రెడ్డి (అపర్ణ) 2.1 బిలియన్లు రెడ్డి –
10. ఎం. సత్యనారాయణ రెడ్డి (ఏం ఎస్ ఎన్ ల్యాబ్స్) 2 .1 బిలియన్లు – రెడ్డి
11. జి.ఎం.ఆర్ కుటుంబం 1.7 బిలియన్లు – వైశ్య
12. జూపల్లి రామేశ్వరరావు (మైహోమ్) 1.7 బిలియన్లు,,,
13. జీవీ ప్రసాద్ (డాక్టర్ రెడ్డీస్) 1.6 బిలియన్లు – రెడ్డి
14. మహిమ దాట్ల (నాట్కో) 1.5 బిలియన్లు – బి ఈ లిమిటెడ్– రాజులు
15. ఎస్. విశ్వేశ్వర రెడ్డి 1.1 బిలియన్లు రెడ్డి –
16. వి.సి.నన్నపనేని నాట్కో ఫార్మా 1.1 – కమ్మ
17. జగదీష్ ప్రసాద్ అలూరు ) ఎచ్బీఎల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ 1.1 బిలియన్లు– రాజు,
18. వెంకట్ జాస్తి (సువెన్ లైఫ్ సైన్సెస్) 1.07 బిలియన్లు – కమ్మ

ఈ మొత్తం జాబితాలో, బీసీలకు / బహుజనులకు ప్రాతినిధ్యం లేదు.



## ఏఐను పరిపాలనలో ఉపయోగించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఏఐను పరిపాలనలో ఉపయోగించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎంసీఆర్హెచ్ఆర్డీ (మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ)లో శనివారం గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ కీలక సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్బాబు పాల్గొన్నారు. సమావేశానికి ఎంసీఆర్హెచ్ఆర్డీ వైస్ చైర్పర్సన్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్అండ్ బీ ఈఎన్సీ జయ భారతి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎంసీఆర్హెచ్ఆర్డీని దేశంలోనే అత్యుత్తమ శిక్షణ సంస్థగా నిలపాలని ఆకాంక్షించారు. దీనికి ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సంస్థ స్వయం సమృద్ధి సాధించి, ఆర్థికంగా పురోగమించాలని సూచించారు. పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నొక్కిచెప్పారు. దేశంలోనే మొట్టమొదట పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను పూర్తిస్థాయిలో ఉపయోగించిన రాష్ట్రంగా తెలంగాణ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అందుకు తగిన విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారి వరకు అందరికీ సమగ్ర శిక్షణ అందించాలని సూచించారు. అంతేకాకుండా, స్వయం సహాయక సంఘాల నాయకులకు జిల్లా, మండల స్థాయిల్లో రెండు రోజులపాటు శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలని భట్టి విక్రమార్క అన్నారు. గత పదేళ్లుగా ఎంసీఆర్హెచ్ఆర్డీపై తగినంత దృష్టి సారించలేదని పేర్కొన్న ఆయన, ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్-కమిటీ సమావేశం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.

# తెలంగాణలో విద్యకే అధిక ప్రాధాన్యత

● యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ● ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది ● అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అభివృద్ధి చేస్తాం ● శాతవాహనులు పాలించిన గడ్డ.. కరీంనగర్ ● ఈ జిల్లా బిడ్డగా మరింత అభివృద్ధి చేస్తా ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. యంగ్ ఇండియా, స్కిల్ ఇండియా, యంగ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా, అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. శనివారం శాతవాహన యూనివర్సిటీ లోని పరిపాలన విభాగం మొదటి అంతస్తుకు 9 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. అనంతరం యూనివర్సిటీ లో అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన, రెనోవేషన్ చేసిన ఆడిటోరియం ను ప్రారంభించిన మంత్రి. కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వీసీ ఉమేష్ కుమార్ ,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఆ స్థలాన్ని చూపెట్టి 200 ఎకరాలు సేకరించి 2008 వైస్రాయ్ హయాంలో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు యూనివర్సిటీ కి కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేశాం. 2004- 09 మధ్య వచ్చిన ఇంజనీరింగ్ కాలేజ్ జీవన్ రెడ్డి,తరువాత వచ్చిన ఇంజనీరింగ్ కళాశాల శ్రీధర్ బాబు తీసుకుపోయారు.తరువాత చాలా కాలం తర్వాత హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజ్, శాతవాహన యూనివర్సిటీ కి లా కాలేజ్ తెచ్చుకోవడం జరిగింది. ఈరోజు శాతవాహన యూనివర్సిటీ లో అడ్మినిస్ట్రేటివ్ భవనంలో మొదటి అంతస్తుకు ,యూనివర్సిటీ లో అంతర్గత పైప్ లైన్ కు శంకుస్థాపన చేసుకున్నాం. శాతవాహన యూనివర్సిటీ కి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఫుడ్ అండ్ సైన్స్ కోర్సు తేవడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అభివృద్ధి చేయడం జరుగుతుంది. కుల గణన సర్వే ద్వారా మాతృ భాష ,జాతీయ భాష , అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ కి కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.ఏ భాష కు మేము వ్యతిరేకం కాదు అన్ని నేర్చుకోవాలి. కాంపిటేటివ్ లో ముందుకు వెళ్లాలంటే ఇంగ్లీష్ లో శిక్షణ పొందాలి. పనిలో స్కిల్స్ ఉంటే లక్ష రూపాయల జీతాలు కూడా వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగు. శాతవాహన యూనివర్సిటీ కి ఫార్మసీ ,లా కాలేజ్,ఇంజనీరింగ్ కాలేజ్ ఐటీఐల వద్దాయి. జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. శాతవాహన యూనివర్సిటీ తెలంగాణ లోనే అత్యున్నత స్థానం పొందేలా విద్యార్థులు , అధ్యాపకులు అందిపుచ్చుకోవాలి. పోటీ ప్రపంచంలో మీ గమ్యాన్ని చేరుకునేలా కష్టపడాలి. ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. మార్చ్ లోపు ఇంకో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. గురుకులాల్లో చదివే పిల్లలకు మెస్ చార్జీలు పెంచాం.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కడుతున్నాం. శాతవాహనులు పరిపాలించిన గడ్డ..ఇక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకుందాం. శాతవాహన ఉత్సవాలు కరీంనగర్ లో ఘనంగా జరుపుకుందాం. జిల్లా కేంద్రం బిడ్డగా యూనివర్సిటీ నీ మరింత అభివృద్ధి చేస్తాం. జిల్లాలో 4 ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు.. కోర్సులలో వ్యవసాయ కాలేజ్ ఉండేది నేను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ ,సిరిసిల్లకు రెండు కేంద్రీయ విద్యాలయాలు తెచ్చాం.. మోడల్ స్కూల్ లు తెచ్చాం. పాస్ పోర్ట్ ఆఫీస్ తెచ్చాం.. తిరుపతికి రైలు తెచ్చాం రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. అడ్మినిస్ట్రేటివ్ భవనానికి , అంతర్గత నీటి సరఫరా కు శంకుస్థాపన చేసుకున్నాం. ఉమ్మడి జిల్లాకు ఎక్కడ విద్యకు సంబంధించిన సమస్యలు ఎదురైన మా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురండి. డిసెంబర్ 4 న ముఖ్యమంత్రి పెద్దపల్లి పర్యటనకు వచ్చినప్పుడు లా కాలేజ్ కి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రకటన చేశారు. చాలా సంవత్సరాలుగా లా కాలేజ్ ఇంజనీరింగ్ కాలేజ్ కోసం తిరిగినం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ లో 240 సీట్లకు 160 సీట్లు మొదటి ఫేజ్ కౌన్సిలింగ్ లో నిండినాయి. శాతవాహన యూనివర్సిటీ మరింత అభివృద్ధి చేయడం లో ముందుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్

సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు అవకాశాలు ఇచ్చింది. బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన



బిజెపి కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది. ఉన్న బలహీన వర్గాల అధ్యక్షుడు బండి సంజయ్ ని ఆకారణంగా తొలగించి.. వేరే వాళ్ళని నియమించారు. ఇటీవల ఐదు శాసనమండలి ఖాళీలకు అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం ఆధారంగా బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు. మా ప్రభుత్వం ఇటీవల ముగ్గురు మంత్రులను సామాజిక న్యాయం ద్వారా కేటాయించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కరుడుగట్టిన బడుగు బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్రరావు ని బీజేపీ అధ్యక్షుడిని చేశారు. ముందు మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి. కిషన్ రెడ్డి ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్ కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య లకు ఇవ్వండి. వాళ్ళకి ఈ మంత్రి పదవి ఇచ్చి తర్వాత మమ్మల్ని ప్రశ్నించండి. ఆనాడు మండల్ కమిషన్ వస్తే కమండల్ తీసుకొచ్చారు.మళ్ళీ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే పాయల్ శంకర్ లాంటి వాళ్లు శాసనసభలో మద్దతు తెలిపితే వాళ్ల ఆటలు నడవకుండా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి చేస్తున్న కుట్రలను బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోరు. మేము అడుగుతున్న దానికి బీజేపీ జవాబు చెప్పాలి మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అంతర్గతంగా మేము అడుగుతాం. బలహీన వర్గాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు హిందువులు , ముస్లిం పేరు మీద డైవర్షన్ లేకుండా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉన్న దానిని ఆమోదింపజేయాలి మీరు బిల్లు ఆమోదింపజేయగానే కోర్టు చెప్పిన విధంగా సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించడానికి బీజేపీ సహకరించాలి అని మంత్రి పొన్నం తెలిపారు.

## సచివాలయంలో చేనేత జౌళిశాఖ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

● ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి తుమ్మల ● మహిళాశక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించబోయే చీరల ఉత్పత్తి వేగవంతం చేయాలి : మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సచివాలయంలో చేనేత జౌళిశాఖ పథకాల అమలు తీరును జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 7 న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేపట్టబోయే వేడుక ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భారతీయ సంస్కృతిలో పట్టు, కాటన్, చేనేత వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదు. నేటితరం యువత కూడా చేనేత ఉత్పత్తులను ఆదరించడం విశేషం. చేనేత రంగంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది. సంప్రదాయ చేనేతలైన గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, ఆర్మూర్ పితాంబరీ, మహదేవ్ పూర్ టస్సర్ పట్టుచీరలు, డ్రెస్ మెటీరియల్స్, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్ షీట్లు, ఆలంపూర్ టవల్స్, దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా పేరుగాంచాయి. వీటిని కూడా జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే వస్త్ర ప్రదర్శనలో ఆయా చేనేత సంఘాల ద్వారా ప్రదర్శించాలని మంత్రి సూచించారు. మార్కెట్ డిమాండుకి అనుగుణంగా మరియు మార్కెట్లో పోటిపడే విధంగా క్వాలిటీ వస్త్రాలను చేనేత సంఘాలు ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

చేనేత రుణమాఫీ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, వారి ఖాతాలలో రుణమాఫీ నిధులు జమ చేయాలన్నారు. ఇందిరా క్రాంతి మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరలను పరిశీలించి, వాటి ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఇచ్చిన ఇండెట్ల ప్రకారం వస్త్రాల మహిళాశక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు నిరంతరం పని కల్పించడం జరుగుతున్నదని మంత్రిగారు తెలియజేశారు. నేతన్నల సంక్షేమం కోసం తెలంగాణ చేనేత అభయహస్తం పథకంలో భాగంగా నేతన్న పొదుపు, భరోసా, భద్రతా పథకాలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేతజౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజారామయ్యర్ చేనేత జౌళిశాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా హైదరాబాద్

● అప్పటికీ.. ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో ఎన్నో మార్పులు ● సమానత్వ శిల్పులు, హక్కుల సంరక్షకులు న్యాయవాదులు ● వృత్తిగా కాదు... సమాజం పట్ల బాధ్యతగా చూడాలని యువ న్యాయవాదులకు మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రపంచ యవనికపై తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైదరాబాద్ ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్ గా మారుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ది గ్రాండ్ మాస్టర్ 2025 హైదరాబాద్ ఎడిషన్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చాను. రావాల్సి వచ్చింది. అప్పటికీ... ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో అనేక మార్పులొచ్చాయి. ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగింది. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ కోర్టు రూమ్లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందుబాటులోకొచ్చాయి అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, సమానత్వాన్ని అందించే వాస్తు శిల్పులు, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులని కొనియాడారు.

ఇప్పుడు కేవలం న్యాయ నిపుణులే కాదు...

ఇప్పుడు న్యాయవాదులు అంటే కేవలం న్యాయ నిపుణులు మాత్రమే కాదు. బిజినెస్ ఎనేబులర్లు, కాంప్లియెన్స్ నావిగేటర్లు, టెక్ ఇంటిగ్రేటెడ్ అడ్వైజర్లు. అడ్మినిస్ట్రేషన్ పరంగా న్యాయపరమైన కార్యకలాపాల కోసం 63 శాతం పెద్ద భారతీయ కంపెనీలు ఏఐ, ఆటోమేషన్ పైనే ఆధారపడుతున్నాయని నాస్కామ్ లీగల్ టెక్ రిపోర్ట్ 2025 స్పష్టం చేస్తోంది.

హైదరాబాద్‌లో 120కి పైగా స్టార్టప్ కంపెనీలు ఈ-డిస్కవరీ, డిస్ప్యూట్ అనలిటిక్, వర్చువల్ ఐపీఆర్ ప్లాట్ ఫామ్స్ తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్నాయి అని అన్నారు.

5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు...

దేశంలోని వివిధ న్యాయస్థానాల్లో 5.15 కోట్లకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గతేడాది డిసెంబర్ లో కేంద్రం ప్రకటించింది. వీటిలో కేవలం జిల్లా న్యాయస్థానాల్లోనే 4.56 కోట్ల కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. తెలంగాణలోనూ 10 లక్షలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆలస్యమైన న్యాయం... నిరాకరించబడిన న్యాయంతో సమానం అని ఆవేదన వ్యక్తం చేశారు.

కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు...

న్యాయవాద వృత్తిని కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు. సమాజం పట్ల ఒక బాధ్యతగా భావించాలి. చట్టాన్ని తెలుసుకోవడమే కాదు... మార్పులకు అనుగుణంగా సంక్లిష్ట సమస్యలను పరిష్కరించే నేర్పును అలవర్చుకోవాలి. నిజమైన క్లయింట్ కేవలం మిమ్మల్ని నియమించుకున్న వ్యక్తి లేదా సంస్థ మాత్రమే కాదు. మీపై ఆధారపడిన వ్యవస్థ అని కూడా గుర్తించాలి. రాజ్యాంగ పీఠిక ప్రకారం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందరికీ అందించేందుకు కృషి చేయాలి. ఎల్లప్పుడూ న్యాయం పక్షానే ఉండాలి అని యువ న్యాయవాదులకు సూచించారు. కార్యక్రమంలో లెక్స్ విట్ నెస్ ప్రతినిధులు అభిజిత్, శ్రీనివాస్, పలు కంపెనీల లీగల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకపోతే రాష్ట్రవ్యాప్తంగా

# బిజెపికి హఠావో ఉద్యమం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించవలసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై అవాస్తవాలు మాట్లాడదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కిషన్ రెడ్డి నిన్న ఢిల్లీలో మాట్లాడిన మాటల్లో ఏమాత్రం నిజం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ మహిళా సంక్షేమ సంఘం రూపొందించిన ఆగస్టు 7న జరిగే జాతీయ ఓబీసీ మహాసభ వాల్ పోస్టర్ ను బీసీ మహిళా సంఘాల నేతలు బిసి సంఘాల నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లు పై ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లో సమగ్రమైన చర్చ జరగడానికి ప్రత్యేకంగా రెండు రోజులపాటు పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని అప్పుడే దేశంలో రిజర్వేషన్ వ్యతిరేకులు ఎవరో, అనుకూలం ఎవరో తేలిపోతుందన్నారు, బీసీ రిజర్వేషన్లపై ఏ పార్టీకి ఆ పార్టీ తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తున్నారే తప్ప నిజంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని చిత్తశుద్ధి ఆయా రాజకీయ పార్టీలకు కనిపించడం లేదన్నారు. ఢిల్లీలో జరిగిన ఓబిసి సమ్మేళనంలో బీసీ రిజర్వేషన్లపై అలాగే దేశవ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను తాము స్వాగతిస్తున్నామని, రాహుల్ గాంధీ చెప్పిన విధంగా దేశంలో జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వాళ్లకు దక్కాలని పేర్కొనడాన్ని ఆహ్వానిస్తున్నామని జాజుల తెలిపారు. బీసీ రిజర్వేషన్లు పై బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు మాట మార్చి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు బీసీలకు ఇస్తామని చెప్పడాని బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ బీసీలను మభ్యపెట్టడానికి రామచంద్రరావు మాట్లాడుతున్నాడని ఆయన మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిన్న ఢిల్లీలో బీసీ రిజర్వేషన్లపై పూర్తిగా ఆవాస్తాలు, అబద్ధాలు మాట్లాడారని, రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను 42 శాతం నుండి 32 శాతం కు తగ్గించారని, బీసీ రిజర్వేషన్ల లోని 10% ముస్లిం మైనార్టీలకు కేటాయిస్తున్నారని కిషన్ రెడ్డి శుద్ధ అబద్ధాలు మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, కేంద్రమంత్రి అయి ఉండి బీసీ రిజర్వేషన్లపై వ్యతిరేక వైఖరితో మాట్లాడు సమంజసం కాదని ఆయన అన్నారు, ఇటు దేశవ్యాప్తంగా, అటు 11 రాష్ట్రాలలో బీసీ రిజర్వేషన్ లోని ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పటికీ ఇవేమీ తెలియకుండా మాట్లాడడం కిషన్ రెడ్డికి తగదన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లు సవరించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటుకు ఉన్నప్పటికీ ఆ పని చేయకుండా పదేపదే ముస్లింలను సాకుగా చూపించి, బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించి, బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఇవేమీ పట్టించుకోకుండా 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కిషన్ రెడ్డి అనడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఆగస్టు ఏడో తేదీన గోవా రాష్ట్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు, ఈ జాతీయ మహాసభలో బీసీ రిజర్వేషన్లపై విస్తృతంగా చర్చించి దేశవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మీ మని మంజరి సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారీ, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, తారకేశ్వరి, సమతా యాదవ్, సంధ్య, స్వర్ణ గౌడ్, సుజాత, గౌతమి, శ్యామల, విజయలక్ష్మి, దేవిక, శారద, నాదం గౌడ్, రాజేశ్వరి, వరలక్ష్మి, శైలజ, మహేష్ యాదవ్, గూడూరు భాస్కర్, పాలకురి కిరణ్, నాగరాజు, ఇంద్రం, వెంకటేష్ గౌడ్, గణం నరసింహ, సాయి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న కేబినెట్ భేటీ.. సిగాచీ ప్రమాద నివేదికపై చర్చ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సోమవారం తెలంగాణ కేబినెట్ మరోసారి భేటీ కానుంది. పాశమైలారం సిగాచీ ప్రమాదంపై నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ప్రభుత్వం ఈ సమావేశంలో కీలక చర్చలు జరపనుంది. కమిటీ సూచనలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కాగా, సిగాచీ దుర్ఘటనపై రెండు రోజుల క్రితమే సీఎస్కు నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. సిగాచీ కంపెనీ సరైన రక్షణా చర్యలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్పష్టం చేసింది. ఈ నివేదికలో పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పలు కీలక సూచనలు చేసింది.అగ్ని ప్రమాదాల విషయంలో సిగాచీ కంపెనీ ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించలేదని నిపుణుల కమిటీ నివేదికలో వెల్లడించింది. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేసింది. పరిశ్రమల్లో విపత్తు నివారణకు రాష్ట్రవ్యాప్తంగా ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం అత్యవసరమని సూచించింది. ఈ అథారిటీ పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించేలా పర్యవేక్షించాలని పేర్కొంది.

అలాగే ఇండస్ట్రియల్ ఏరియాలో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. వాటిని విపత్తు నిర్వహణ సంస్థలతో సమన్వయం చేయాలని సూచించింది. ప్రమాద సమయాల్లో ఎలా వ్యవహరించాలో సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక భద్రతా వ్యవస్థలు పరిశ్రమల్లో ఏర్పాటు చేయాలని.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేసే కార్మికుల వివరాలు సేకరించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కమిటీ నివేదికలో పేర్కొంది.

జూన్ 30న పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 46 మంది కార్మికులు మరణించగా.. 8 మంది ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. గాయపడినవారిలో 29 మంది ఆస్పత్రుల్లో కోలుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 2న ఐఐసిటి సైంటిస్టులతో కమిటీ వేసింది. నిపుణుల కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా సిగాచీ



కంపెనీపై తీసుకోవాల్సిన చర్యలు, పరిశ్రమలు పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై కేబినెట్ భేటీ నిర్ణయం తీసుకుంటుంది.



# అన్ని రూల్స్ ప్రకారం రుత్విక్ కంపెనీకి టెండర్లు

● రూ.1660 కోట్ల కాంట్రాక్టు పనులు నామినేషన్ పద్ధతిలో ఇస్తారా? ● పదేళ్లు మంత్రిగా చేసిన కేటీఆర్‌కు తెలియకనా? ఈ ఆరోపణలు ● కేటీఆర్ మీద బీజేపీ ఎంపీ సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు ● గచ్చిబౌలి భూముల తనఖా వెనుక సీఎం రమేష్ ఉన్నాడని కేటీఆర్ ఆరోపణలు ● సీఎం రమేష్‌కు ఫ్యూచర్ సిటీలో కాంట్రాక్టు రేవంత్ ఇచ్చాడని ఆగ్రహం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్పై బీజేపీ ఎంపీ సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కేటీఆర్.. కంచె గచ్చిబౌలి భూముల తనఖా వెనుక సీఎం రమేష్ ఉన్నారంటూ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో సహాయం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం రమేష్కు ఫ్యూచర్ సిటీలో కాంట్రాక్టు ఇప్పించారంటూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఆరోపణలపై సీఎం రమేష్ స్పందించారు. తెలంగాణలో రిత్విక్ కంపెనీకి 1660 కోట్ల కాంట్రాక్ట్ పనులకు సంబంధించి తనపై ఆరోపణలు చేయటం మూర్ఖత్వమని సీఎం రమేష్ అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీలో వేసిన టెండర్లకు అన్ని రూల్స్ ప్రకారం.. రుత్విక్ కంపెనీకి టెండర్ ఇచ్చారన్నారు .పదేళ్లు మంత్రిగా చేసిన కేటీఆర్కు నామినేషన్ పద్ధతిలో రూ.1660 కోట్ల కాంట్రాక్టు పనులు ఇస్తారా ఇవ్వరా అనే నిబంధనలు తెలియవా అని సీఎం రమేష్ ప్రశ్నించారు. ఏపీలో వైఎస్ జగన్కు చెల్లెలితో పోరు ఉన్నట్టే తెలంగాణలో కేటీఆర్కు కూడా కూడా చెల్లెలి పోరు ఉన్నట్లుందని అన్నారు.

తెలంగాణలో ఎల్ అండ్ టీ, రిత్విక్ కంపెనీలకు వర్క్ కాంట్రాక్ట్ వచ్చి మూడు నెలలు అయ్యిందని సీఎం రమేష్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఎవరికైనా కాంట్రాక్టు ఇవ్వాలనుకుంటే రూ.5 లక్షలకు మించి నామినేషన్ పద్ధతిలో ఇచ్చే అవకాశం లేదన్నారు. ఈ క్రమంలోనే కేటీఆర్ మీద సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత జైల్లో ఉన్న సమయంలో ఢిల్లీలోని తన ఇంటికి కేటీఆర్ వచ్చారన్న కేటీఆర్.. కవితను వదిలేస్తే బీజేపీతో పొత్తు, విలీనం చేస్తామని ప్రతిపాదించలేదా అని సీఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## కేటీఆర్ పగటి కలలు కంటున్నారు

చామల కిరణ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పగటి కలలు కంటున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, 200 మంది చెంచాలను వెంటబెట్టుకొని డ్రామాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.బీఆర్ఎస్కు అధికారం దూరమై పద్దెనిమిది నెలలే అవుతోందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి పాలన విషయంలో ప్రజల మనసుల్లో విషబీజాలు నాటేందుకు బీఆర్ఎస్ నాయకులు రోజుకో నాటకానికి తెరలేవుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చేస్తున్న వ్యతిరేక ప్రచారం విఫలం కావడాన్ని కేసీఆర్ కుటుంబం తట్టుకోలేకపోతోందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏమీ జరగడం లేదని చెబుతూ, తాము వచ్చాక ఏదో చేస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ చచ్చిపోయే వరకు ముఖ్యమంత్రిగా ఉండాలనే పిచ్చి భ్రమలో ఉండి, పదవి పోయాక ఫామ్ హౌస్లో పడుకున్నారని విమర్శించారు. 2014, 2018లలో బీఆర్ఎస్ ఇచ్చిన 70 హామీలను నెరవేర్చలేదని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్లను కేటీఆర్ తప్ప ఎవరూ ట్యాప్ చేయడం లేదని విమర్శించారు. మొన్నటి వరకు మా పార్టీలో ఉన్న పాడి కౌశిక్ రెడ్డి ఇప్పుడు బీఆర్ఎస్లో చేరి ఎక్కువ చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిని తిట్టడం ద్వారా బీఆర్ఎస్ నేతలు ఫేమస్ కావాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ వాయిదా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం అయ్యింది. జులై 25 అనగా శుక్రవారం నుంచే రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఆగస్టు 10 వరకు రేషన్కార్డుల పంపిణీ కొనసాగనుంది. జిల్లా ఇంఛార్జీ మంత్రి, ఎమ్మెల్యేల సమక్షంలో రేషన్కార్డుల పంపిణీ ప్రారంభించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రేషన్కార్డుల పంపిణీ కొనసాగుతుంది. కానీ హైదరాబాద్లో మాత్రం రేషన్కార్డుల పంపిణీ వాయిదా పడింది. దీనిపై నగరవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో కార్డుల పంపిణీ ప్రక్రియ మరింత ఆలస్యం కానుంది. వాస్తవానికి శుక్రవారం నాడే రాష్ట్రం మొత్తం కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించాలి. ఈకార్యక్రమానికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలానే భాగ్యనగరంలో కూడా రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినా కార్యక్రమం మాత్రం ప్రారంభం కాలేదు. కారణం హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అందుబాటులో లేకపోవడంతో నగరంలో కొత్త రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. దీనిపై నగర వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా మొత్తం మీద సుమారు 2,19,321 కుటుంబాలు కొత్త రేషన్కార్డుల కోసం అప్లై చేసుకున్నాయి. అయితే అధికారులు కేవలం 47,374 దరఖాస్తులపై మాత్రమే పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలుస్తోంది. పౌర సరఫరాల శాఖ అధికారులు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇలా పరిశీలించిన వాటిల్లో కూడా 44,415 దరఖాస్తులు మాత్రమే అర్హత సాధించగా.. మిగిలిన 2,959 దరఖాస్తులను తిరస్కరించారు. ఇవి కాక మిగిలిన దరఖాస్తులు అన్ని పెండింగ్లో



ఉన్నాయని అధికారులు తెలిపారు.

అయితే జిల్లాలో సిబ్బంది కొరత వల్ల రేషన్ కార్డుల విచారణ ప్రక్రియ వేగంగా సాగడం లేదని అధికారులు తెలిపారు. హైదరాబాద్లో ఇప్పటి వరకు 20 శాతం దరఖాస్తులను కూడా పూర్తి స్థాయిలో విచారించడం లేదని తెలిసింది. ఈ క్రమంలో పౌరసరఫరాల శాఖ పెండింగ్ దరఖాస్తుల విచారణను జీహెచ్ఎంసీకి అప్పగించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. జులై 15న సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్కార్డుల పంపిణీని అధికారికంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కొత్త రేషన్కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మున్సిపాలిటీ కార్యాలయం - సత్తుపల్లి, ఖమ్మం జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ROC నెం. E/SPL/88/MGF/2025 తేదీ: 26-07-2025
1) పనుల సంఖ్య: 03 2) మొత్తం పని విలువ: 09.60 లక్షలు 3) బిడ్ డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకునే ప్రారంభ తేదీ మరియు సమయం: 28.07.2025 ఉ॥ 11.00 గంటలకు 4) బిడ్ సమర్పణ ముగింపు తేదీ మరియు సమయం: 04.08.2025 ఉ॥ 11.00 గంటలకు ఏదైనా క్వారీల కోసం సంప్రదించండి: 8008801220, 9030613631. మరిన్ని వివరాలను "ఈ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లో చూడవచ్చు.
సం/- కమీషనర్, మునిసిపాలిటీ, సత్తుపల్లి
ఖమ్మం జిల్లా
DIPR.RO.No.5650-PP/CL/Advt/1/2025-26 , Dt: 26-07-2025

# మోదీ విజయభేరి!

భారతదేశ రాజకీయ చరిత్రలో ముఖ్యంగా గుర్తించదగిన ఘట్టాల్లో ఒకటి, నరేంద్ర మోదీ భారత ప్రధానమంత్రిగా నిరంతరంగా సేవలందించిన కాలం. ఈ సందర్భంగా మోదీ, పూర్వ ప్రధాని ఇందిరా గాంధీ స్థాపించిన రికార్డును అధిగమించడం, దేశ రాజకీయ దిశను మార్చిన అంశంగా నిలిచింది. ఇందిరా గాంధీ 11 ఏళ్ల 59 రోజులు నిరంతరంగా ప్రధానమంత్రిగా కొనసాగారు. కానీ మోదీ 2014 నుండి 2025 వరకు (జులై 25 2025 నాటికి) 11 ఏళ్లు 60 రోజులు దాటి, ఈ రికార్డును బద్దలుకొట్టారు. ఈ ఘనత మోదీకి చరిత్రలో ప్రత్యేక స్థానం కల్పించింది. ఈ విజయం సాధించడానికి మోదీ చేపట్టిన ప్రయాణం, ఆయన రాజకీయ సమర్థత, దేశానికి చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. భారతదేశ అభివృద్ధిలో మోదీ పాత్ర, ఆయన తీసుకున్న సంస్కరణలు, ప్రజలపై చూపిన ప్రభావం అన్నీ కలిపి ఆయన పాలనను చారిత్రాత్మకంగా మలిచాయి.

నరేంద్ర మోదీ రాజకీయ జీవితం ఆరంభం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వారా జరిగింది. అనంతరం 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా పదవీ చేపట్టి, తన రాజకీయ ప్రావీణ్యతను నిరూపించుకున్నారు. ప్రజా దౌత్యంతో 2014లో దేశ ప్రధానిగా ఎంపికయ్యారు. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. 2019లో మరింత శక్తివంతంగా తిరిగి గెలిచి రెండవసారి ప్రధానిగా పదవీ చేపట్టారు. 2024లో మూడవసారి మళ్ళీ ఎన్నిక కావడం ద్వారా ఆయన పదవిని కొనసాగించారు.

మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్టను పెంచారు. యు ఎన్ , అమెరికా కాంగ్రెస్ వంటి వేదికలపై ప్రసంగించి దేశాన్ని గర్వించేవిధంగా మలిచారు. అమెరికా, ఇజ్రాయెల్, రష్యా, యూరప్ దేశాలతో సంబంధాలను బలోపేతం చేశారు. మోదీ ప్రవేశపెట్టిన మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలు దేశ ఆర్థిక వృద్ధికి పునాదిగా నిలిచాయి. యు పి ఐ లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్ విస్తరణ దేశ ప్రజల జీవితాన్ని తేలిక చేశాయి.

మోదీ ప్రజలతో నేరుగా చేసే కమ్యూనికేషన్ స్టైల్, సోషల్ మీడియా వినియోగం, వినూత్న ప్రచారాలు ఆయన విజయానికి దోహదపడ్డాయి. ప్రత్యర్థుల వ్యూహాలను ముందుగానే అంచనా వేయడం, ప్రజల మన్ననలు గెలుచుకోవడం మోదీ ప్రత్యేకత. హిందుత్వ భావజాలానికి పెద్దపీట వేసిన మోదీ, రామ మందిరం నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. అలాగే సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలతో దేశంలో జాతీయవాదం పై చర్చను రగిలించారు. మూడవసారి ప్రధానిగా ఎంపికవ్వడం ద్వారా మోదీ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ విజయం ఆయన నాయకత్వం, విధానాలపై ప్రజల మద్దతును ప్రతిబింబిస్తుంది.

మోదీ పాలనలో దేశం రక్షణ, శాస్త్ర సాంకేతిక, సామాజిక, వైద్య రంగాలలో అమూల్య పురోగతి సాధించింది. ఇస్రో ప్రయోగాలు, ఆర్మీ బలపడటం, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరింది. మోదీ జీవితానికి నిబద్ధత, నిర్లక్ష్యం లేని జీవనశైలి ప్రత్యేకత. పాతాళం నుండి పైకెత్తిన వ్యక్తిత్వం, సాధారణ వర్గానికి చెందిన నాయకుడిగా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. భారత రాజకీయాల్లో మోదీ ప్రభావం గత రెండు దశాబ్దాలలో రాజకీయ సంస్కృతిని మార్చివేసింది. శాశ్వతమైన అభివృద్ధికి పునాదులు వేసే విధంగా పాలన సాగించారు. ఇందిరా గాంధీ ఒక నిబద్ధత కలిగిన నాయకురాలు అయితే, మోదీ ఆచరణాత్మకత కలిగిన నాయకుడిగా నిలిచారు. ఇద్దరూ నిర్దేశిత లక్ష్యాల కోసం పోరాడినవారే.

మోదీ తీసుకువచ్చిన నిర్ణయ స్వాతంత్ర్యం, కేంద్ర పాలన శైలి, కఠిన చర్యలు రాజకీయ పాలనలో కొత్త దిశ చూపాయి. ప్రజలతో నేరుగా కమ్యూనికేట్ చేయడం, మన్ కీ బాత్ వంటి కార్యక్రమాల ద్వారా ఆయనను ప్రజలకు దగ్గరయ్యేలా చేశాయి. భారతీయ జనతా పార్టీకి జాతీయ స్థాయిలో స్థిరమైన ఆధిపత్యం కల్పించిన మోదీ, పార్టీకి నాయకత్వం కల్పించి, గ్రామీణ స్థాయి-ులో నైతికంగా బలపడేలా చేశారు.

మోదీ పాలనలో తీసుకున్న కీలక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. డిజిటల్ ఇండియా ద్వారా గ్రామీణ ప్రాంతాలకు కనెక్టివిటీ చేరింది. నిర్మాణ రంగంలో రోడ్లు, రైళ్లు, విమానాశ్రయాలు, మెట్రో వ్యవస్థలు అభివృద్ధి చెందాయి. 2020లో ఉద్భవించిన కరోనా మహమ్మారి సమయంలో మోదీ తీసుకున్న లాక్‌డౌన్, వ్యాక్సినేషన్ డ్రైవ్, పి ఎం కేర్ ఫండ్ ఏర్పాటుతో ప్రజల భద్రతకు ముందు స్థానం ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నెరవేర్చారు.

జీ20, బ్రిక్స్, క్వాడ్ వంటి అంతర్జాతీయ వేదికలపై మోదీ భారత స్వరాన్ని నిశ్శబ్దంగా వినిపించారు. అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ వంటి దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు పెంచారు. స్వచ్ఛ భారత్, ఉజ్వల యోజన, జనధన్ ఖాతాలు, ఆవాస యోజన, టాయిలెట్ నిర్మాణం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇచ్చారు. దీనివల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది.

తిరుగులేని ప్రజాదరణ, ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజల మన్ననలు పొందారు. దేశం మొత్తం మీద విశ్వాసం నెలకొల్పే నాయకుడిగా మారారు. బీజేపీని ఒక ప్రాంతీయ పార్టీ స్థాయిలో నుండి దేశవ్యాప్తంగా విస్తరించగలిగారు. మోదీ సోషల్ మీడియాను నాయకత్వ సాధనంగా మార్చిన నేత. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, కూ వేదికలపై ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. మోదీ మాటలు, మనోగతం యువతను ఆకర్షించాయి. ఫిట్ ఇండియా, స్కిల్ ఇండియా, స్టార్ట్అప్ పథకాల ద్వారా యువతలో ఆశాజనక భావనలు పెరిగాయి. విపక్షాల విమర్శలను సహించడమే కాకుండా వాటిని సమర్థంగా ఎదుర్కొని ప్రజల్లో విశ్వాసాన్ని నిలిపారు. ఆయన స్టేట్‌మెంట్లు రాజకీయ శక్తిగా మారాయి.

నరేంద్ర మోదీ భారత్‌కు ఒక దిశానిర్దేశకుడిగా మారారు. దేశ రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన మోదీ, నిరంతర సేవ ద్వారా దేశ చరిత్రలో అత్యంత కాలం ప్రధానిగా కొనసాగిన ఘనతను సాధించారు. ఆయన నాయకత్వం, చర్యలు, ప్రజలతో అనుబంధం భారత ప్రజాస్వామ్య చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి జీవితం కాదు. ఇది కోట్ల ప్రజల విశ్వాసానికి, ఆశలకు ప్రతీక. మోదీ సాధించిన ఈ రికార్డు దేశానికి, ప్రజలకు ఒక గర్వకారణం. ఇది పునరుత్థానం, ఆశ, అభివృద్ధి కోసం మార్గం.




# కోట్ల ఖర్చు దేశ ప్రయోజనాల కోసమే!

■ అంతర్జాతీయ సంబంధాల ప్రాముఖ్యతకు ప్రధాని తొలి చూపు ■ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ■ ఆర్థిక గమనంలోనూ అంచెలంచెలుగా ఎదుగుదలకు ప్రయత్నాలు ■ అంతరిక్ష, రక్షణ, చైనా వ్యతిరేక వ్యూహాలలో భాగస్వామ్యం ■ పర్యటనల తో దేశ భద్రతా వ్యవస్థ, విదేశీ పెట్టుబడులు, సాంకేతిక మార్పిడులు, పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

తేజస్వి
హైదరాబాద్

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2021 నుండి 2025 మధ్యకాలంలో నిర్వహించిన విదేశీ పర్యటనలు దేశవ్యాప్తంగా రాజకీయ, సామాజిక, ఆర్థికంగా విస్తృతంగా చర్చకు దారి తీసిన అంశం. ఈ కాలంలో ఆయన విదేశాలకు వెళ్ళిన పర్యటనల ఖర్చు సుమారు రూ. 362 కోట్లుగా నమోదయ్యింది. ఈ సంఖ్య కొందరికి గణనీయంగా కనిపించవచ్చు, కానీ అంతర్జాతీయ సంబంధాల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే ఈ ఖర్చు సమర్థవంతమైన వ్యయం అని చెప్పవచ్చు.

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటి. దీనివల్ల ఇతర దేశాలతో వ్యూహాత్మకంగా సంబంధాలు ఏర్పరచుకోవడం కీలకం. ముఖ్యంగా చైనా, పాకిస్తాన్ వంటి పొరుగు దేశాల విస్తరణ వాదం మధ్య భారత్ తన స్థిరతను నిలబెట్టుకోవాలంటే, ప్రపంచరంగంలో తన ప్రాతినిధ్యాన్ని బలపరచాల్సిన అవసరం ఉంది. ఇక్కడే మోదీ విదేశీ పర్యటనలు కీలకంగా మారాయి. ఆయన పర్యటనల ద్వారా దేశ భద్రతా వ్యవస్థ, విదేశీ పెట్టుబడులు, సాంకేతిక మార్పిడులు మరియు ద్వైపాక్షిక ఒప్పందాలు వంటి అనేక రంగాలలో విస్తృతమైన మార్పులు చోటుచేసుకున్నాయి.

ఉదాహరణకు, అమెరికాతో భాగస్వామ్యం మరింత బలపడటంతో అంతరిక్ష, రక్షణ, చైనా వ్యతిరేక వ్యూహాలలో భాగస్వామ్యం పెరిగింది. యూరప్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు మరింత స్థిరత పొందాయి. ఆఫ్రికా మరియు ఆసియా దేశాలలో భారత్ ఆర్థిక మద్దతు మరియు సహకారంతో మౌలిక వసతుల నిర్మాణాన్ని ప్రోత్సహించింది. ఈ పరిణామాలన్నీ మోదీ పర్యటనల ద్వారా సాధ్యమయ్యాయి.

అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రాముఖ్యత పొందాలంటే, ప్రతినిత్యం వ్యక్తిగతంగా హాజరై సంబంధాలను బలపరచడం అవసరం. ఆ దృష్టిలో మోదీ విదేశీ పర్యటనలు భారత్‌కు గౌరవాన్ని, పెట్టుబడులను, వ్యూహాత్మక మద్దతును తీసుకొచ్చాయి. దేశమొత్తానికి దీని ద్వారా వచ్చిన ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటే, ఈ ఖర్చులు సద్వినియోగమైనవని స్పష్టమవుతుంది.

భారత ప్రధాని నరేంద్ర మోదీ 2021 నుండి 2025 వరకు చేసిన విదేశీ పర్యటనలు దేశానికి దాదాపు రూ. 362 కోట్ల ఖర్చు తెచ్చినట్లు రాజ్యసభలో వెల్లడైంది. ఈ పర్యటనల్లో అత్యధిక ఖర్చుతో కూడినది 2025లో ఫ్రాన్స్ పర్యటన కాగా, దాని ఖర్చు రూ. 25 కోట్లకుపైగా ఉంది. అమెరికా పర్యటనలో రూ. 16 కోట్లకుపైగా ఖర్చయ్యింది. ఈ వివరాలు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ అందించిన అధికారిక సమాచారం ప్రకారం ఉన్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రియెన్ అడిగిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంగా ఈ గణాంకాలు వెల్లడయ్యాయి. ఈ ఖర్చులు ప్రధానంగా విమాన ప్రయాణాలు, భద్రత, పర్యటనల్లో ప్రభుత్వ దౌత్య కార్యక్రమాలు, ప్రచార వ్యయాలు మొదలైన వాటికి సంబంధించాయి.

2025లో ఐదు దేశాల పర్యటనలకు రూ. 67 కోట్లకుపైగా ఖర్చు కాగా, ఇంకా కొన్ని దేశాల ఖర్చు వివరాలు రావాల్సి ఉంది. మౌరిషియస్, సైప్రస్, కెనడా వంటి దేశాల పర్యటనల ఖర్చుల గణాంకాలు ఇంకా వెల్లడి కాలేదు. 2024లో ప్రధానమంత్రి మోదీ 16 దేశాలను సందర్శించగా, వాటిపై రూ. 109 కోట్లు ఖర్చయ్యాయి. రష్యా, ఉక్రెయిన్, యుఏఈ వంటి దేశాలు ఈ పర్యటనల్లో ఉన్నాయి. 2023లో రూ. 93 కోట్ల వరకు ఖర్చు కాగా, 2022లో రూ. 55.82 కోట్లు, 2021లో రూ. 36 కోట్లు ఖర్చయ్యాయి. 2023లో మోదీ చేసిన అమెరికా పర్యటన, అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశం ఖరీదు రూ. 22 కోట్లకుపైగా ఉంది. ఈ సమావేశాల్లో వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. భారతదేశ అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని పెంచే ప్రయత్నంగా ఈ పర్యటనలను చూడవచ్చు. 2021లో బంగ్లాదేశ్, ఇటలీ, యుకె దేశాలకు చేసిన పర్యటనల ఖర్చు కూడా గణనీయంగా ఉంది. అమెరికా పర్యటన మాత్రమే రూ. 19 కోట్లకుపైగా ఖర్చు తెచ్చింది. 2022లో జర్మనీ, జపాన్ దేశాలకు పర్యటనలు తలపెట్టగా, వాటి ఖర్చు వరుసగా రూ. 9 కోట్లు, రూ. 8 కోట్లుగా ఉంది. 2023లో ఈజిప్టుకు వెళ్లిన పర్యటనలో ప్రకటనల ఖర్చుగా రూ. 11.90 లక్షలు వెచ్చించారని వివరాలు చూపిస్తున్నాయి. మోదీ పర్యటనల్లో ప్రజలతో ప్రత్యక్షంగా కలవడం, భారతదేశాన్ని ప్రపంచం ముందు ప్రాతినిధ్యం వహించడం ప్రధాన లక్ష్యంగా ఉంటున్నాయి. 2025 సంవత్సరంలోనే ప్రధాని మోదీ ఐదు దేశాలుబీ అమెరికా, ఫ్రాన్స్, మోరిషస్, సైప్రస్, కెనడా కి పర్యటనలు చేశారు. వీటిలో ఫ్రాన్స్ పర్యటనపై రూ. 25 కోట్లు, అమెరికా పర్యటనపై రూ. 16 కోట్లు ఖర్చు అయింది. మిగిలిన దేశాల ఖర్చు గణాంకాలు ఇంకా రావలసి ఉంది. 2024లో మొత్తం రూ. 109 కోట్లు ఖర్చయ్యాయి, వాటిలో రష్యా, ఉక్రెయిన్ వంటి దేశాల పర్యటనలు ఉన్నాయి. 2023లో రూ. 93 కోట్లు, 2022లో రూ. 55.82 కోట్లు, 2021లో రూ. 36 కోట్లు ఖర్చయ్యాయి. 2023లో మోదీ అమెరికా పర్యటన సమయంలో అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఆ పర్యటన ఒక్కటే రూ. 22 కోట్లకుపైగా ఖర్చు అయ్యింది. ఇది భారత-అమెరికా సంబంధాల్లో కీలక మలుపు అని చెప్పొచ్చు. ఆ పర్యటనలో వాణిజ్య ఒప్పందాలు, భద్రతా చర్చలు, పెట్టుబడులపై మాట్లాడారు. ఇదే విధంగా 2022లో జర్మనీ (రూ. 9 కోట్లు), జపాన్ (రూ. 8 కోట్లు) పర్యటనలు ఖర్చుతో కూడుకున్నా, వాటి ద్వారా టెక్నాలజీ భాగస్వామ్యం, వాణిజ్య సంబంధాల్లో పటిష్టత ఏర్పడింది. 2021లో మోదీ బంగ్లాదేశ్, ఇటలీ, యుకె దేశాలకు పర్యటించారు. వాటిలో అమెరికా పర్యటన ఒక్కటే రూ. 19 కోట్లు ఖర్చు అయ్యింది. కానీ ఆ పర్యటనల ద్వారానే భారత్ వాణిజ్య, సంస్కృతి పరంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. 2023లో ఈజిప్ట్ పర్యటనలో ప్రకటనలకే రూ. 11.90 లక్షల ఖర్చు వచ్చిందని డేటా చెబుతోంది.

ఈ విదేశీ పర్యటనలు ఖర్చుతో కూడుకున్నప్పటికీ, అవి భారత దేశానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించవచ్చు. చైనా, పాకిస్తాన్ వంటి పొరుగు దేశాలు భారత్‌కు గల వ్యూహాత్మక సవాళ్లను దృష్టిలో ఉంచుకుంటే, అమెరికా వంటి ప్రపంచ శక్తులతో సుస్థిర సంబంధాలు అవసరం. ఈ క్రమంలో, ప్రధాని మోదీ యొక్క అంతర్జాతీయ పర్యటనలు భారతదేశం కోసం సమర్థవంతమైన విదేశాంగ విధానాన్ని నిలబెట్టడంలో సహాయపడుతున్నాయి.

ప్రపంచ మాంద్యం, వాణిజ్య పోటీ, భద్రతా ఆందోళనలు వంటి అంశాల మధ్య భారత్ తన ప్రాధాన్యతను నిలబెట్టుకోవాలంటే, అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేయడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ చేసిన విదేశీ పర్యటనలు వ్యయభారం అయినా, వాటి ప్రభావం భారతదేశానికి లాభదాయకంగానే ఉన్నదని రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ ఖర్చులు దేశానికి నష్టం అనే విమర్శలకు విరుద్ధంగా, భారతదేశాన్ని అంతర్జాతీయంగా మరింత బలంగా నిలబెట్టే దిశగా సాగిన వ్యూహాత్మక పర్యటనలుగా గుర్తించాలి. ప్రపంచ రాజకీయ రంగంలో భారత్ వాణిజ్య, భద్రతా, సాంకేతిక, సంస్కృతిల పరంగా ప్రముఖ స్థానాన్ని సంపాదించడంలో మోదీ పర్యటనలు కీలకమైనవిగా నిలిచాయి.

ఈ పర్యటనలన్నీ వ్యూహాత్మకంగా ఉన్నాయి. ముఖ్యంగా చైనా, పాకిస్తాన్, అమెరికా వంటి శక్తివంతమైన దేశాల మధ్య కౌంటర్ డిప్లమసీ అవసరమైన సందర్భంలో, భారత ప్రధాని స్వయంగా ఆయా దేశాలకు వెళ్లి అక్కడి నాయకులతో చర్చలు జరపడం ద్వారా, దేశ భద్రతా పరిరక్షణకు, వాణిజ్య అభివృద్ధికి, భారత పౌరుల హక్కుల రక్షణను బలపరిచారు. అంతర్జాతీయంగా భారత్ నిలబడాలంటే, ప్రపంచ నేతలతో ప్రత్యక్షంగా కలవాల్సిన అవసరం ఉంటుంది. అదే మోదీ విదేశీ పర్యటనల ధ్యేయం. అంతేకాదు, మోదీ పర్యటనల్లో కలుసుకున్న దేశాల నేతలతో వ్యూహాత్మక ఒప్పందాలు, జాయింట్ ప్రెస్ మీట్లు, జి 20 , బ్రిక్స్ , ఎస్ సి ఓ వంటి గ్లోబల్ ఫోరమ్‌లలో భారత నాయకత్వాన్ని నిలబెట్టే ప్రయత్నాలు చేయడం వలన భారత్ అభివృద్ధిలో అడ్డంకులు తొలగించబడ్డాయి. విదేశీ పెట్టుబడులు భారత్‌లోకి ప్రవేశించడానికి మార్గం సుగమమైంది.

ఈ ఖర్చులు చూసి విమర్శించే వారు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటేబీ నేడు దేశాన్ని జాతీయ స్థాయిలో బలపరచడం మిగతా దేశాలతో మంచి సంబంధాల ద్వారానే సాధ్యం. ఈ ఖర్చులు ఒక్కసారి కాకుండా, దేశ భవిష్యత్తుకు పెట్టుబడులుగా భావించాలి. మొత్తంగా చూస్తే, మోదీ విదేశీ పర్యటనలు దేశ ఖజానాపై భారం కాకుండా, భారత భద్రత, అభివృద్ధి, అంతర్జాతీయ గౌరవం కోసం అవసరమైన వ్యూహాత్మక చర్చల వేదికలుగా నిలిచాయి. దేశ విదేశాంగ విధానానికి కొత్త దిశనిచ్చిన మోదీ పర్యటనలు, గ్లోబల్ నాయకత్వాన్ని ఏర్పరిచే దిశగా కొనసాగుతున్నాయి.

# మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా - మన ఏ పి జె అబ్దుల్ కలాం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా - మన ఏ పి జె అబ్దుల్ కలాం

అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం లేదా ఏ. పి. జె. అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931 రోజున తమిళనాడు, రామేశ్వరంలో పడవలు నడిపే కుటుంబంలో జన్మించాడు. పాఠశాల విద్య అనంతరం తిరుచురాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కాళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు. తర్వాత మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. 1958లో తన 27వ ఏట "డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఏ)"లో సైంటిస్టుగా చేరి ఉద్యోగపర్వం ప్రారంభించి, 1969లో ఇస్రోలో "ఎస్-ఎల్వి-3", ప్రథమ "ఉపగ్రహ లాంచింగ్ వెహికిల్" ప్రయోగ ప్రాజెక్టు డైరెక్టర్ చేరారు. 1980లో ఎస్ఎల్వి-3ని విజయవంతంగా అంతరిక్ష కక్షలోకి ప్రయోగించి అంతర్జాతీయ అంతరిక్ష శాస్త్రవేత్తలు, సాధారణ ప్రజల దృష్టిని ఆకర్షించారు.

**మెసైల్ మ్యాచ్ ఆఫ్ ఇండియా:** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రోలో సేవలు అందిస్తూ క్షిపణులు (మెసైల్స్), అణ్వాయుధాల రూపశిల్పిగా పలు కార్యక్రమాలకు మార్గనిర్దేశనం చేస్తూ ఇస్రోకు పలు విజయాలను అందజేశారు. దేశ ప్రజల అభిప్రాయం మేరకు నాటి రాజకీయ పార్టీలు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా ఎంపిక చేశారు. ఇస్రోలో చేసిన అమూల్య అంతరిక్ష ప్రయోగాలను మెచ్చిన పౌర సమాజం ఆయనను "భారత క్షిపణి పితామహుడు" లేదా "మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అంటూ ముద్దుగా, ప్రేమతో పిలుచుకున్నారు. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా సేవలు అందించి "ప్రజల రాష్ట్రపతి" లేదా "పీపుల్స్ ప్రెసిడెంట్" అను పేరును తెచ్చుకున్నారు. 1992 నుంచి 1999 వరకు "భారత ప్రభుత్వ



సైంటిఫిక్ అడ్వైజర్"గా రక్షణ శాఖకు సేవలు అందించారు. 1999 నుంచి 2001 వరకు ప్రభుత్వ "ప్రధాన శాస్త్రీయ సలహాదారు(ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్)"గా పని చేశారు. 1998లో పోక్రాన్-2 ప్రయోగానికి ముఖ్య సమన్వయ అధికారిగా పని చేసి, రాజస్థాన్ రాష్ట్రంలోకి పోక్రాన్ సమీపాన అణ్వాయుధాలను సమర్థవంతంగా పరీక్షించగలిగారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి మన భారత రత్న అబ్దుల్ కలాం:** 1998లో దేశ యువతకు దిశ నిర్దేశం చేస్తూ, భవిష్యత్తు భారతానికి మంచి నాయకులను అందించే ఉద్దేశంతో "లీడ్ ఇండియా 2020" అనే నినాదంతో యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. లాభదాయక వ్యవసాయం, సుస్థిరాభివృద్ధిలో టెక్నాలజీ వాడకం, ఆర్థిక ప్రగతి, ఆరోగ్య సురక్ష, యువతకు నైపుణ్య విద్య లాంటి లక్ష్యాలను చేరేందుకు తన శాయశక్తుల కృషి చేశారు. 2002లో నాటి ఎన్‌డిఏ ప్రభుత్వం చొరవతో భారత 11వ రాష్ట్రపతిగా పదవిని అలంకరించి, 2007 వరకు సేవలు అందించి, సామాన్యులకు అందుబాటులో ఉంటూ "పీపుల్స్ ప్రెసిడెంట్"గా ఖ్యాతి గడించారు. ప్రొఫెసర్, రచయిత, వక్త, శాస్త్రవేత్త లాంటి అన్ని పాత్రల్లో ఇముడుతూ, బహుముఖ ప్రజ్ఞాశాలిగా రుజువు చేసుకున్నారు. తన జీవితకాలంలో వివిధయూనివర్సిటీల నుంచి 7 గౌరవ డాక్టరేట్లు పొందడమే కాకుండా భారతప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక "వీర సావర్కర్", "రామానుజన్", "ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత", "కింగ్‌చార్లెస్-2 పతకం," "వాన్ బ్రాన్", "పద్మ భూషన్", "పద్మ విభూషన్" లాంటి అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు స్వీకరించిన కలాం విశేష కృషికి గుర్తింపుగా భారత అత్యున్నత పురస్కారం "భారత రత్న"ను కూడా అందుకున్నారు. రచయితగా ఇగ్నైటెడ్ మైండ్స్, మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, వింగ్స్ ఆఫ్ ఫైర్, లెర్నింగ్ హై టు ఫ్లై, ఇండియా విజన్ 2020, టర్నింగ్ పాయింట్స్, మై జర్నీ, గైడింగ్ సోల్, ది మిషన్ ఆఫ్ ఇండియా, ఇనిస్పైరింగ్ థాట్స్, యు ఆర్ బార్న్ టు బ్లూజమ్, ఫెయిల్యూర్ టు సక్సెస్, టార్గెట్ 3 బిలియన్, యూ ఆర్ యూనిక్, ఇండామిటబుల్ స్పిరిట్ లాంటి 25 వరకు పుస్తకాలు రచించారు.

**యువతకు మార్గనిర్దేశనం చేస్తూ వేదికపైననే కుప్పకూలి..:**

రాష్ట్రపతి పదవీకాలం ముగిసిన తర్వాత 2007 నుంచి 2015 వరకు అవిశ్రాంతంగా ప్రజలతో మమేకం అవుతూ, యువతకు సైన్స్ అండ్ టెక్నాలజీలో చేరాలంటూ పిలుపును ఇస్తూ, దేశవ్యాప్తంగా ఒక ఉపాధ్యాయుడి వలె కలియతిరుగుతూ, తుది శ్వాస విడిచే వరకు భారత యువతకు దిశ నిర్దేశం చేయడానికి కృషి చేశారు. తన జీవితకాలంలో లెక్కలేనన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి నాటి యువతను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ఉపన్యాసాలు ఇచ్చారు. 27 జూలై 2015 రోజున ఐఐఎం - షిల్లాంగ్ విద్యార్థులతో మాట్లాడుతూ, వేదిక పైననే కార్డియక్ అరెస్టుతో కన్ను మూశారు.

అబ్దుల్ కలాం నిజాయితీతో కూడిన సరళమైన జీవన విధానం, నిస్వార్థ దేశ భక్తి, శాస్త్ర సాంకేతిక ప్రజ్ఞ, దేశ ప్రజల పట్ల అవ్యాజమైన ప్రేమ లాంటి సుగుణాలు నేటి పౌర సమాజానికి దారి దీపంగా నిలవాలని కోరుకుందాం, కలాం జీవనశైలినా అలవర్చుకునే ప్రయత్నాలు చేద్దాం.

# "రైల్వే ప్రయాణ రాయితీల రద్దు - వృద్ధులు, పాత్రికేయులపై ప్రభుత్వం నిర్లక్ష్యం"

అప్పన్న గొనప
9440733620

భారతదేశ రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థల్లో ఒకటి. రోజుకు సుమారు 2.3 కోట్ల మంది ప్రయాణికులు ఈ రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నారు. ఈ సంఖ్యలో చాలామంది వృద్ధులు, ఉద్యోగులు, పాత్రికేయులు, చిన్న వేతనదారులు వంటి సామాన్యులే ఎక్కువ. అలాంటి రవాణా వ్యవస్థలో వృద్ధులు మరియు పాత్రికేయులు గతంలో కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు పొందుతూ వచ్చారు. వృద్ధుల కోసం ప్రయాణ టిక్కెట్లపై రాయితీలు, పాత్రికేయులకు ఉచిత రైలు పాస్‌లు ఇవ్వడం ఒక సమయంలో సాధారణంగా ఉండేది. కానీ 2020లో కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయోజనాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రజలు అప్పట్లో ఆ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించారు. అయితే ఇప్పుడు కరోనా ప్రభావం తగ్గిపోయిన తర్వాత కూడా రాయితీలను పునరుద్ధరించకుండా కేంద్రం వెనకడుగు వేయడం, ఈ ప్రయోజనాలను శాశ్వతంగా రద్దు చేసేలా వ్యవహరించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

వాస్తవానికి, 2019 వరకు భారత రైల్వే శాఖ 60 సంవత్సరాలు నిండిన పురుషులకు 40 శాతం, 58 సంవత్సరాలు నిండిన మహిళలకు 50 శాతం రాయితీ అందించేది. భారతదేశ జనాభాలో సుమారు 10 శాతం మంది వృద్ధులే. 2021 జనాభా గణాంకాల ప్రకారం, భారతదేశంలో వృద్ధుల సంఖ్య 14.9 కోట్లు. వీరిలో ఎక్కువ మంది స్వతంత్రంగా జీవించే వారు, లేదా కేవలం పెన్షన్లపై ఆధారపడి ఉండే వారు. వారికి రైలు ప్రయాణ రాయితీలు అనేవి చిన్న ఊపిరిలాంటి సాయం. వైద్య సేవలు పొందడానికి, కుటుంబాన్ని కలవడానికి, మతపరమైన యాత్రలు చేయడానికి ఈ వృద్ధులు రైళ్లను ఎన్నుకుంటారు. వారు సాధారణంగా 300 నుంచి 800 కిలోమీటర్ల దూరాలు ప్రయాణించాల్సి వస్తుంది.



టికెట్ ధరల పెరుగుదల నేపథ్యంలో రాయితీ లేకుండా ప్రయాణించడం చాలా మందికి అసాధ్యం అయిపోయింది. ఒక పింఛన్‌దారుడు నెలకు రూ. 1500%-%2000 పెన్షన్ అందుకుంటే, ఒక్క ప్రయాణానికి రూ. 1000 ఖర్చవడం కష్టంగా మారుతోంది.

ఇదే విధంగా పాత్రికేయుల విషయంలోనూ పరిస్థితి దారుణంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో చిన్న పత్రికలు, ఆన్‌లైన్ మీడియా, ప్రాంతీయ ఛానెల్స్‌కు పనిచేసే పాత్రికేయులు రోజు వారి సంఘటనలను కవర్ చేయడం కోసం తరచూ రైల్లో ప్రయాణించేవారు. వయస్సుతో సంబంధం లేకుండా, వారు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రం ఆధారంగా రైలు పాస్ పొందగలిగేవారు. ఇది వారి వృత్తి కర్తవ్యాన్ని సులభతరం చేయడమే కాక, మీడియా స్వేచ్ఛకు కూడా అండగా ఉండేది. ఇప్పుడు ఆ పాస్‌లు రద్దయ్యే లేదా నిలిపివేయబడినందువల్ల, వారు ఖర్చులను తమ జీతాల నుంచి భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలామంది పాత్రికేయులు ప్రస్తుతం దూర ప్రాంతాల్లో జరిగే సంఘటనలను కవర్ చేయడం మానేస్తున్నారు. ఇది ప్రజలకు సమాచారాన్ని అందించే ప్రక్రియలో పెద్ద ఆటంకంగా మారుతోంది.

ప్రభుత్వం చెబుతున్న ప్రధాన కారణం %-% కోవిడ్ వల్ల ఏర్పడిన ఆర్థిక భారం. అయితే ఇదే కేంద్ర ప్రభుత్వం వందే భారత్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చుచేస్తోంది. 2023-24 రైల్వే బడ్జెట్‌లో రూ. 2.4 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించబడింది. అంతటి భారీ బడ్జెట్ ఉన్నప్పుడు, వృద్ధులకు, పాత్రికేయులకు ఇచ్చే రాయితీలను కొనసాగించలేకపోవడం కేవలం నిధుల సమస్య కాదు. ఇది రాజకీయ ప్రాధాన్యతల లోపం. 2019లో కేంద్రం తెలిపిన ప్రకారం, వృద్ధుల రాయితీల వల్ల రైల్వే శాఖకు వార్షికంగా రూ. 1600 కోట్ల నష్టం జరుగుతోందట. కానీ అదే సంవత్సరం రైల్వేలు ప్రకటనలకే రూ. 1200 కోట్లకు పైగా ఖర్చుపెట్టాయి. దీంతో ఈ "నష్టం" వాదన ఎంత నీరుగారినదో స్పష్టమవుతుంది.

ఈ సమస్య వృద్ధుల ఆత్మగౌరవానికి సంబంధించినది. దేశం అభివృద్ధిలో తమ వంతు కృషి చేసిన తరువాత, వారు గౌరవంగా జీవించాలన్నదే వారి ఆశ. ప్రభుత్వం వారు దేశానికి చేసిన సేవను గుర్తించి కనీస రాయితీ రూపంలో గౌరవించాల్సింది. ఇదే విదేశీ దేశాల్లో జరుగుతోంది. ఉదాహరణకు బ్రిటన్‌లో వృద్ధులకు "ఫ్రీడమ్ పాస్" ద్వారా ఉచిత బస్సు, ట్రైన్ ప్రయాణాలు కల్పిస్తున్నారు. జర్మనీ, జపాన్, కెనడా వంటి దేశాల్లో వృద్ధుల ప్రయాణ అవసరాలను ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. అలాంటిదే మనదేశంలో అవసరమైన వేళ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోంది.

పాత్రికేయుల విషయంలోనూ ఇదే నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇటీవల ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, నిర్ణయాలపై ప్రశ్నించే మీడియా వర్గాలను ప్రభుత్వం ఎదుర్కొంటున్న తీరు బహిరంగంగానే కనిపిస్తోంది. రైల్వే పాస్‌లు లేకపోవడం ఒక చిన్న చర్యలా కనిపించినా, దీని ప్రభావం పెద్దది. గ్రామీణ మరియు పట్టణ నేపథ్యానికి చెందిన పాత్రికేయులకు ఇది ఆర్థికంగా గట్టి దెబ్బ. వార్తలు సేకరించేందుకు, ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకురావడానికి వారు చేసే కృషికి ఇది అడ్డంకిగా మారింది. దీని ప్రభావం చివరికి ప్రజల మీదకే పడుతుంది %-% ఎందుకంటే ప్రజలకు అవసరమైన సమాచారం వారికి అందదు.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు విక్రయాలు ఆరంభం

గురుగ్రామ్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు - గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్‌ఈ తో పాటు గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌లను విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. నేటి నుండి, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, జెడ్ ఫ్లిప్ 7ఎఫ్‌ఈ మరియు గెలాక్సీ వాచ్ 8 సిరీస్‌లు మీకు సమీపంలోని రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు వెబ్‌సైట్, అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ లలో కూడా ఈ పరికరాలను కొనుగోలు చేయవచ్చు.గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్‌ఈ భారీ విజయాన్ని సాధించాయని నిరూపించబడ్డాయి, రికార్డు స్థాయిలో ముందస్తు ఆర్డర్‌లను అందుకున్నాయి, బ్రాండ్ యొక్క ఏడవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు భారీ స్థాయిలో వినియోగదారుల డిమాండ్ మరియు ఆసక్తి కనిపిస్తుంది . గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్‌ఈ మొదటి 48 గంటల్లో 210,000 ప్రీ-ఆర్డర్‌లను పొందాయి. మునుపటి రికార్డులను బద్దలు కొట్టాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో గెలాక్సీ ఎస్ 25 సిరీస్ కోసం అందుకున్న ప్రీ-ఆర్డర్‌లను దాదాపు సమం చేశాయి. ఈ ఫోన్‌లలో అత్యాధునిక ఫీచర్లు, మెరుగైన డిజైన్, దృఢమైన బిల్డ్ క్వాలిటీ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 లో మరింత తక్కువ బరువు, తక్కువ మందం వంటి మెరుగైన మల్టీటాస్కింగ్ సామర్థ్యం వంటి ప్రత్యేకతలున్నాయి. గెలాక్సీ ఫ్లిప్ 7లో వచ్చిన కస్టమైజబుల్ కవర్ డిస్‌ప్లే మరియు కెమెరా ఫీచర్లు యువతలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.




## సామ్‌సంగ్ ఫోల్డ్ 7 ఓఎల్ఈడీ మన్నికా విజయం




సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7లో వాడిన ఓఎల్ఈడీ ప్యానెల్ 500,000 మడతల పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, దీర్ఘకాలిక మన్నికను రుజువు చేసింది. బ్యూరో వెరిటాస్ నిర్వహించిన ఈ పరీక్షలో ప్యానెల్ ఏ సమస్యలు లేకుండా పనిచేసినట్లు ధృవీకరించబడింది. ఇది సాధారణ వినియోగదారులకు 10 సంవత్సరాలకు పైగా, అధిక వినియోగదారులకు 6 సంవత్సరాలకు పైగా మన్నికనిచ్చే సామర్థ్యం కలిగినదని చూపిస్తుంది. బుల్లెట్‌ప్రూఫ్ గ్లాస్ సూత్రాల ఆధారంగా అభివృద్ధి చేసిన కొత్త షాక్-రెసిస్టెంట్ డిజైన్, అల్ట్రా థిన్ గ్లాస్ మందం పెంపు, హై ఎలాస్టిక్ అంటుకునే పదార్థాల వినియోగం, టైటానియం ప్లేట్ మద్దతుఅన్నీ కలిసి మన్నికను గణనీయంగా మెరుగుపరిచాయి. ఈ సాంకేతిక పురోగతి వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచడమే కాక, ఫోల్డబుల్ ఓఎల్ఈడీ రంగంలో సామ్‌సంగ్ ఆధిపత్యాన్ని బలపరుస్తుందని సంస్థ పేర్కొంది.

## కియా ఇండియా ప్రీ-ఓన్డ్ ఔట్‌లెట్లు 100 దాటాయి

కియా ఇండియా తక్కువ కాలంలోనే సర్టిఫైడ్ ప్రీ-ఓన్డ్ (సిపిఓ) వాహనాల విభాగంలో పెద్ద విజయాన్ని సాధించింది. 70కి పైగా నగరాల్లో 100 సిపిఓ ఔట్‌లెట్లు ఏర్పాటు చేసి, మూడేళ్లలో ఈ మైలురాయిని అధిగమించిన వేగవంతమైన వాహన తయారీ సంస్థలలో ఒకటిగా నిలిచింది. ప్రతి వాహనం 175-పాయింట్ల క్వాలిటీ చెక్ ద్వారా ధృవీకరించబడుతుంది, 1 లక్ష కిలోమీటర్ల లోపు ఉండాలి, నిర్మాణ దెబ్బలు లేని వాహనాలకే ధ్రువీకరణ లభిస్తుంది. ఈ వాహనాలపై 2 సంవత్సరాలు లేదా 40,000 కిమీ వరకు వారంటీ, నాలుగు ఉచిత సర్వీసులు అందించబడుతున్నాయి. కియా సిపిఓ షోరూములు అన్ని బ్రాండ్ల వాహనాలను కొనుగోలు, విక్రయం, ఎక్స్ఛేంజ్ చేసే సదుపాయాన్ని కలిగి ఉండగా, డిజిటల్ వ్యవస్థ, న్యాయమైన ధరల అంచనాలతో వేగవంతమైన సేవలు అందిస్తున్నాయి. వినియోగదారుల నమ్మకాన్ని కలిగించేలా పారదర్శకత, సేవా చరిత్ర మరియు సరైన రీఫర్బిష్మెంట్‌తో ప్రీమియం అనుభవాన్ని అందిస్తోంది.

## ఎంజీ సైబర్‌స్టర్ భారత్‌లో లాంచ్ ₹72.49లక్షలకు




జెఎస్ డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా, లగ్జరీ బ్రాండ్ ఛానెల్ ఎంజి సెలెక్ట్ ద్వారా, తన వేగవంతమైన ఎలక్ట్రిక్ రోడ్‌స్టర్ సైబర్‌స్టర్ ను ఇండియాలో ప్రారంభించింది. ముందుగా బుకింగ్ చేసిన వినియోగదారులకు ప్రారంభ ధర ₹72.49 లక్షలు కాగా, తాజా బుకింగ్స్‌కి ₹74.99 లక్షలుగా నిర్ణయించారు. ఈ మోడల్ 510 పి.ఎస్. పవర్, 725 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేసే డ్యూయల్ మోటార్ ఎడబ్ల్యుడిసెటప్‌తో 0–100 కిమీ వేగాన్ని కేవలం 3.2 సెకన్లలో అందుకుంటుంది. 77 కిలోవాట్ గంట ఇండస్ట్రీలో అతిసన్నమైన బ్యాటరీ (110 మిమీ) ద్వారా 580 కిమీ ఎంఐడిసి రేంజ్‌ను అందిస్తుంది. ఈ వాహనం లెవెల్ 2 అడాస్, డ్రైవర్ మానిటరింగ్ సిస్టమ్, సాఫ్ట్‌టాప్ రూఫ్, ఎలక్ట్రిక్ సిసర్ డోర్లు, బోస్‌ఆడియో, ట్రిపుల్ డిస్‌ప్లే ఇంటీరియర్, డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్లతో నిండివుంది. 13 నగరాల్లో ఎంజి సెలెక్ట్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్లలో లభించనుండగా, జూలై 25 నుండి బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఆగస్ట్ 10, 2025 నుండి డెలివరీలు మొదలవుతాయి. ఎంజి సెలెక్ట్ బ్రాండ్‌కి ఇది రెండో లగ్జరీ కార్ విడుదల.

## టీవీఎస్ ఎన్టోర్క్ సూపర్ సోల్జర్ ఎడిషన్ విడుదల



టీవీఎస్ మోటార్ కంపెనీ తమ ఎన్టోర్క్ 125 సూపర్ స్క్వాడ్ సిరీస్‌లో భాగంగా, మార్వెల్ అవెంజర్స్ ప్రేరణతో రూపొందించిన "సూపర్ సోల్జర్ ఎడిషన్"ను విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఎడిషన్ ప్రముఖ మార్వెల్ పాత్ర కెప్టెన్ అమెరికాకు ట్రిబ్యూట్‌గా రూపొందించబడింది. ఆకర్షణీయమైన కామో డిజైన్‌తో కూడిన ఈ స్కూటర్ యువతను లక్ష్యంగా చేసుకొని రూపొందించబడింది. ఈ స్కూటర్‌లో టీవీఎస్ స్మార్ట్‌ఎక్స్‌కనెక్ట్ టెక్నాలజీతో కూడిన బ్లూటూత్ కనెక్టివిటీ, వాయిస్ అసిస్ట్, నావిగేషన్, అధిక పనితీరు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నాయి. ఈ కొత్త ఎడిషన్ ధర ఢిల్లీ ఎక్స్‌షోరూంలో రూ. 98,117 గా నిర్ణయించబడింది మరియు దేశవ్యాప్తంగా ఉన్న టీవీఎస్ షోరూంలలో అందుబాటులో ఉంటుంది.

### ప్రపంచంలో మొదటి ఇంటర్‌కాంటినెంటల్ కార్డియాక్ రోబోటిక్ సర్జరీ



హైదరాబాద్ : ప్రపంచ వైద్య రంగంలో ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో నిర్వహించిన సొసైటీ ఆఫ్ రోబోటిక్ సర్జరీ వార్షిక సమావేశంలో స్వదేశీగా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా రెండు క్లిష్టమైన ఇంటర్‌కాంటినెంటల్ రోబోటిక్ టెలి సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలు దాదాపు పది వేల కిలోమీటర్ల దూరం ఉన్న రెండు దేశాల వైద్య బృందాలను అనుసంధానించాయి. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్ లో ఉన్న ఐఆర్‌సీఏడీ ప్రధాన కేంద్రం నుంచి భారత్‌లోని ఇండోర్‌లో ఉన్న శ్రీ అరబిందో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఐఆర్‌సీఏడీ నేషనల్ సెంటర్ కు నిర్వహించిన ఈ ఇంటర్‌కాంటినెంటల్ టెలి సర్జరీ మొదటి శస్త్రచికిత్సగా గ్యాస్ట్రిక్ బైపాస్ ను, ఐఆర్‌సీఏడీ ఇండియా అధ్యక్షుడు, మోహక్ బేరియాట్రిక్స్ అండ్ రోబోటిక్స్ (ఇండోర్) వ్యవస్థాపకుడు డాక్టర్ మోహిత్ భండారి సుమారు 44 నిమిషాల్లో పూర్తి చేశారు. రెండో శస్త్రచికిత్సగా రోబోటిక్ అట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ క్లోజర్ ని, ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ విజయవంతంగా నిర్వహించారు ప్రఖ్యాత రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ హుసామ్ హెచ్ బల్ఖీ మోడరేట్ చేశారు.మొదటి శస్త్రచికిత్సగా గ్యాస్ట్రిక్ బైపాస్ ను, ఐఆర్‌సీఏడీ ఇండియా అధ్యక్షుడు, మోహక్ బేరియాట్రిక్స్ అండ్ రోబోటిక్స్ (ఇండోర్) వ్యవస్థాపకుడు డాక్టర్ మోహిత్ భండారి సుమారు 44 నిమిషాల్లో పూర్తి చేశారు. రెండో శస్త్రచికిత్సగా రోబోటిక్ అట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ క్లోజర్ ని, ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యక్ష టెలి శస్త్రచికిత్సను ప్రఖ్యాత రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ హుసామ్ హెచ్ బల్ఖీ మోడరేట్ చేశారు. ఆయన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ మినిమలీ ఇన్వేసివ్ కార్డియోథొరాసిక్ సర్జరీ అధ్యక్షుడిగా, యూనివర్సిటీ ఆఫ్ చికాగో మెడిసిన్‌లో ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీగా, రోబోటిక్, మినిమలీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు.

## డా. సాయిబాబ గౌడ్ చేతి నుంచి త్రివేణి దత్తి ఉపన్యాసం

ప్రఖ్యాత నేత్ర వైద్య నిపుణులు, దేవనార్ అంధుల పాఠశాల స్థాపకులు పద్మశ్రీ డా. ఎ. సాయిబాబ గౌడ్ గారు, జూలై 26, 2025 న త్రివేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే "ఆచార్య ఐ. వి. చలపతి రావు దత్తి ఉపన్యాసం"లో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠ ప్రాంగణంలోని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌లో సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది. ఆయన ప్రసంగ విషయము "ది ఛాలెంజ్ చిల్డ్రన్ నీడ్ ఎంఫథీ & సపోర్ట్" అనే అంశంపై, గ్రామ పాఠశాలల నుంచి ఐఐఎంల వరకు ప్రయాణించిన అంధ విద్యార్థుల జీవన ప్రస్థానాన్ని వివరిస్తూ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంలో, దేవనార్ విద్యార్థులు సాధించిన విజ్ఞాన-ప్రదర్శన కూడా జరుగనుంది. ఇది వారికి ఉన్న అద్భుత సామర్థ్యాన్ని, వైకల్యాన్ని అధిగమించిన వారిలో దాగిన ప్రతిభను ప్రదర్శించనుంది. త్రివేణి కార్యదర్శి శ్రీ ఎస్.టి.ఎల్.ఎస్. రవిచంద్ర మాట్లాడుతూ "డా. సాయిబాబ గారి జీవిత ప్రయాణం త్రివేణి ఆశయాలకు అద్దంపడేలా ఉంది. ఈ వేదిక ఆయన సేవలకు గౌరవంగా నిలుస్తుంది," అన్నారు. త్రివేణి ఫౌండేషన్ తొమ్మిది దశాబ్దాలుగా భారత సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషి చేస్తోంది. అలాగే 1991లో స్థాపించబడిన దేవనార్ పాఠశాల 500 మందికి పైగా అంధ విద్యార్థులకు శిక్షణ, విద్య మరియు సాధికారత కల్పిస్తూ దేశంలోనే ప్రథమ శ్రేణిలో నిలిచింది. ఈ రెండు సంస్థల కలయిక, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తూ, వ్యక్తిగత కృషి మరియు సామాజిక బాధ్యత మధ్య సమతుల్యతను చాటిచెబుతోంది.



## యూటీఐ ఏఎంసీ లాభాలు, విస్తరణలు బలంగా కొనసాగుతున్నాయి

యూటీఐ ఆస్తి నిర్వహణ సంస్థ క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో బలమైన ఆర్థిక వృద్ధిని సాధించింది. స్టాండలోన్ ఆదాయం ₹309 కోట్లకు చేరి సంవత్సరానికి 13% పెరిగింది. శుద్ధ లాభం ₹216 కోట్లకు చేరి, గత త్రైమాసికంతో పోల్చితే 74% పెరిగింది. కన్సాలిడేటెడ్ లాభం ₹237 కోట్లుగా నమోదవగా, త్రైమాసిక ప్రాతిపదికన 172% వృద్ధి చూపింది. సంస్థ మొత్తం ₹21.93 లక్షల కోట్ల ఓఏయూఎం ను నిర్వహిస్తూ, 1.35 కోట్ల లైవ్ ఫోలియోలతో దేశవ్యాప్తంగా 699 జిల్లాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. క్వార్టర్‌కు సిప్ ఇన్‌ఫ్లో ₹2,260.98 కోట్లు కాగా, సిప్ ఆధారిత ఓఏయూఎం ₹42,195.93 కోట్లకు చేరింది %-% ఇది 16.9% వార్షిక వృద్ధిని సూచిస్తుంది. ఈక్విటీ ఆధారిత పెట్టుబడులు మొత్తం ఓఏయూఎం లో 69% వాటాను కలిగి ఉన్నాయి.సీఈఓ ఇమ్తియాజుర్ రెహ్మాన్ గారు, దేశీయ పెట్టుబడిదారుల విశ్వాసం మరియు స్థిరంగా పెరుగుతున్న సిప్ లావాదేవీలను ప్రశంసిస్తూ, భారత మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ పటిష్ట స్థితిలో ఉందని పేర్కొన్నారు. గ్లోబల్ అస్థిరత మధ్యలోనూ, దేశ ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా కొనసాగడం పెట్టుబడిదారులకు ఆశాజనక పరిణామమని అభిప్రాయపడ్డారు.

## స్టీల్ స్లాగ్ రోడ్లకు ఏఎంఎన్‌ఎస్ ఇండియా లైసెన్స్

ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా (ఎఎం/ఎన్ఎస్ ఇండియా) గుజరాత్‌లోని హజీరా ప్లాంట్‌లో ప్రాసెస్ చేసిన స్టీల్ స్లాగ్ అగ్రిగేట్లను రోడ్ల నిర్మాణానికి వినియోగించేందుకు దేశంలో మొట్టమొదటిగా సిఎస్ఐఆర్-సిఆర్ఆర్ఐ నుండి ప్రత్యేక సాంకేతిక లైసెన్స్ పొందిన సంస్థగా అవతరించింది. ఈ టెక్నాలజీ ద్వారా సైన్సు %-% టెక్నాలజీ మంత్రిత్వశాఖకు చెందిన ప్రముఖ పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన పద్ధతిలో స్టీల్ ఉత్పత్తుల సహ ఉత్పత్తులను విలువైన రోడ్ మెటీరియల్స్‌గా మార్చవచ్చు. ఇది భారతదేశంలోని సర్క్యులర్ ఎకానమీ దిశగా మరియు నెట్-జీరో కార్బన్ లక్ష్యాల వైపు దోహదపడే పర్యావరణ అనుకూల మార్గాన్ని సూచిస్తుంది. ఎఎం/ఎన్ఎస్ ఇండియా ఇప్పటికే 'ఎఎం/ఎన్ఎస్ ఆకాశ్' పేరుతో స్టీల్ స్లాగ్ ఉత్పత్తులను తయారు చేస్తోంది, ఇవి సిఎస్ఐఆర్-సిఆర్ఆర్ఐ గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ఉంటాయి. ఈ ప్రాసెస్డ్ స్టీల్ స్లాగ్ రోడ్లు సాధారణ రోడ్ల కంటే మూడింతల ఎక్కువ మన్నిక కలిగి ఉండగా, నిర్మాణ వ్యయం 30%-%40% తక్కువగా ఉంటుంది. సిఎస్ఐఆర్-సిఆర్ఆర్ఐ అభివృద్ధి చేసిన ఈ టెక్నాలజీ ద్వారా ఎఎం/ఎన్ఎస్ ఇండియా తయారుచేసే స్లాగ్ అగ్రిగేట్లు దేశవ్యాప్తంగా మార్గాల నిర్మాణంలో సహాయపడతాయి. హజీరాలో మొదటి పూర్తి స్టీల్ స్లాగ్ రోడ్డును నిర్మించిన తర్వాత, కంపెనీ ఇతర ప్రాజెక్టుల్లో కూడా ఈ టెక్నాలజీని ఉపయోగించింది. తాజా అభివృద్ధిలో హజీరాలో ఓ ప్రైవేట్ పోర్ట్ వద్ద ప్రపంచంలోనే మొదటి తీర ప్రాంతపు స్టీల్ స్లాగ్ రోడ్డును ప్రారంభించారు. భవిష్యత్తులో ఇండియాలో స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుండటంతో పాటు స్టీల్ స్లాగ్ ఉత్పత్తి 2030 నాటికి సంవత్సరానికి 60 మిలియన్ టన్నులకు చేరుకుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని స్టీల్ మంత్రిత్వశాఖ, సైన్స్ %-% టెక్నాలజీ మంత్రిత్వశాఖ, రోడ్ల మరియు రవాణా మంత్రిత్వశాఖలు కలిసి ఈ సాంకేతికతను దేశవ్యాప్తంగా ప్రోత్సాహించేందుకు పని చేస్తున్నాయి. ఇది భారత్‌కు %వి%2 ట్రిలియన్ సర్క్యులర్ ఎకానమీ మరియు 1 కోటి ఉపాధి అవకాశాలను కలిగించే దిశగా తీసుకెళ్తుంది.



## ఖమ్మంలో బిగ్‌బాస్కెట్ 10 నిమిషాల డెలివరీ సేవలు

ఖమ్మం : టాటా గ్రూప్‌కు చెందిన సంస్థ బిగ్‌బాస్కెట్ ఖమ్మం నగరంలో తన వేగవంతమైన డెలివరీ సేవలు ప్రారంభించింది. ఇది నగరంలో షాపింగ్ అనుభవానికి కొత్త దిశను తెరుస్తోంది, బిగ్‌బాస్కెట్ ఇప్పుడు ఖమ్మం నివాసితులకు తాజా పండ్లు, కూరగాయలు, ఎలక్ట్రానిక్స్ మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు సహా 10,000కు పైగా వస్తువులను కేవలం 10 నిమిషాల్లో ఇంటివద్దకు చేకూరుస్తుంది. ఈ సేవ వినియోగదారులకు ఇంతకుముందెన్నడూ కనిపించని వేగంతో మరియు సౌలభ్యంతో షాపింగ్ చేసే అవకాశాన్ని ఇస్తుంది. బిగ్‌బాస్కెట్ నేషనల్ బిజినెస్ హెడ్ - టియర్ 2, శశి శేఖర్ మాట్లాడుతూ, "మేము ఖమ్మంలో బిగ్‌బాస్కెట్‌ను పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మేము ఇటీవల విస్తరించిన పలు నగరాలలో మంచి స్పందనను పొందాము. ఇక్కడ కూడా ప్రజలు 10 నిమిషాల డెలివరీ సౌలభ్యాన్ని ఆస్వాదించి, తమ సమయాన్ని ఆదా చేస్తారని మాకు నమ్మకం ఉంది. ఈ సేవ మునుపెన్నడూ లేని స్థాయిలో వినియోగదారుల అవసరాలను తీర్చడానికి మా నిబద్ధతను సూచిస్తుంది అన్నారు.

## ఎంఅండ్‌బి ఇంజినీరింగ్ ఐపిఓ జూలై 30న ప్రారంభం

ఎంఅండ్‌బి ఇంజినీరింగ్ లిమిటెడ్, ₹650 కోట్ల విలువైన తమ ప్రాథమిక పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) ను జూలై 30, 2025న ప్రారంభించనుంది. ఈ బిడ్డింగ్ ఆగస్టు 1న ముగియనుండగా, యాంకర్ ఇన్వెస్టర్ల కోసం బిడ్డింగ్ జూలై 29న ప్రారంభమవుతుంది. ఒక్కో ఈక్విటీ షేర్ ధర ₹366 నుంచి ₹385 మధ్యగా నిర్ణయించబడింది. కనీసంగా 38 షేర్లు మరియు వాటి మల్టిపుల్స్‌లో బిడ్లు వేసుకోవచ్చు. ఈ ఐపిఓలో ₹275 కోట్ల విలువైన తాజా షేర్లను మరియు ₹375 కోట్ల విలువైన అమ్మకాల కోసం ఉన్న షేర్లను కలిపి మొత్తం ₹650 కోట్ల ఆఫర్ ఉంటుంది. తాజా నిధులను తయారీ యూనిట్లకు అవసరమైన పరికరాల కొనుగోలు, ఐటీ నవీకరణ, రుణపు చెల్లింపులు మరియు సాధారణ కంపెనీ అవసరాలకు వినియోగించనున్నారు. ఈ ఆఫర్ బుక్ బిల్డింగ్ విధానంలో సెబీ మార్గదర్శకాలను అనుసరించి నిర్వహించబడుతుంది. ఇందులో కనీసం 75% షేర్లు క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కేటాయించబడతాయి. అలాగే 15% నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10% రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయిస్తారు. ఉద్యోగులకు ప్రత్యేక కోటా ఉంది. ఈక్విరస్ క్యాపిటల్ మరియు డిఏఎం క్యాపిటల్ ఈ ఐపిఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. ఇతర వివరాలు మరియు రిస్క్ అంశాలకు సంబంధించిన సమాచారం ఆర్‌హెచ్‌పి లో (రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్) అందుబాటులో ఉంది. ఐపిఓలో పెట్టుబడి పెట్టే ముందు మదుపుదారులు సంపూర్ణ సమాచారం పరిశీలించాలి.



## 2028 నాటికి సెన్సెక్స్ 1.15 లక్షలు: వెంచురా అంచనా

వెంచురా బ్రోకింగ్ సంస్థ తాజా రిపోర్ట్‌లో పేర్కొన్న ప్రకారం, బలమైన ఆర్థిక వృద్ధి నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్ సూచీలు 2028 ఆర్థిక సంవత్సరం నాటికి అత్యంత శక్తివంతమైన స్థాయిలను చేరుకుంటాయి. ఆర్థిక సంవత్సరం 28 నాటికి సెన్సెక్స్ 115,836కు, నిఫ్టీ 50 43,876కు చేరవచ్చని బుల్ కేస్ ప్రణాళిక ప్రకారం అంచనా వేసింది. అదే సమయంలో, బేర్ కేస్‌లో సెన్సెక్స్ 1,04,804, నిఫ్టీ 50 39,697 వద్ద ఉండవచ్చని అంచనా. ఇది 21%కి పైగా మరియు 19%కి పైగా విలువల ఆధారంగా లెక్కించబడింది. ఆర్థిక సంవత్సరం 28 అంచనా ఇపిఎస్ లు సెన్సెక్స్‌కు ₹5,516, నిఫ్టీకి ₹2,089గా ఉండనున్నాయి. ఈ ఆర్థిక అంచనాల నేపథ్యంలో మిడ్-సీజన్ ఆదాయ ఫలితాలు కూడా భారత మార్కెట్ బలాన్ని హైలైట్ చేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం 26 తొలి త్రైమాసికంలో ఇప్పటికే 159 కంపెనీలు తమ ఫలితాలను ప్రకటించాయి. వీటిలో ఇంజినీరింగ్, యుటిలిటీ, సేవల రంగాలు విశేషమైన స్థిరత్వం చూపించాయి. వినియోగ, కమాడిటీస్, ఫార్మా రంగాలు కూడా నిలకడగా ప్రదర్శించగా, బిఎఫ్ఎస్ఐ, ఐటీ, ఆరోగ్య సంరక్షణ, లాజిస్టిక్స్ రంగాల్లో ఆదాయాల విస్తరణ ఆశాజనకంగా కనిపిస్తోంది. ఇది దేశ వ్యాప్తంగా వ్యాపార పునరుజ్జీవనానికి సంకేతంగా భావించబడుతోంది. ప్రపంచ ఆర్థిక వాతావరణంలో తీవ్ర అనిశ్చితి కొనసాగుతున్నా, భారత్ మాత్రం పెట్టుబడిదారులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా నిలుస్తోంది. బలమైన 6.5% జిడిపి వృద్ధి రేటు, 80% లోపు ప్రభుత్వ రుణ నిష్పత్తి, తక్కువ బాండ్ రాబడులు వంటి స్థూల ఆర్థిక ప్రాథమ్యాలు దేశాన్ని ప్రత్యేక స్థాయిలో నిలబెడుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లోని ఆర్థిక అస్థిరతతో పోలిస్తే, భారతదేశానికి జనాభా ప్రాధాన్యం, ఆర్థిక స్థితిస్థాపకత, దీర్ఘకాలిక సంస్కరణల వల్ల పెట్టుబడుల ప్రవాహం అధికంగా ఉండే అవకాశముంది. వెంచురా రీసెర్చ్ డైరెక్టర్ వినిత్ బోలింజ్కర్ ప్రకారం, గత 10 సంవత్సరాల్లో భారతదేశం అనేక అంతరాయాలను అధిగమిస్తూ, ఎన్‌బిఎఫ్‌సి సంక్షోభం, కోవిడ్-19 మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అంతర్జాతీయ వాణిజ్య వివాదాల వంటి గ్లోబల్ షాక్స్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో అత్యధిక జిడిపి వృద్ధిని నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 30 నాటికి వృద్ధిరేటు 7.3% స్థాయికి చేరే అవకాశముందని ఆయన అభిప్రాయం. దీన్ని సాధించడానికి కొనసాగుతున్న సంస్కరణలు, వ్యూహాత్మక పెట్టుబడులు సహకరిస్తాయని చెప్పారు.




## ఎస్‌బిఐ లైఫ్ లాభం, ప్రీమియంలో బలమైన వృద్ధి

ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి రూ.7,268 కోట్ల నూతన వ్యాపార ప్రీమియంతో 3% వృద్ధిని నమోదు చేసింది. రెగ్యులర్ ప్రీమియంలో 12% వృద్ధి, వ్యక్తిగత నూతన వ్యాపార ప్రీమియంగా రూ.4,938 కోట్లు (4% వృద్ధి) మరియు ప్రొటెక్షన్ ప్రీమియంగా రూ.980 కోట్లు నమోదు చేసింది. సంస్థ లాభం 14% పెరిగి రూ.594 కోట్లకు చేరింది. సిల్వ నిష్పత్తి 1.96గా ఉండగా, ఆస్తుల పరిరక్షణ విలువ (ఓఏయూఎం) రూ.4.76 లక్షల కోట్లకు చేరింది (15% వృద్ధి). 323,000కు పైగా ఏజెంట్లతో మరియు 1,146 శాఖలతో దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్ కలిగిన సంస్థ, తన మార్కెట్ షేర్‌ను వ్యక్తిగత నూతన వ్యాపార ప్రీమియంలో 25%గా నిలిపింది. వోఎన్ బీ రూ.1,088 కోట్లు, ఐఈవీ రూ.74,257 కోట్లుగా ఉంది.

## అమరావతి, ముంబై, మస్కట్‌లో ఎల్ అండ్ టీకి భారీ ఆర్డర్లు

లార్సన్ %-% టూబ్రో బిల్డింగ్స్ %-% ఫ్యాక్టరీస్ విభాగానికి భారతదేశం మరియు విదేశాలలో భారీ ఆర్డర్లు లభించాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని సెక్రటేరియట్ టవర్స్ 3, 4 నిర్మాణం, 21 నివాస టవర్స్ నిర్మాణం సహా పలు పనులు చేపట్టనున్నారు. ముంబైలో 200 మీటర్ల ఎత్తైన రెండు లగ్జరీ టవర్స్ నిర్మాణం కోసం ఆర్డర్ లభించింది. ఒమాన్‌లోని మస్కట్‌లో మూడు జి+8 ఫ్లోర్ ఆఫీస్ టవర్స్ నిర్మాణానికి కూడా పునరావృత ఆర్డర్ వచ్చింది.

## ఉజ్జీవన్ బ్యాంక్ లాభాలు, రుణాలు, డిపాజిట్లలో వృద్ధి

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ జూన్ 2025లో ముగిసిన త్రైమాసికానికి ₹103 కోట్ల నికర లాభంతో 24% క్వార్టర్ వృద్ధి సాధించింది. మొత్తం రుణపుస్తకం ₹33,287 కోట్లకు పెరిగింది (11% సంవత్సరం), అందులో 46% భద్రతా రుణాలు కాగా, అవి 63% సంవత్సరం వృద్ధి చెందాయి. డిపాజిట్లు ₹38,619 కోట్లు (19% సంవత్సరం), వాటిలో కాసా ₹9,381 కోట్లు (కాసా నిష్పత్తి 24.3%). గ్రాస్ రుణాల కలెక్షన్ సామర్థ్యం 99.3%, జిఎన్‌పిఏ 2.5%. బ్యాంక్ క్యాపిటల్ అదీక్వత 22.8%, లిక్విడిటీ కవర్ 156%. మైక్రో బ్యాంకింగ్‌లో కొత్త కస్టమర్లు 1.1 లక్షలు చేరారు. ఆర్థిక సంవత్సరం 26లో 20% రుణ వృద్ధి, 10-12% రో లక్ష్యంగా ఉంది.

## ఆదిత్య బిర్లా ఎంఎఫ్ లాభాలు

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ 2025 జూన్ త్రైమాసికంలో ₹2,800 కోట్ల నికర లాభంతో 20% సంవత్సరం వృద్ధి నమోదు చేసింది. మొత్తం రెవెన్యూ ₹4,500 కోట్లు (16% సంవత్సరం↑), ఆపరేటింగ్ లాభం ₹2,500 కోట్లు (21% సంవత్సరం↑), పన్నుకు ముందు లాభం ₹3,700 కోట్లు (22% సంవత్సరం↑). మ్యూచువల్ ఫండ్ క్యామ్ ₹4,035 బిలియన్ (14% సంవత్సరం↑), అందులో ఈక్విటీ ఎంఎఫ్ క్యామ్ ₹1,802 బిలియన్ (11% సంవత్సరం↑). 10.7 మిలియన్ల ఫోలియోలు, 3.86 మిలియన్ సిప్ ఖాతాలు, నెలవారీ సిప్ లభ్యం ₹1,140 కోట్లు. బి-30 మార్కెట్లలో బలమైన హాజరు (80% లోకేషన్లు). 5.83 లక్షల కొత్త సిప్ లు నమోదయ్యాయి. ఓఏయూఎం లో వ్యక్తిగత ఖాతాల వాటా 49%, బి-30 మిశ్రమం 17.4%.

## జైడస్‌కు యుఎస్ఎఫ్‌డిఎ టెంటేటివ్ అనుమతి

జైడస్ లైఫ్‌సైన్సెస్‌కు యుఎస్ఎఫ్‌డిఏ నుండి ఇబ్రూటినిబ్ టాబ్లెట్లు (140 మి.గ్రా, 280 మి.గ్రా, 420 మి.గ్రా) కు టెంటేటివ్ అప్రూవల్ లభించింది. ఈ ఔషధం క్రోనిక్ లింఫోసిటిక్ ల్యుకేమియా (సిఎల్ఎల్), స్మాల్ లింఫోసిటిక్ లింఫోమా (ఎస్ఎల్ఎల్) %-% 17p డిలీషన్, మరియు వాల్డెన్‌స్ట్రమ్ మ్యాక్రోగ్లోబులినిమియా (డబ్ల్యుఎం) చికిత్సకు ఉపయోగిస్తారు. ఇబ్రూటినిబ్‌కు అమెరికాలో వార్షిక విక్రయాలు డాలర్లు 2148.9 మిలియన్ కాగా, ఇది అహ్మదాబాద్-సెజ్లో ఉత్పత్తి చేయనున్నారు. ఇప్పటివరకు జైడస్ 484 ఎఎన్‌డిఎలు దాఖలు చేసి, 420కు మంజూరు పొందింది.

## కోరోమండల్ ఇంటర్నేషనల్‌కు బలమైన లాభాలు



కోరోమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ 2025 జూన్ త్రైమాసికానికి ₹7,083 కోట్ల ఆదాయంతో 49% సంవత్సరం వృద్ధి, ₹508 కోట్ల నికర లాభంతో 54% సంవత్సరం వృద్ధిని నమోదు చేసింది. న్యూట్రియంట్, క్రాప్ ప్రొటెక్షన్, బయో, ఆర్గానిక్, స్పెషాల్టీ న్యూట్రియంట్స్ విభాగాల్లో వృద్ధి కనిపించింది. ఫాస్ఫేటిక్ ఫెర్టిలైజర్ వ్యాపారం 31% వాల్యూమ్ వృద్ధి సాధించింది. రిటైల్ విభాగం 70 స్టోర్లు జతచేసింది. సెనెగల్‌లోని బి.ఎం.సి.సి. లో అదనంగా 17.69% వాటా కొనుగోలు చేయగా, మొత్తం వాటా 71.51%కు చేరింది. ఇది ఫాస్ఫేట్ విలువ సాగిడే చైన్‌లో వెనుకఇంటిగ్రేషన్ బలోపేతానికి ముందడుగు. కాకినాడ లో అమ్మోనియా ప్లాంట్లు, కొత్త గ్రాన్యులేషన్ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు వేగంగా కొనసాగుతున్నాయి.

## స్పిన్నీ క్యూ2 రిపోర్ట్‌లో డిజిటల్, లగ్జరీ పెరుగుదల

స్పిన్నీ క్యూ2 (ఏప్రిల్-జూన్ 2025)లో 80% ఆన్‌లైన్ అమ్మకాలతో డిజిటల్ కొనుగోళ్లలో పెరుగుదల కనబడింది. హోమ్ డెలివరీలు 80%గా ఉండగా, హోమ్ డెలివరీలు 20% స్థాయిలో ఉన్నాయి. 58% మంది కార్ల రుణాన్ని ఎంచుకోవడం, 70% మొదటిసారి కొనుగోలుదారులుగా ఉండటం వినియోగదారుల ఆర్థిక స్వీకరణను సూచిస్తోంది. మారుతి, హ్యుండాయ్‌లు అగ్రస్థానంలో కొనసాగగా, టాటా మూడవ స్థానానికి చేరింది. వాగన్ఆర్, బాలెనో, స్విఫ్ట్ మోడళ్లకు అధిక డిమాండ్ ఉంది. ఆటోమేటిక్ కార్లు 30% వాటా కలిగి ఉండగా, పెట్రోల్ వాహనాలు 82% అధిక్యంలో ఉన్నాయి. జైపూర్, కోయంబత్తూర్, కొచ్చిలాంటి టైర్ 2 నగరాల్లో లగ్జరీ కార్ల వృద్ధి 30%కి చేరింది. మహిళా కొనుగోలుదారుల సంఖ్య 26%గా ఉండగా, లింగ-సమ్మిళిత ఫైనాన్సింగ్ ఎంపికలు, ఆటోమేటిక్ హ్యాచ్‌బ్యాక్‌లు ప్రాధాన్యతను పొందుతున్నాయి. 3 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన కార్లు 25%ని అధిగమించాయి. ఓనం, దీపావళి తదితర పండుగల సమయంలో కొనుగోళ్లలో తేలికపాటి వేగం మరియు డిజిటల్ ప్రయాణాల్లో మరింత వృద్ధి ఉండనుందని స్పిన్నీ అంచనా వేస్తోంది.

## పీబీ పార్ట్‌నర్స్ 31 నగరాల్లో హెల్త్ బీమా ప్రచారం



పీబీ పార్ట్‌నర్స్ దేశవ్యాప్తంగా 31 నగరాల్లో ఒకేసారి 58 వేదికలపై హెల్త్ బిజినెస్ ఆపర్చునిటీ ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, భారతవ్యాప్తంగా పి.ఓ.ఎస్.పి.ల (పాయింట్ ఆఫ్ సేల్ పర్సన్స్) ఆన్‌బోర్డింగ్‌కు తోడ్పడింది. హెల్త్ బిజినెస్ నేషనల్ సేల్స్ హెడ్ నీరజ్ అధాన నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేయడం, కొత్త ఏజెంట్లను చేర్చడం మరియు భవిష్యత్తులో బీమా వ్యాప్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఉంది. ఈ కార్యక్రమంలో 5000 మందికి పైగా చార్టర్డ్ అకౌంటెంట్లు, బీమా నిపుణులు, ఆర్థిక సలహాదారులు పాల్గొనగా, 25% మంది అక్కడికక్కడే సైనప్ అయ్యారు. ప్రతి వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఎక్స్‌ప్రెస్ రిజిస్ట్రేషన్ డెస్క్‌లతో ఆన్‌బోర్డింగ్‌ను వేగవంతం చేశారు. ఈ విజయం పీబీ భాగస్వాముల యొక్క స్కేలబిలిటీ, ఆన్‌గ్రౌండ్ సామర్థ్యం మరియు హైపర్‌లోకల్ భాగస్వామ్య దృష్టిని ప్రతిబింబించింది.

# మణిపూర్‌లో భద్రతా బలగాలకు విజయం..

### భారీ ఎత్తున్న ఆయుధాల స్వాధీనం..పెద్ద సంఖ్యలో గన్స్, బుల్లెట్స్, గ్రెనేడ్స్.



మణిపూర్ : మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఏకె సిరీస్ రైఫిల్స్, ఒక ఎం16 రైఫిల్, ఒక ఐఎన్ఎఎస్ లైట్ మెషిన్ గన్, ఐదు ఐఎన్ఎఎస్ రైఫిల్స్, నాలుగు సెల్ఫ్-లోడింగ్ ర్రైఫిల్స్ రైఫిల్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి. 20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్-బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీ-రియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్-బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.

# మాల్దీవులతో సంబంధాలు బలోపేతం

- మాల్దీవుల పర్యటనలో ప్రముఖ నేతలతో మోడీ- భారత్తో విడదీరాయని బంధం ఉంది
- సుదీర్ఘ బంధానికి హిందూ మహా సముద్రమే సజీవ సాక్ష్యం-మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు



**న్యూఢిల్లీ** : మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ ఆసక్తిగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సామర్థ్య నిర్మాణానికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి భారత్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మాల్దీవుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శనివారం దేశ ఉపాధ్యక్షుడు ఉజ్ హుస్సేన్ మహ్మద్, ఉపాధ్యక్షుడు హుస్సేన్ మహ్మద్ లతీఫ్ సహా పలువురు నేతలతో భేటీ అయ్యారు. భారత్-మాల్దీవుల మధ్య కీలక సంబంధాల అంశాలపై దృష్టి సారించారని తెలిపారు.

'మౌలిక వసతులు, సాంకేతికత, వాతావరణ మార్పు, ఇంధనం వంటి అనేక రంగాల్లో మా దేశాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి. ఇది మన ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. రానున్న సంవత్సరాల్లో ఈ భాగస్వామ్యం మరింతగా బలోపేతం చేసుకోవాలని ఆశిస్తున్నా' అని ప్రధాని మోదీ ఎక్స్లో పోస్ట్ చేశారు. అలాగే మాల్దీవుల పార్లమెంట్ స్పీకర్ అబ్దుల్ రహీం అబ్దుల్లాను కూడా ప్రధాని కలిశారు. వారితో భారత్-మాల్దీవుల మధ్య బలమైన స్నేహబంధం, అలాగే రెండు దేశాల పార్లమెంట్ మధ్యఉన్న సన్నిహిత సబంధాల గురించి చర్చించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. మాల్దీవుల మాజీ అధ్యక్షుడు నషీద్ను ప్రధాని మోదీ కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య బలమైన స్నేహబంధానికి ఆయన ఎల్లప్పుడూ మద్దతుదారుగానే ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు.

భారత్, మాల్దీవులు మధ్య దౌత్య సంబంధాలకు అతీతంగా విడదీయరాని బంధం ఉందని మొహమ్మద్ ముయిజ్జు ఉద్ఘాటించారు. ఇరుదేశాల సుదీర్ఘ బంధానికి హిందూ మహా సముద్రమే సజీవ సాక్ష్యమన్నారు. మాల్దీవులు పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన ముయిజ్జు, భారత్ ఇస్తోన్న నిరంతర మద్దతు, స్థిరమైన స్నేహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాదితో ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలకు 60 పూర్తి అవుతోన్న నేపథ్యంలో ఉమ్మడి చరిత్ర, శాశ్వత భాగస్వామ్యానికి రెండు దేశాల సంబంధాలు ప్రతిబింబంగా నిలుస్తాయని చెప్పారు. ఇరుదేశాల మధ్య శతాబ్దాల నాటి లోతైన సంబధాలు ఉన్నాయన్నారు. ఎలాంటి విపత్తులు, సంక్షోభాల సమయంలోనైనా భారత్ తమకు అండగా నిలిచిందని ముయిజ్జు కొనియాడారు. వేగంగా స్పందించి భారత్ ఆపన్నహస్తాన్ని అందించిందని ఆయన ప్రశంసించారు.

# జవాన్ల త్యాగం మరువలేం

- ప్రతీ తరానికి వారు స్ఫూర్తిదాయకమే- కార్గిల్ అమరవీరులకు ముర్ము, మోడీ నివాళులు
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్, విపక్ష నేత మల్లిఖార్జనఖర్గే లు నివాళి
- జవాన్ల అసాధారణ శౌర్యం, ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతీక
- కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియో విడుదల



**న్యూఢిల్లీ** : కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, యుద్ధంలో ధైర్యసాహసాలతో పోరాడిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అదే సమయంలో భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించి విడుదల చేసింది. అమరవీరుల ధైర్యం, త్యాగం, దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందంటూ రాసుకొచ్చింది

**వారి సంకల్పం ప్రతి తరానికి స్ఫూర్తి: మోదీ** జవాన్లు చేసిన త్యాగాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని మోదీ తెలిపారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. దేశ గౌరవాన్ని కాపాడటానికి తమ జీవితాలను అంకితం చేసిన భారతమాత కుమారుల అసమానమైన శౌర్యాన్ని ఈ సందర్భం మనకు గుర్తు చేస్తుంది. మాతృభూమి కోసం ప్రతిదీ త్యాగం చేయాలనే వారి సంకల్పం ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోదీ ఎక్స్లో పోస్ట్ చేశారు.

**దృఢ సంకల్పానికి ప్రతీక: ముర్ము** "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మాతృభూమి కోసం ప్రాణాలను త్యాగం చేసిన ధైర్యవంతులైన సైనికులకు నా హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నాను. ఈ రోజు మన జవాన్ల అసాధారణ శౌర్యం, ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతీక. దేశం కోసం వారి అంకితభావం, అత్యున్నత త్యాగం పౌరులకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది" అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు.

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. "మన దేశాన్ని రక్షించడం కోసం అత్యంత కఠినమైన భూభాగాల్లో అసాధారణ ధైర్యం, దృఢ సంకల్పంతో పోరాడి ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నా. కార్గిల్ యుద్ధంలో వారి త్యాగం మన సాయుధ దళాల సంకల్పానికి నిదర్శనం. వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని పోస్ట్ చేశారు. కార్గిల్‌లో మాతృభూమిని ధైర్యంగా రక్షించిన అమరవీరుల త్యాగానికి నమస్కరిస్తున్నట్లు మల్లికార్జున ఖర్గే పోస్టుచేశారు. త్రివిధదళాలకు, కార్గిల్ అమరవీరుల కుటుంబసభ్యులకు కార్గిల్ దివస్ శుభాకాంక్షలు తెలిపారు సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్.

అయితే 1999 మే-జులైలో భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగింది. ముజాహిదీన్‌ల ముసుగులో నియంత్రణ రేఖను దాటి భారత భూభాగంలోకి చొచ్చుకుని వచ్చిన శత్రుసేనలు, కార్గిల్‌లో ఖాళీగా ఉన్న మన కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం ఆపరేషన్ విజయ్ను ప్రారంభించింది. దీంతో తమ దేశానికి పారిపోయింది. అలా పాక్ సైన్యాన్ని తరిమికొట్టినట్లు ఇండియన్ ఆర్మీ జులై 26న ప్రకటించింది. అప్పటినుంచి ఏటా ఆ రోజున కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటున్నాం.

# 17మంది లోక్‌సభ ఎంపీలకు 'సంసద్ రత్న' అవార్డులు




**న్యూఢిల్లీ** : 2025కుగాను లోక్సభలో మంచి పనితీరు కనబరిచిన 17 మంది ఎంపీలను సంసద్ రత్న అవార్డులకు ఎంపిక చేశారు. వారిలో సుప్రియా సులే (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ- శరద్చంద్ర పవార్), రవి కిషన్ (భారతీయ జనతా పార్టీ), నిషికాంత్ దూబే (బీజేపీ), అరవింద్ సావంత్ (శివసేన-ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) తదితర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. వరుసగా 3 పర్యాయాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి చేసిన స్థిరమైన కృషిని గుర్తించి నలుగురికి ప్రత్యేక జ్యూరీ అవార్డులు కూడా ప్రకటించారు. వారు ఎవరంటే?

భర్తృహరి మహతాబ్ (బీజేపీ, ఒడిశా), ఎన్కె ప్రేమచంద్రన్ (రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, కేరళ), సుప్రియా సూలే (ఎన్సీపీ, మహారాష్ట్ర), శ్రీరంగ్ అప్ప బర్నే (శివసేన, మహారాష్ట్ర) వీరికి స్పెషల్ జ్యూరీ అవార్డులు ఇచ్చారు. వీరందరూ 16వ లోక్సభ నుంచి వీరు పార్లమెంట్లో అత్యుత్తమ పనితీరు కొనసాగించారు. ఇతర అవార్డులు గెలుచుకున్న ఎంపీల్లో ఉదయ్ వాఘ్ (బీజేపీ), నరేశ్ మహ్స్కే (శివసేన), వర్ష గైక్వాడ్ (కాంగ్రెస్), మేధా కులకర్ణి (బీజేపీ), ప్రవీణ్ పటేల్ (బీజేపీ), విద్యుత్ బరన్ మహతో (బీజేపీ), దిలీప్ సైకియా (బీజేపీ)లు ఉన్నారు.

ఇక కమిటీ విభాగాల విషయానికి వస్తే, భర్తృహరి మహతాబ్ అధ్యక్షతన పనిచేసే స్టాండింగ్ కమిటీ ఆన్ ఫైనాన్స్, డాక్టర్ చరణ్జిత్ సింగ్ చన్నీ (కాంగ్రెస్) అధ్యక్షతన పనిచేస్తున్న స్టాండింగ్ కమిటీ ఆన్ అగ్రికల్చర్లకు, వారి నివేదికల నాణ్యత, పార్లమెంట్ పర్యవేక్షణకు చేసిన కృషికి మంచి గుర్తింపు లభించింది.

**అలా చేస్తే ప్రతిపక్షాలకే నష్టం!**

పార్లమెంట్లో తరచుగా జరిగే అంతరాయాలు, ప్రభుత్వం కంటే ప్రతిపక్షానికే ఎక్కువ హాని కలిగిస్తాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. తరచూ అంతరాయం కలిగిస్తూ ఉంటే, ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంటే కీలకమైన అవకాశాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ప్రతిపక్ష ఎంపీలు పదేపదే నిరసనలు చేపడుతున్న కారణంగా చర్చలకు తరచూ అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రైమ్ పాయింట్ ఫౌండేషన్ నిర్వహించిన సంసద్ అవార్డుల కార్యక్రమంలో కిరణ్ రిజిజు ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు పార్లమెంట్ వాయిదాలు పడినప్పుడు అధికారులు కొన్నిసార్లు ఎలా రిలీఫ్ వ్యక్తం చేశారో కూడా గుర్తుచేశారు.

"పార్లమెంట్ పనిచేయనప్పుడు అధికారులు రిలీఫ్గా ఫీల్ అవుతుంటారు. ఎందుకంటే అప్పుడు వారు గ్రిల్లింగ్ (బొగ్గులపై వేయించడం లాంటి ఫీలింగ్) నుంచి తప్పించుకుంటారు. పార్లమెంట్లో ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచవచ్చు. సభ నడుస్తున్నప్పుడు మంత్రులు కఠినమైన ప్రశ్నలు ఎదుర్కొంటారు. అయితే చర్చలు వాయిదా పడినప్పుడు, ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తడానికి వీలుపడదు. కనుక పార్లమెంట్ చర్చలకు అంతరాయం ఏర్పడితే, అది ప్రభుత్వాని కంటే ప్రతిపక్షానికే ఎక్కువ నష్టం చేకూరుస్తుంది" పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

పార్లమెంటీ వ్యవస్థలో జవాబుదారీతనం ప్రాముఖ్యత గురించి కూడా కిరణ్ రిజిజుల మాట్లాడారు. 'ఏ ప్రజాస్వామ్యంలోనైనా, ప్రభుత్వం పార్లమెంట్ ద్వారా ప్రజలకు సమాధానం చెప్పాలి. అందుకే సభ సజావుగా నడిచేలా అధికార, ప్రతిపక్షాలు కృషి చేయాలి. ఇది ప్రజాస్వామ్యానికి చాలా అవసరం ' అని ఆయన అన్నారు. అంతేకాదు తాను ప్రతిపక్ష ఎంపీలను ఎప్పుడూ ప్రత్యర్థులుగా భావించలేదని పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఉండవచ్చు కానీ, వ్యక్తిగతంగా ఎవరితోనూ శతృత్వం లేదు అని ఆయన స్పష్టం చేశారు

# కేదార్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత



కేదార్‌నాథ్ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలో గత కొన్ని రోజులు భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తోన్నాయి. నదులు పొంగిపొర్లటంతో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అధికారులు ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లుగా ప్రకటించారు. రుద్రప్రయాగ్ జిల్లాలోని గౌరీకుండ్ వద్ద భారీగా కొండచరియలు విరిగిపడడంతో యాత్రికుల భద్రత దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. పరిస్థితి అనుకూలంగా మారిన తరువాత యాత్రను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. కొండచరియల్లో చిక్కుకున్న యాత్రికులను అధికారులు కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులను అప్రమత్తంగా ఉండాలని, అధికారిక ప్రకటన వచ్చేవరకు యాత్రను కొనసాగించవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారం




గోవా: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు గోవా రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. పనాజీలోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ వేడుకకు అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారితో పాటు కేంద్ర ప్రభుత్వంలో కీలక శాఖను నిర్వహిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ కూడా ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. అశోక్ గజపతిరాజుకు వీరంతా శుభాకాంక్షలు తెలిపారు.

**అనుభవానికి దక్కిన గౌరవం:** రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ పదవి దక్కడం పట్ల తెలుగు రాష్ట్రాల్లో హర్షం వ్యక్తమవుతోంది. కేంద్రంలో టీడీపీ భాగస్వామ్యంతో కూడిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకుడిగా ఆయనకు ఈ పదవి లభించడం విశేషం. ఆయన గతంలో కేంద్ర మంత్రిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారు. నిస్వార్థ సేవకుడిగా, సౌమ్యుడిగా ఆయనకు పేరుంది. గోవా రాష్ట్ర అభివృద్ధికి ఆయన తన అనుభవాన్ని, సేవలను అందిస్తారని అందరూ ఆశిస్తున్నారు.

**ఏపీ, గోవా బంధం బలోపేతం:** అశోక్ గజపతిరాజు గవర్నర్‌గా నియమితులు కావడం వల్ల ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు. పర్యాటక రంగంలో గోవాకు ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్‌తో ఉన్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను మరింత మెరుగుపరచడానికి ఆయన కృషి చేస్తారని అంచనా వేస్తున్నారు.

# మాల్దీవులకు భారత్ బంపర్ ఆఫర్

### 'లైన్ ఆఫ్ క్రెడిట్' గా రుణాన్ని రూ.4,850 కోట్లకు పెంపు

**న్యూఢిల్లీ:** రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోడీ మాల్దీవులకు వెళ్లిన సంగతి తెలిసిందే. మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు తో కీలక భేటీలో పాల్గొన్న ప్రధాని మోడీ ఆ దేశంతో కొన్ని కీలక ఒప్పందాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'లైన్ ఆఫ్ క్రెడిట్' అనగా ఆ దేశానికి ఇచ్చే రుణాన్ని రూ.4,850 కోట్లకు పెంచారు. అలాగే భారత్ నుంచి మాల్దీవులకు 72 సైనిక వాహనాలను అందించారు. అద్దు నగరంలో భారీ రోడ్లు, డ్రైనేజి ప్రాజెక్టులను ప్రధాని మోడీ, ముయిజ్జుతో కలిసి ప్రారంభించారు. ఇక ఇండియా-మాల్దీవుల మధ్య ఫ్రీ ట్రేడింగ్ అగ్రిమెంట్ పై చర్చలు జరుగుతున్నాయి.

# 40 దేశాలకు ఉచిత టూరిస్టు వీసా

### శ్రీలంక ప్రభుత్వం సంచలన నిర్ణయం..




**కొలంబో** : శ్రీలంక ప్రభుత్వం తమ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఏడు దేశాలకు ఉచిత వీసా సదుపాయం అందిస్తుండగా, తాజాగా మరో 40 దేశాలకు ఉచిత టూరిస్టు వీసా విధానాన్ని విస్తరించింది. ఈ నిర్ణయాన్ని శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరత్ ప్రకటించారు. గత వారం కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత ఈ విస్తరణ జరిగింది. ఇప్పటికే చైనా, ఇండియా, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్, మలేషియా, మరియు జపాన్ దేశాల పౌరులకు మార్చి 2023 నుంచే ఉచిత వీసా సదుపాయం అమల్లో ఉంది. ఇప్పుడు దీనికి అదనంగా మరో 40 దేశాలను చేర్చారు. కొత్తగా ఈ జాబితాలో చేరిన దేశాలలో యునైటెడ్ కింగ్‌డమ్ , యునైటెడ్ స్టేట్స్ , కెనడా, పాకిస్తాన్, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ , ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, నెదర్లాండ్స్, బెల్జియం, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, నేపాల్, న్యూజిలాండ్, సౌత్ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, కువైట్, నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, చెక్ రిపబ్లిక్, ఇజ్రాయెల్, బెలారస్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, టర్కీ వంటివి ఉన్నాయి.

ఈ నిర్ణయం వల్ల వీసా ఫీజుల రూపంలో సుమారు 66 మిలియన్ డాలర్ల ఆదాయం తగ్గినప్పటికీ, పర్యాటకుల రాక పెరగడం ద్వారా పరోక్షంగా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు ఈ నష్టాన్ని అధిగమిస్తాయని శ్రీలంక ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక సంక్షోభం నుండి కోలుకుంటున్న శ్రీలంకకు పర్యాటక రంగం ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఈ చర్య పర్యాటకులను మరింతగా ఆకర్షించి, దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని ఆశిస్తున్నారు.

# యూఎస్ వీసా నిబంధనలు మరింత కఠిన తరం

### పౌరసత్వం కోసం పరీక్షలు తప్పని సరి- యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ నూతన అధ్యక్షుడు జోసెఫ్ ఎడ్లౌ వెల్లడి




**వాషింగ్టన్:** అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటినుంచి వలసల అంశంపై ప్రత్యేక దృష్టిసారించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. వీసా, పౌరసత్వ విధానాలు మరింత కఠినతరం చేసే దిశగా కొత్త ఆలోచనలు ) చేస్తూనే ఉన్నారు. తమ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన కార్మికుల కోసం వీసా వ్యవస్థలో మార్పులు చేయనుందని యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ నూతన అధ్యక్షుడు జోసెఫ్ ఎడ్లౌ ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమెరికా పౌరసత్వం కోసం నిర్వహించే పరీక్షలు మరింత క్లిష్టంగా మార్చాలనే యోచనలో ఉన్నట్లు చెప్పారు. "ప్రస్తుతం నిర్వహిస్తోన్న పరీక్షలు ఏమంత కఠినంగా లేవు. టెస్టుల్లో బట్టీ పట్టి అప్పగించే సమాధానాలు ఉంటున్నాయి. యూఎస్ ఆర్థికవ్యవస్థ కోసం హెచ్-1బీ వీసా ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై పునరాలోచన చేస్తున్నాం" అని ఎడ్లౌ పేర్కొన్నారు. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడే దీన్ని సంస్కరించే ప్రయత్నాలు చేపట్టారు. అయితే తర్వాత అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జో బైడెన్ ఆ నిర్ణయాన్ని ఉపసంహరించారు.

**జీతం.. పొజిషన్ ఆధారంగా హెచ్-1బి వీసా.. అమెరికాలో కీలక మార్పు..!**

అమెరికాలో కొత్త ప్రభుత్వం వలసదారులపై కఠిన వైఖరి అనుసరిస్తోంది. వీసాల (%ఖూ ఎఱయి%) జారీ కోసం 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. వీసా పొందిన తర్వాత కూడా నిబంధనలు పాటించకపోతే 'బహిష్కరణ ముప్పు' తప్పదని హెచ్చరించింది కూడా. ఇక, అమెరికా పౌరసత్వం కోసం కొత్త ప్రతిపాదనలు చర్చల దశలో ఉన్న సంగతి తెలిసిందే. అందుకోసం ఎన్నడూ లేనివిధంగా ఓ రియాలిటీ షో ఏర్పాటుచేస్తున్నట్టుగా వార్తలు వచ్చాయి. ఈ ప్రతిపాదిత షోలో పోటీదారులు అమెరికా (%ఖూూ%)పై తమ దేశభక్తిని చాటుకునేలా పోటీలు ఉంటాయని తెలుస్తోంది.

# రాహుల్ రెండో అంబేద్కర్

### .. బీజేపీ కి కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ స్ట్రాంగ్ కౌంటర్



న్యూఢిల్లీ: ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పూర్తిగా అర్థం చేసుకోవడంలో విఫలమయ్యానని, దానిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ తల్కటోరా స్టేడియంలో చేసిన వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాహుల్కు కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ మద్దతుగా నిలిచారు. ఓబీసీలకు 'రాహుల్ రెండో అంబేద్కర్' అని ఆయన అభివర్ణించారు. ఈ నేపథ్యంలో ఉదిత్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. రాహుల్ను రెండో అంబేద్కర్గా అభివర్ణించడం దళితులను, సంఘ సంస్కర్త- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను అవమానిడమేనని పేర్కొంది.

**ఉదిత్ రాజ్ ఏమన్నారంటే..** దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని రాహుల్ పేర్కొనడంపై ఉదిత్ రాజ్ మాట్లాడుతూ.. చరిత్ర మళ్లీమళ్లీ పురోగతికి అవకాశాలు ఇవ్వదని ఓబీసీలు ఆలోచించాలని సూచించారు. రాహుల్ గాంధీ చెప్పిన విషయాలను వారు అనుసరించాలని, మద్దతు ఇవ్వాలని అన్నారు. ఓబీసీలు ఆ విధంగా చేస్తే వారికి రాహుల్ గాంధీ రెండో అంబేద్కర్ అని నిరూపిస్తారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ ఔట్రీచ్ కార్యక్రమం 'భగీదరి న్యాయ సమ్మేళన్'లో రాహుల్ శుక్రవారం నాడు మాట్లాడుతూ, 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉంటున్నానని, అయితే ఓబీసీ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను తాను పూర్తిగా అర్థం చేసుకోవడంలో చారిత్రాత్మకంగా విఫలమయ్యానని అంగీకరించారు. వ్యవసాయ ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి సహా దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం లభించడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల సర్వేతో రోల్ మోడల్గా నిలిచిందని ప్రశంసించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రతిచోటా ఇలాంటి సర్వేలను అమలు చేస్తుందన్నారు.

**అంబేద్కర్ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు: బీజేపీ**

రాహుల్ను రెండో అంబేద్కర్గా ఉదిత్ రాజ్ అభివర్ణించడంపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ రెండో అంబేద్కర్ గురించి మాట్లాడుతోందని, కానీ ఒరిజినల్ అంబేద్కర్ను ఏనాడు గౌరవించలేదని విమర్శించారు. 'అంబేద్కర్ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ ఆయనను తమ పార్టీ ఐడెంటిటీగా చిత్రించాలని అనుకోవడం అంబేద్కర్ను, దళితులను అవమానించడమే. అంబేద్కర్కు భారతరత్న ఇవ్వకుండా చేసిందెవరు? జమ్మూకశ్మీర్లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు కాకుండా చేసిందెవరు? ముస్లింల రిజర్వేషన్ గురించి మాట్లాడిందెవ్వరు? రిజర్వేషన్లు బ్యాడ్ అన్నది నెహ్రూ కాదా?' అని పూనావాలా ప్రశ్నించారు.

ఇప్పుడు వాళ్లు రెండో అంబేద్కర్ కావాలనుకుంటున్నారని, నెహ్రూ, ఇందిరాగాంధీ లాగా కావాలని అనుకోవడం లేదన్నారు. దాని అర్థం నెహ్రూ, ఇందిరా గాంధీ సరైన మార్గంలో నడవలేదని అంగీకరించినట్టే అవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎప్పుడూ కుటుంబపాలనకే తహతహలాడుతుంటుందని ఎద్దేవా చేశారు.

# ప్రత్యేక 'పాఠం'గా ఆపరేషన్ సిందూర్

### ఎన్సీఈఆర్టీ సన్నాహాలు..?



న్యూఢిల్లీ : పాకిస్థాన్లో ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తో దాయాది దేశం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇదే అంశంపై పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం చర్చించనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు దీనిపై అవగాహన పెంచేందుకు గాను ఓ ప్రత్యేక పాఠంగా చెప్పేందుకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే, రెగ్యులర్ పాఠ్యాంశంగా కాకుండా ఓ కేస్ స్టడీ రూపంలో దీన్ని త్వరలోనే విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావన పెంపొందించేందుకు గాను ఆపరేషన్ సిందూర్ అంశాన్ని పాఠ్యాంశంలో చేర్చే యోచనలో ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతంలో ఓసారి పేర్కొన్నారు. దేశ పురోగతిని వివరించడం, వారిలో సానుకూల భావాన్ని పెంచడంలో భారత చరిత్రను స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్ను ఉన్నత తరగతుల వారికి బోధించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా పాకిస్థాన్పై చేపట్టిన సైనిక ఆపరేషన్లో సాయుధ దళాల పాత్ర, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు, నిర్ణయాలు తీసుకునే విధానం, ప్రాంతీయ స్థిరత్వం, దౌత్యపరమైన చిక్కులు తదితర అంశాలు ఈ కేస్ స్టడీలో పొందుపరచనున్నట్లు సమాచారం. తద్వారా కరెంట్ అఫైర్స్, జాతీయ సంఘటనలకు సంబంధించి విద్యార్థులకు తరగతి గదిలోనే వివరణాత్మక సమాచారాన్ని అందించవచ్చన్నది ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. పహల్గాం ఉగ్రదాడులకు ప్రతీకారంగా పీవోకేతోపాటు పాకిస్థాన్లోని ఉగ్ర స్థావరాలపై భారత్ మే 7 నుంచి నాలుగు రోజుల పాటు ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ చర్యతో దాయాదికి తీవ్ర నష్టం వాటిల్లింది. స్పష్టమైన ప్రణాళిక, సాయుధ దళాలు, విదేశాంగ విభాగాల మధ్య సమన్వయంతో జరిపిన ఈ ఆపరేషన్పై భారత్లో అన్ని వర్గాల నుంచి ప్రశంసలు వచ్చాయి.

## హెచ్ఆర్సీ కేసులను విచారించనున్న ఎన్‌హెచ్ఆర్సి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జాతీయ మానవ హక్కుల కమిషన్ జూలై 28, 29లలో హైదరాబాద్లో ప్రత్యేక బహిరంగ విచారణ చేపట్టనున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించనున్న ఎన్హెచ్ఆర్సీ రాష్ట్ర అధికారులు, ఫిర్యాదుదారులు సమక్షంలో వేగంగా న్యాయాన్ని అందించేందుకు విచారణ మానవ హక్కులపై అవగాహన కోసం రాష్ట్రంలోని సీనియర్ అధికారులతో సమావేశం కానున్న కమిషన్ మానవ హక్కులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు, ప్రతినిధులతో కూడా భేటీ కానున్న కమిషన్ అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించనున్న ఎన్హెచ్ఆర్సీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్హెచ్ఆర్సీ) 2025 జూలై 28, 29 తేదీల్లో తెలంగాణకు చెందిన 109 మానవ హక్కుల ఉల్లంఘన కేసులను విచారించేందుకు హైదరాబాద్లో రెండు రోజుల పాటు ప్రత్యేక బహిరంగ విచారణ (ఓపెన్ హియరింగ్ అండ్ క్యాంప్ సిట్టింగ్) చేపట్టనుంది. ఎన్హెచ్ఆర్సీ ఛైర్పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్.. సభ్యులు జస్టిస్ (డాక్టర్) బిద్యుత్ రంజన్ సారంగి, విజయ భారతి సయాని ఉదయం 10 గంటల నుంచి జూబ్లీహిల్స్లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల కేంద్రంలో (ఎంసీఆర్ హెచ్ఆర్డీ) ఫిర్యాదుదారులు, సంబంధిత రాష్ట్ర అధికారుల సమక్షంలో కేసులను విచారించనున్నారు. ఎన్హెచ్ఆర్సీ ప్రధాన కార్యదర్శి భరత్ లాల్, డైరెక్టర్ జనరల్(దర్యాప్తు) ఆర్ పి మీనా, రిజిస్ట్రార్ (లా), జోగిందర్ సింగ్, ఇతర సీనియర్ అధికారులు దీనికి హాజరుకానున్నారు. విచారణ సందర్భంగా చేపట్టనున్న కేసుల్లో పోలీసుల అధికార దుర్వినియోగం, ప్రభుత్వం ఇచ్చే వివిధ సామాజిక సంక్షేమ పథకాల కింద ప్రయోజనాలను తిరస్కరించడం, జైళ్లలో అక్రమాలు.. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన మానవ హక్కులను పరిరక్షించడంలో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు.. ముఖ్యంగా గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, అక్రమ రవాణా వంటివి ఉన్నాయి. జూలై 29న రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో ఎన్హెచ్ఆర్సీ సమావేశం కానుంది. ఎన్హెచ్ఆర్సీ వివిధ రాష్ట్రాల్లో ఎప్పటికప్పుడు ఇలాంటి ప్రత్యేక బహిరంగ విచారణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

# మందకృష్ణ మాదిగ జాతి గర్వించదగ్గ బిడ్డ



**మందకృష్ణ మాదిగ పోరాటానికి గుర్తింపు : కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ● ఆరోగ్యశ్రీకి ఆద్యుడు మందకృష్ణ ● జాతి కోసం పోరాడి లక్ష్యాన్ని ముద్దాడిన బిడ్డ ● హిమాలయాల అంత ఎత్తు ఎదిగినవాడు మందకృష్ణ ● సమస్యలపై పోరాటంలో మీలాంటివారు ఈ సమాజానికి అవసరం.. ● మీకు తోడుగా మేముంటాం ● ఈటల రాజేందర్, ఎంపీ, మల్కాజిగిరి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మంద కృష్ణ చరిత్ర గురించి కొత్తగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. తెలంగాణ గడ్డమీద ఆయన తెలవని వ్యక్తి ఉండరనీ మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మల్లారెడ్డి గార్డెన్స్ లో మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అలయ్ బలయ్ జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు ఆత్మీయ సత్కారం జరిగింది. కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తో పాటు ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. మందకృష్ణకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తగిన గుర్తింపు ఇచ్చారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా జాతి ఔనత్యం కోసం పనిచేస్తున్నారని అందుకే కేంద్ర ప్రభుత్వం ఆయనను గుర్తించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ ఆశయం నెరవేర్చడంలో కిషన్ రెడ్డి ఎంతో ప్రయాసపడ్డారన్నారు. 1986 లో మందకృష్ణతో మొదటిసారి పరిచయమైంది. ఆయన సొంత ఊరు శాయంపేటలో తాను కోళ్ల ఫారం మొదలుపెట్టాను. మా పురుషోత్తం ఆయనకు గురువు లాంటివారు.

ఆ తరువాత చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ల కోసం కొట్లాడినప్పుడు మళ్ళీ కలిశారు. చిన్నపిల్లలకు ఇబ్బందులు వస్తే చచ్చిపోవడమేనా.. ఇంత దుర్మార్గంగా ఉంటుందా అంటూ ట్యాంకు బండిమీద పెద్ద యుద్ధం చేశాము. ఆరోజు చనిపోయిన అబ్బాయి మా నియోజకవర్గం శని గరంకి సంబంధించిన బాబు. ఆ డెడ్ బాడీని తల్లిదండ్రులకు అప్పగించినప్పుడు వారు కార్చిన కన్నీరు, పడిన వ్యధను చూసి దీనికి శాశ్వత పరిష్కారం కల్పించాలని అనుకున్నాము. ఆనాటి పోరాటానికి స్పందించిన ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకానికి నాంది పలికేలా చేసింది. మనం పొందుతున్న అనేక సంక్షేమపథకాలు పోరాటాల ద్వారా వచ్చినాయి తప్ప ప్రభుత్వాలు ప్రేమతో ఇవ్వలేదు. వికలాంగులు, వృద్ధుల పెన్షన్ కోసం లక్షలాది మందితో మీటింగ్లు పెట్టిన వ్యక్తి మందకృష్ణ మాదిగ. ఒక వ్యక్తిగా అంతమందిని కదిలించిన గౌరవం ఆయనకే దక్కుతుంది. ఒక జాతి కోసం.. ఒకే సమస్య మీద 30 ఏళ్లు ఉద్యమాన్ని కొనసాగించడం ఎంత కష్టమో నాకు తెలుసు. జాతి కోసం పోరాడి గమ్యాన్ని ముద్దాడిన ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ.

ఈ జాతి సమస్య పరిష్కారం కోసం కిషన్ రెడ్డి గారు చొరవ తీసుకొని నరేంద్ర మోడీ ని కల్పించారు. ప్రధాని వెంటనే స్పందించారు. ఈ దేశానికి సంపద సృష్టించే జాతి అణిచివేతకు గురయ్యే జాతి, ఇప్పటికి కూడా అంటరాని వారిగా చిత్రీకరిస్తున్న ఈ సమాజంలో అలాంటి జాతిని ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తే.. ఇంత పెద్ద ఉద్యమాన్ని, ఆ జాతిని పట్టించుకోకపోతే ఎలా అని భావించి ప్రధాని నరేంద్ర మోడీ గారు స్వయంగా ఈ అంశం మీద మాట్లాడి పరిష్కారం చూపించారు. తాను ఎల్బీ స్టేడియానికి వచ్చి.. సమస్య పరిష్కరిస్తానని అభయమిచ్చి అక్కున చేర్చుకొన్న మహా నాయకుడు నరేంద్ర మోడీ. ఆరోజు భావోద్వేగంతో మోడీ కళ్ళల్లో నుంచి నీళ్లు వచ్చాయి. ఆకలి దుఃఖాన్ని అనుభవించిన బిడ్డ, పేదరికం తెలిసిన బిడ్డ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి అయితే ఎట్లా ఉంటదో పనితో చూపించారు మోడీ. అక్కున చేర్చుకొని వారి కళ్ళలో నీళ్లు తిరిగినప్పుడు మా అందరి కళ్ళు చెమ్మగిల్లాయి. ఆ తదుపరి ఆశయం నెరవేరింది. ఈ ఉద్యమం నడిపిన మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం ఈ జాతికి దక్కిన గౌరవంగా మనం భావించాలి. తన లక్ష్యం నెరవేరింది కాబటి ఏ రాజ్యసభ సభ్యులుగానో అవుతారు అని నేను అనుకున్నాను. కానీ మందకృష్ణ గారు ఒక్కటే మాట చెప్పారు ఈ జాతి ఇంకా అనేక సమస్యలతో సతమతమవుతుంది వాటి పరిష్కారం కోసం నేను పాటుపడతా అని చెప్పారు. పెన్షన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం తన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. తనకోసం తాను జీవించేవాడు ఈగ కంటే హీనమైనవాడు. ఇతరుల కోసం జీవించేవాడు హిమాలయాల కంటే గొప్పవాడు. అలాంటి మనిషి మన మందకృష్ణ మాదిగ. మందకృష్ణ మాదిగ తెలంగాణ గర్వించదగ్గ బిడ్డ. మీ జీవితం ఆదర్శమైనది. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి.. పేదల సమస్యల పరిష్కారం కోసం ముందుండి నడిపించాలని కోరుతున్నాము.. మీకు అండగా తోడుగా ఎప్పుడు ఉంటామని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ని మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి, బిజెపి నాయకులు మల్లికార్జున్, నాయినేని సూర్యప్రకాష్ రావు, అద్వానీ సూర్యారావు, శ్రీకర రావు వినోద్ కుమార్ గౌడ్, శివరాత్రి దామోదర్, మహిళ నాయకురాలు రజిని తదితరులు పాల్గొన్నారు. వెంకటేష్, అశోక్... వరంగల్ శీనన్న, మిట్టపల్లి సురేందర్, గంగమ్మ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## తెలంగాణలో కొత్త పార్టీలు..?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆసక్తి రేపుతున్న ఈటల, కవిత, తీన్మార్ మల్లన్న కదలికలు తెలంగాణ పొలిటికల్ పిచ్ పై కొత్త పార్టీలు ఎంట్రీ ఇస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ముక్కోణ పోటీ నెలకొన్న తెలంగాణలో మరో మూడు కొత్త పార్టీలు ఆవిర్భవించే అవకాశాలు ఉన్నాయంటూ పొలిటికల్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. తెలంగాణ పొలిటికల్ పిచ్ పై కొత్త పార్టీలు ఎంట్రీ ఇస్తున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ముక్కోణ పోటీ నెలకొన్న తెలంగాణలో మరో మూడు కొత్త పార్టీలు ఆవిర్భవించే అవకాశాలు ఉన్నాయంటూ పొలిటికల్ అనలిస్టులు అంచనా వేస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలపైన అసమ్మతి, అసంతృప్తితో ఉన్న ఆయా నేతలు కొత్త దుకాణం తెరిచేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో తెలంగాణ రాజకీయం కొద్దిరోజుల్లో రసవత్తరంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. త్వరలో స్థానిక ఎన్నికలు జరగనుండటంతో కొత్త పార్టీ ఏర్పాటు ప్రక్రియను ఆయా నేతలు వేగవంతం చేసినట్లు చర్చించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి.. మూడున్నరేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తామేంటో నిరూపించుకోవాలని ముగ్గురు నేతలు భావిస్తున్నారని చెబుతున్నారు.

ప్రస్తుతం తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిన బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కాస్త నెమ్మదించింది.

ఇప్పుడిప్పుడే ప్రభుత్వంపై పైచేయి సాధించేందుకు చురుగ్గా కదులుతోంది. ఇదే సమయంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ తెలంగాణలో జెండా ఎగరేసే ప్రయత్నాలు చేస్తోంది. గత అసెంబ్లీలో కేవలం ఇద్దరు సభ్యులతో నెట్టుకొచ్చిన బీజేపీ.. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయినా, పార్లమెంటు ఎన్నికల నాటికి బలపడి రాష్ట్రంలోని సగం స్థానాలను కైవసం చేసుకుంది.

అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా 8 పార్లమెంటు స్థానాలను గెలుచుకున్న బీజేపీ.. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచి క్రమపద్ధతిలో వ్యూహాలు రచిస్తోంది. అదేసమయంలో కాంగ్రెస్ కూడా తన అధికారాన్ని నిలబెట్టుకునేలా పావులు కదువుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాదిన్నర పాలన తర్వాత గేరు మార్చినట్లు కనిపిస్తున్నారు. ప్రభుత్వం, పార్టీపై పట్టు కోసం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి ముందుగా స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి అందరినీ తన దారికి తెచ్చుకోవాలని సన్నాహాలు చేస్తున్నారు. అయితే సీఎం ప్రయత్నాలకు కాంగ్రెస్ లోనే కొందరు నాయకులు అడ్డు తగులుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా పార్టీ నుంచి బహిష్కరణ వేటు పడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ అజెండాతో కొత్త రాజకీయ పార్టీ పెట్టాలని పావులు కదువుతున్నట్లు చెబుతున్నారు. జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించిన తీన్మార్ మల్లన్న బీసీల ప్రతినిధిగా తెలంగాణలో సత్తాచాటుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

బీసీ గర్జన సభలో రాష్ట్రంలోని రెండు అగ్ర వర్ణాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారు. ఇప్పటికే ఆయన మూడు పార్టీల్లో పనిచేయడం, వివాదాస్పద వైఖరి మూలంగా ప్రతిపక్షాలు ఆయనకు రాజకీయ ఆశ్రయం ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో కొత్తపార్టీ తెరవాలని భావిస్తున్నారని అంటున్నారు. అదేసమయంలో బీసీ నినాదంతోనే బీఆర్ఎస్ నాయకురాలు కవిత, బీజేపీ నేత ఈటల రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు కూడా సొంత పార్టీ ప్రయత్నాలు చేస్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారాల పట్టి కవిత కొంతకాలంగా పార్టీపై అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. ఆమె కాంగ్రెస్ లో చేరతారని కొద్దిరోజుల క్రితం పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారంపై స్పందించని కవిత.. బీఆర్ఎస్ లో తన పాత్ర ఏంటో చెప్పాలని పార్టీ నేతలను డిమాండ్ చేస్తున్నారు. తన అన్న కేటీఆర్ పెత్తనాన్ని సహించలేనని, తనకు కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి కావాలని ఆమె పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఇదే సమయంలో కాంగ్రెస్ తెచ్చిన బీసీ రిజర్వేషన్లను సమర్థించిన కవిత.. సొంత పార్టీ ఆలోచనల్లో ఉన్నారని కూడా చెబుతున్నారు. పార్టీ ప్రకటన కోసం తగిన సమయం కోసం ఆమె వేచిచూస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు బీజేపీలో తనకు పెద్దగా ప్రాధాన్యం దక్కడం లేదని ఎంపీ ఈటల రాజేందర్ అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ఈ మధ్య కేంద్ర మంత్రి బండి సంజయ్ టార్గెట్ గా ఈటల చేసిన కామెంట్లు రాజకీయంగా కాకరేపాయి.

బీఆర్ఎస్ పై తిరుగుబాటు చేసి బీజేపీలో చేరిన ఈటలకు తొలి నుంచి పార్టీలో అడుగడుగునా అవాంతరాలు ఎదురవుతున్నట్లు చెబుతున్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి పార్టీ సీఎం అభ్యర్థి అవ్వాలనే లక్ష్యంతో ఈటల పనిచేస్తుండగా, ఆయన ఆశలకు పార్టీలో ప్రత్యర్థులు గండికొడుతున్నట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీలో ఉంటే తన ఆశలు నెరవేరే పరిస్థితి లేదన్న భావనతో ఈటల సొంత పార్టీ పెట్టాలనే ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీసీ నేతగా ఈటలకు రాష్ట్రంలో మంచి పలుకుబడి ఉంది.

అంతేకాకుండా తెలంగాణ ఉద్యమ నేపథ్యం కూడా తనకు కలిసివస్తుందని ఆయన ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా ముగ్గురు నేతలు సొంత పార్టీ పెట్టాలనే ప్రయత్నాల్లో ఉండటం రాజకీయంగా వేడిపుట్టిస్తోంది.

## నీటి యుద్ధం తప్పదు

**● బనకచర్ల ప్రాజెక్టుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుమ్మక్కు ● తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుంది ● మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటున్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ 2020లోనే కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాశారని.. సముద్రంలో కలుస్తున్న 3000 టీఎంసీల గోదావరి జలాల్లో తెలంగాణకు 1950 టీఎంసీలు కేటాయించాలని కోరారని హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నీటి అవసరాలు, పరిశ్రమల కోసం వాటిని వినియోగించుంటామని లేఖలో పేర్కొన్నారని చెప్పారు. ఇప్పుడు చంద్రబాబు టీఎంసీలు అడుగుతున్నాడు కానీ.. 400 టీఎంసీలు వినియోగించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లెక్క తేలకుండా బనకచర్ల ప్రాజెక్టు ఎట్లా కడుతావని రేవంత్ రెడ్డి అడుగాలి కదా అని ఆయన ప్రశ్నించారు. గోదావరి నీళ్ల లెక్క తేలకుండా, వాటా తేలకుండా రాత్రికి రాత్రి ప్రాజెక్టు కడితే తెలంగాణ ఊరుకోదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీనికి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నా తెలంగాణ సమాజం ఒప్పుకోదని అన్నారు. నీళ్ల కోసం మరోసారి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తుందని.. మరోసారి యూనివర్సిటీలు ఉద్యమ వేదికలు అవుతాయని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్టు కోసం రేవంత్ రెడ్డి సంతకాలు పెడితే కేసీఆర్ ఊరుకోడు.. రైతులు ఊరుకోరని అన్నారు. సుప్రీంకోర్టుకైనా వెళ్తాం.. రోడ్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వాటాలో చుక్క నీటిని వదలుకోమని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసిందని హరీశ్‌రావు అన్నారు. పోలవరం ప్రాజెక్టును కట్టి కృష్ణా పరివాహక ప్రాంతానికి నీటిని తీసుకెళ్తామని చెప్పారని తెలిపారు. 1980లో బచావత్ ట్రిబ్యునల్ 80 టీఎంసీలను కృష్ణా నదికి తరలిస్తే, నాగార్జునసాగర్ మీద ఉన్న 45 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఆ 45 టీఎంసీలు మాకు ఇవ్వడానికి చంద్రబాబు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. 80 టీఎంసీల కంటే ఎక్కువ తీసుకెళ్తే ప్లోరాట ప్రకారం నీళ్లు కేటాయించాలన్నారు. 157 టీఎంసీలు తెలంగాణకు కేటాయిస్తేనే బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని స్పష్టం చేశారు. 157 టీఎంసీలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఎందుకు అడుగడని ఆయన ప్రశ్నించారు.

## తెలంగాణలో మరో 2 రోజులు భారీ వర్షాలు



**● భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ● ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతున్నాయి . శనివారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో ఎడతెరపి లేకుండా వాన కురుస్తున్నది. ఇక ఆదిబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. అదేవిధంగా నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. దీంతో ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

హైదరాబాద్‌లో జోరు వాన..

హైదరాబాద్‌లో వర్షం జోరుగా కురుస్తున్నది. శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. శనివారం ఉదయం నుంచి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, పంజాగుట్ట, నాంపల్లి, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, ఉప్పల్, సికింద్రాబాద్, అమీర్‌పేట, మాదాపూర్, ఫిల్మ్‌నగర్, కొండాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, హైటెక్‌సిటీ, మణికొండ, నార్సింగ్, బండ్లగూడ, మెహిదీపట్నం, లంగర్ హౌస్, అత్తాపూర్, రాజేంద్రనగర్, కూకట్‌పల్లితోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. దీంతో రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో రాకపోకలు సాగించేందుకు నగర వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరిలో క్రమంగా నీటిమట్టం పెరుగుతున్నది. శనివారం 11 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 34.4 అడుగులకు చేరింది. దీంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు.

## అహంకారంతో మాట్లాడితే అంతే

**పాడి కౌశిక్ రెడ్డికి ఊహించని షాక్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురించి తెలంగాణలో ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఎన్నికలకు ముందు నుంచి ఎన్నికల తర్వాత కూడా వివాదాలతోనే సహవాసం చేస్తుంటారు పాడి. గత తాజా మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నియోజకవర్గాన్ని వీడినప్పటి నుంచి కౌశిక్ రెడ్డిది ఆడిందే ఆట.. పాడిందే పాట..గా మారిపోయింది. మల్కాజ్‌గిరికి ఈటల వెళ్లడంతో హుజూరాబాద్ నియోజకవర్గంపై పట్టు తగ్గింది. ఈ నేపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల భారీ పరాజయాన్ని చవి చూడాల్సి వచ్చింది. తాను ఓడిపోతే 'భార్య, పిల్లలతో సహా సూసైడ్ చేసుకుంటా' అని ఎన్నికల ప్రచారంలో చెప్పడం తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలు కౌశిక్ రెడ్డికి ఓటు వేసి గెలిపించారు. ఆ తర్వాత ఈ విషయమై ఎన్నికల కమిషన్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పాడి కౌశిక్ రెడ్డి విజృంభించడం మొదలు పెట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సైతం సభలో వీరంగం సృష్టించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పక్షం నేతలు ఆయన నోటికి కళ్లెం వేశారు. నియోజకవర్గంలో కూడా ఒకటి రెండు పెద్ద కేసుల్లో ఇరుకున్నారు పాడి. ఈటల రాజేందర్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై దాడి చేశారంటూ కేసు నమోదైంది. ఆ సందర్భంలో ఆయన ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉండాల్సి వచ్చింది. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు, సీఎంపై తూలనాడడంతో కూడా కేసులు నమోదయ్యాయి. ఇక ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేగాయి. సీఎం రేవంత్ రెడ్డిపై శుక్రవారం (జూలై 25) రోజున తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ లో అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ నుంచే వచ్చానని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే వ్యక్తిగత వివరాలు బయటపెడతానని కౌశిక్ రెడ్డి రేవంత్‌ను హెచ్చరించారు. నువు ఎవరితో తిరిగావు.. ఢిల్లీ, దుబాయ్ లో ఎక్కడెక్కడ ఉన్నావు.. అన్నీ తెలుసు అన్నారు. మిస్ వరల్డ్ పోటీకి వచ్చిన యువతుల ఫోన్లు ట్యాప్ చేయించాడని ఆరోపణలు చేశాడు. ఇలా మాట్లాడడమే కాకుండా వీటికి సంబంధించి పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని పాడి చెప్పాడు. తన భార్య ఫోన్ కూడా ట్యాప్ చేశారని విమర్శించాడు.

ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు కామనే.. కానీ అవి ప్రజలకు మేలు చేసేవిగా ఉండాలి. కానీ పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారం సృతిమించుతోందని కాంగ్రెస్ వర్గాలు మండిపడుతున్నాయి. ఇప్పటికే రంగారెడ్డి, హైదరాబాద్ కు చెందిన కొన్ని పోలీస్ స్టేషన్లలో పాడిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇక ఆయన ఇంటి ముట్టడికి కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటి ముందు పోలీసులు శనివారం (జైలై 26) భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ యూఐ పిలుపు కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహంతో పట్నంలో పరిస్థితులు భారీ వర్షాలల్లో కూడా వేడెక్కాయి.

## రాష్ట్రంలో భారీ వర్షాలు.. నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అత్యవసర పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున మొత్తం రూ. 33 కోట్లను తక్షణమే విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, సహాయక చర్యలకు నిధుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం ఈ చర్య చేపట్టింది. ఈ నిధులు వర్షాల వల్ల తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, సహాయక చర్యలు చేపట్టడానికి, నష్టం జరిగిన ప్రాంతాలలో తక్షణ మరమ్మతు పనులు చేయడానికి ఉపయోగపడతాయి. జిల్లా యంత్రాంగాలు ఈ నిధులను అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడాలి

**● యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోండి ● అవినీతి, అక్రమాలపై నిలదీయండి ● నాయకులుగా ఎదగాలనుకునే వారికి జాగృతి ఆహ్వానం ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః యువత నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, అవినీతి, అక్రమాలపై నిలదీయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడింది అని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదు అని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

## విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు తప్పనిసరి

**● మానసిక ఆరోగ్యానికి సైకాలజిస్ట్‌లను నియామకం చేయాలి ● సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ డిమాండ్**



హైదరాబాద్ః విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి సైకాలజిస్టుల నియామకమే మార్గమని లయన్స్ క్లబ్ 320 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి, డా. హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. విద్యార్థుల్లో పెరిగిపోతున్న ఆత్మహత్యలు, మానసిక ఒత్తిడులపై కేంద్రంగా ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డా. హిప్నో కమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ లో ముఖ్యమైన సమావేశం శనివారం ఉదయం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ 320 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఆరోగ్యం పట్ల దేశం సున్నితంగా స్పందించాలన్నారు. విద్యార్థులు బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశంతో హిప్నో కమలాకర్ ఎన్నో ఉద్యమాలు చేస్తే విద్యాసంస్థల్లో సైకాలజిస్టుల నియామకం అత్యవసరమని గుర్తించి సుప్రీంకోర్టు మార్చి8, 2009లో జోవో నెంబర్ 19ని తప్పనిసరి చేస్తూ తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు డా.హిప్నో కమలాకర్ 20,000కు పైగా పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ, ప్రతి పాఠశాల, కళాశాలలో సైకాలజిస్టులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .ఇది విద్యార్థుల ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి ఆత్మహత్యలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని విద్యా సంస్థల్లో సైకాలజిస్టుల నియామకం చేపట్టాలని కోరారు. అవసరమైతే దేశవ్యాప్తంగా మౌనదీక్షలు, ప్రజా ఉద్యమాలు కూడా చేస్తాం" అని హెచ్చరించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సమస్యలు గంభీరంగా మారుతున్నా యన్నారు. అవగాహన లేక, సాయం అందని పరిస్థితుల్లోనే ఆత్మహత్యల సంఖ్య పెరుగుతోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ ఉండి అనాథలు గా మారుతుంది విద్యార్థులేనన్నారు. రేపటి తరానికి బాటలు వేసే పౌరులను అందరూ కలిసి కాపాడుకుందాం రండి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సైకాలజిస్టులు, సి. హెచ్.గోపాల కృష్ణ , జి.కృష్ణవేణీ, డా.వి.జే.క్యార్లిన్, సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వీరభద్రం, జి.లక్ష్మి, జయశ్రీ, ఉషశ్రీ ,నిపుణులు పాల్గొని, విద్యార్థులు మానసిక సమస్యలు, పరిష్కార మార్గాలపై విశ్లేషణ జరిపారు.



# మళ్లీ మోడీయే
# నంబర్1

## అత్యంత విశ్వసనీయ నేతగా భారత ప్రధాని-
## గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించిన మార్నింగ్ కన్సల్ట్
## భారత ప్రధాని నరేంద్రమోదీకి 75 శాతం మంది మద్దతు

**ప్రధాని నరేంద్రమోదీ మరో ఘనత సాధించారు. ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో అత్యంత విశ్వసనీయత కలిగిన నేతగా మోదీ మొదటిస్థానంలో నిలిచారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఎన్నో యుద్ధాలు ఆపానంటూ గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

మార్నింగ్ కన్సల్ట్ సంస్థ ఈ సర్వేను జులై 4 నుంచి 10 మధ్య నిర్వహించింది. అందులో ప్రధాని మోదీకి 75 శాతం మంది మద్దతు ప్రకటించారు. ఆ వివరాలను బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్లో పోస్టు చేశారు. భారతీయులతోపాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోజీ అగ్రస్థానంలో నిలిచారని ఆయన కొనియాడారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు.

భారత్ సురక్షితమైన నాయకుడి చేతుల్లో ఉందని మాలవీయ అన్నారు. 59శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో నిలవగా, 57 శాతంతో అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, 56 శాతంతో కెనడా ప్రధాని మార్క్ కార్నీ వరుసగా మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు.

గ్లోబల్ లీడర్ సర్వే అంతర్జాతీయ వేదికపై మోదీకి కొనసాగుతున్న ప్రజాదరణను చాటిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగానూ ప్రధాని మోదీ పలు మార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70 శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్లో నిర్వహించిన సర్వేల్లో 76 శాతం మద్దతు లభించింది. 2024 ఫిబ్రవరిలో 78 శాతంతో మరోసారి ప్రధాని అగ్రస్థానానికి చేరుకొన్నారు.

### టాప్-5 ఎవరెవంటే?

ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జేకి 59 శాతం మంది ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపగా, 29 శాతం మంది వ్యతిరేకించారు. 13 శాతం మందికి స్పష్టమైన అభిప్రాయం చెప్పలేకపోయారు. ఆయన అధికారంలోకి వచ్చి కేవలం ఒక నెల మాత్రమే అవుతోంది. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 57 శాతం మంది మద్దతు తెలపగా, 37 శాతం మంది వ్యతిరేకించారు. కెనడా అధ్యక్షుడు మార్క్ కార్నీకి 56 మంది సానుకూలంగా, 31 మంది వ్యతిరేకంగా ఉన్నారు. ఇక, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్కు 54 శాతం మంది సానుకూలంగా ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు. గతేడాది విజయం సాధించి ఆయన రెండోసారి అధ్యక్ష పీఠాన్ని అధిరోహించారు. సర్వేలో కేవలం 44 శాతం మంది మాత్రమే ఆయనకు మద్దతు తెలిపారు. వాణిజ్య సుంకాలు, అమెరికా అంతర్గత విధానాలకు సంబంధించి ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు ప్రజాదరణను తగ్గించాయని విశ్లేషకులు చెబుతున్నారు

**బి.వి.రమణ**
**94407 40015**



## నలుగురిలో ముగ్గురు
## మోదీపై సానుకూలం

ఈ సర్వేలో పాల్గొన్నవారిలో ప్రతి నలుగురిలో ముగ్గురు ప్రధాని మోదీ పట్ల సానుకూల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. 18 శాతం మంది మోదీ పట్ల వ్యతిరేకత వ్యక్తం చేశారు. 7 శాతం మంది ఏమీ చెప్పలేమని అన్నారు. నరేంద్ర మోదీ 2024 మే నెలలో మూడోసారి భారత ప్రధానమంత్రిగా తిరిగి ఎన్నికైన విషయం తెలిసిందే.



# సిక్సుల వర్షం కురిపించిన టిమ్ డేవిడ్..

## విండీస్‌పై ఆసీస్ విజయం.. సిరీస్ సొంతం.!



బాసెటెర్ వేదికగా జూలై 25న జరిగిన మూడవ టీ20లో ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల తేడాతో వెస్టిండీస్పై విజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఆసీస్ 23 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి సిరీస్ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ లో ఆస్ట్రేలియా తరఫున టిమ్ డేవిడ్ చరిత్ర సృష్టించాడు. 37 బంతుల్లో వేగవంతమైన సెంచరీతో రెచ్చిపోయాడు. విండీస్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 16.1 ఓవర్లలో 6 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించి ఆస్ట్రేలియా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. వెస్టిండీస్ టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసింది. ఇక వెస్టిండీస్ ఇన్నింగ్స్ లో కెప్టెన్ శై హోప్ 57 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 102 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. అతడితోపాటు బ్రాండన్ కింగ్ కూడా 36 బంతుల్లో 62 పరుగులు చేశాడు. చివరికి విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎలిస్, మిచెల్ ఓవెన్, జాంపా చెరో వికెట్ తీశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా మొదట కొంత ఒడిదుడుకులకు గురైంది. మిచెల్ మార్ష్ (22), గ్లెన్ మ్యాక్స్వెల్ (20) తక్కువ సమయంలోనే పెవిలియన్ చేరారు. అయితే 9వ ఓవర్ నాటికి 87/4 వద్ద ఉన్నప్పుడు క్రీజులోకి వచ్చిన టిమ్ డేవిడ్ మ్యాచ్ను ఆసీస్ వైపు మార్చేశాడు. కేవలం 37 బంతుల్లోనే 6 ఫోర్లు, 11 సిక్సర్లతోనే 102 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. అతడికి తోడుగా.. మిచెల్ ఓవెన్ 16 బంతుల్లో 36 పరుగులు జోడించాడు. ఈ జంట కలిసి మరో వికెట్ నష్టపోకుండా 16.1 ఓవర్లలో విజయం సాధించింది. ఇక మరోవైపు విండీస్ బౌలర్లు తీవ్రంగా విఫలమయ్యారు. రోమారియో షెపర్డ్ 2 వికెట్లు తీసినా, 12.3 ఎకానమీ రేట్ తో విఫలమయ్యాడు. ఇక మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అండ్ మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ గా టిమ్ డేవిడ్ ఎన్నికయ్యాడు.

# ప్రపంచ బాక్సింగ్ పోటీలకు నిఖత్



న్యూఢిల్లీ: సెప్టెంబర్ లో ఇంగ్లండ్లో జరిగే ప్రపంచ సీనియర్ బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనే భారత పురుషుల, మహిళల జట్లను ప్రకటించారు. తెలంగాణ స్టార్, రెండుసార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గొహైన్ భారత జట్టులో చోటు దక్కించుకున్నారు. పాటియాలాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ (ఎన్ఐఎస్)లో వారం రోజులపాటు నిర్వహించిన శిబిరం తర్వాత భారత జట్లను ఎంపిక చేశారు. కొత్తగా ఏర్పడ్డ వరల్డ్ బాక్సింగ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4 నుంచి 14 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది.

పురుషుల, మహిళల విభాగాల్లో 10 వెయిట్ కేటగిరీల్లో బౌట్లు ఉంటాయి. భారత మహిళల బాక్సింగ్ జట్టు: మీనాక్షి హుడా (48 కేజీలు), నిఖత్ జరీన్ (51 కేజీలు), సాక్షి (54 కేజీలు), జైస్మిన్ లంబోరియా (57 కేజీలు, సంజూ ఖత్రి (60 కేజీలు), నీరజ్ ఫొగాట్ (65 కేజీలు), సనమచ చాను (70 కేజీలు), లవ్లీనా బొర్గోహైన్ (75 కేజీలు), పూజా రాణి (80 కేజీలు), నుపుర్ షెరాన్ (ప్లస్ 80 కేజీలు).

భారత పురుషుల బాక్సింగ్ జట్టు: జాదుమణి సింగ్ (50 కేజీలు), పవన్ బర్త్వాల్ (55 కేజీలు), సచిన్ సివాచ్ జూనియర్ (60 కేజీలు), అభినాశ్ జమ్వాల్ (65 కేజీలు), హితేశ్ గులియా (70 కేజీలు), సుమిత్ కుందు (75 కేజీలు), లక్ష్య చహర్ (80 కేజీలు), జుగ్నూ అహ్లావత్ (85 కేజీలు), హర్ష్ చౌధరీ (90 కేజీలు), నరేందర్ బెర్వాల్ (ప్లస్ 90 కేజీలు).

# నగాల్ పునరాగమనం

న్యూఢిల్లీ: కేంద్రం నుంచి నిధులు పొందుతూ... జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు విముఖత చూపితే... వారికి నిధులు నిలిపివేస్తామని ఇటీవల కేంద్ర క్రీడా శాఖ జారీ చేసిన హెచ్చరికలు ఫలితాన్నిచ్చాయి. డేవిస్ కప్ టీమ్ టెన్నిస్ టోర్నీలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు సింగిల్స్ స్టార్ సుమిత్ నగాల్... డబుల్స్ స్పెషలిస్ట్ యూకీ బాంబ్రీ మళ్లీ ముందుకొచ్చారు. ఈ ఏడాది సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు స్విట్జర్లాండ్తో బీల్ నగరంలో జరిగే డేవిస్కప్ వరల్డ్ గ్రూప్%-%1 మ్యాచ్లో పాల్గొనే భారత జట్టును శుక్రవారం ప్రకటించారు. సింగిల్స్లో సుమిత్ నగాల్, కరణ్ సింగ్, ఆర్యన్ షా... డబుల్స్లో యూకీ బాంబ్రీ, శ్రీరామ్ బాలాజీ ఎంపికయ్యారు. హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ, శశికుమార్ ముకుంద్, దక్షిణేశ్వర్ సురేశ్ రిజర్వ్ ఆటగాళ్లుగా ఉన్నారు. ప్రపంచ సింగిల్స్ ర్యాంకింగ్స్లో 306వ స్థానంలో ఉన్న సుమిత్ నగాల్ చివరిసారి 2023లో డేవిస్కప్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.

ఆ తర్వాత పాకిస్తాన్, స్వీడన్, టోగో జట్లతో జరిగిన మ్యాచ్లకు సుమిత్ దూరంగా ఉన్నాడు. ప్రపంచ డబుల్స్ ర్యాంకింగ్స్లో 35వ స్థానంలో ఉన్న యూకీ బాంబ్రీ గత ఏడాది ఫిబ్రవరిలో పాకిస్తాన్తో ఆడిన తర్వాత స్వీడన్, టోగో జట్లతో జరిగిన మ్యాచ్లో పాల్గొనలేదు.



# అనుభవమా.. యువ శరమా!

● హంపి-దివ్య తుదిపోరు నేటి నుంచే ● ఫిడే ప్రపంచకప్ చెస్



బాటుమి: చెస్లో భారత అభిమానులు ఎన్నో టోర్నీలు చూసుంటారు. ఈసారి ఫిడే మహిళల ప్రపంచకప్ అన్నిటికంటే ప్రత్యేకం. ఇద్దరు భారత అమ్మాయిలే టైటిల్ సమరంలో పోటీపడడమే ఇందుకు కారణం. శనివారం ఆరంభం కానున్న ఫైనల్లో వెటరన్ కోనేరు హంపి.. యువ కెరటం దివ్య దేశ్ముఖ్తో తలపడనుంది. ఒకరు రెండు దశాబ్దాలుగా భారత చెస్లో వెలుగుతున్న స్టార్ అయితే.. మరొకరు ఉవ్వెత్తున ఎగసిన తారజువ్వ. అనుభవం, యువ కెరటం మధ్య పైచేయి ఎవరిదో! ఎవరు గెలిచినా చరిత్రే. ఫలితం ఏదైనా కప్ దక్కేది భారత్కే.

**అవకాశం ఎవరికి?**

భిన్న తరాల మధ్య పోరిది. అనుభవంతో పాటు ఒత్తిడికి నిలవగల హంపి.. దివ్యతో ఫైనల్లోనూ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెమీఫైనల్లో చైనా ప్లేయర్, టాప్సీడ్ లీ టింగ్ జితో పోరులో గట్టిపోటీ ఎదురైనా నిలిచి గెలవడమే ఇందుకు నిదర్శనం. అంచనాలకు మించి రాణించి తొలిసారి ప్రపంచకప్ ఫైనల్ చేరిన దివ్యను తక్కువ అంచనా వేయలేం. ఈ టోర్నీలో బలమైన ప్రత్యర్థులపై నెగ్గిన ఈ టీనేజర్ ఆత్మవిశ్వాసంతో ఉంది. ఒత్తిడిని తట్టుకుని నిలిస్తే దివ్య చరిత్ర సృష్టించగలదు.

**వెటరన్ స్టార్**

భారత చెస్లో 38 ఏళ్ల హంపిది ప్రత్యేక ప్రస్థానం. రెండు దశాబ్దాల కెరీర్లో ఈ విజయవాడ అమ్మాయి ఎన్నో ఘనతలను సొంతం చేసుకుంది. రెండుసార్లు ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ అయింది. పెళ్లి అయి.. బిడ్డ పుట్టిన తర్వాత విరామం వచ్చినా.. పునరాగమనంలో అదరగొడుతోంది. ఒత్తిడిలోనూ స్థిరంగా ఆడగలడం, దుర్భేద్యమైన డిఫెన్స్, అనుభవం హంపి బలాలు. కెరీర్లో ఇప్పటిదాకా దక్కని ప్రపంచకప్ సాధించాలని ఆమె కృతనిశ్చయంతో ఉంది.

**కొత్త కెరటం**

దివ్య దేశ్ముఖ్.. హంపితో పోలిస్తే పెద్దగా అనుభవం లేని ప్లేయర్. నాగపుర్కు చెందిన 19 ఏళ్ల దివ్య.. సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువే. ఇంకా గ్రాండ్మాస్టర్ కూడా కాలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందిన ఆమె 2023లో ఆసియా ఛాంపియన్షిప్లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్లో మూడు పసిడి పతకాలు కూడా ఆమె ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది.

**రెండు రోజుల సమరం**

ఫైనల్ క్లాసికల్ ఫార్మాట్లో రెండు రోజులు జరుగుతుంది. రెండు రోజుల్లో ఫలితం తేలకపోతే సోమవారం ర్యాపిడ్ ఫార్మాట్లో టైబ్రేక్ నిర్వహిస్తారు.

**గెలిచినవాళ్లకు..** ప్రపంచకప్ విజేతకు టైటిల్తో పాటు రూ.43 లక్షలు ప్రైజ్మనీగా దక్కనున్నాయి. రన్నరప్కు రూ.30 లక్షలు లభిస్తాయి.

# బెన్ స్టోక్స్ సెంచరీ..

## తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 669 ఆలౌట్..



మాంచెస్టర్: భారత్తో జరుగుతున్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లాండ్ 669 పరుగులకు ఆలౌటైంది. 544/7తో నాలుగో రోజు, శనివారం ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 125 రన్స్ చేసి మిగతా మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలోనే 311 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. 77 పరుగుల ఓవర్నైట్ స్కోరుతో క్రీజులోకి వచ్చిన బెన్ స్టోక్స్ (141బీ 198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సు) శతకం చేశాడు. బ్రైడన్ కార్స్ (47బీ 54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సు) రాణించాడు. లియామ్ డాసన్ (26) పరుగులు చేశాడు.

మిగతా బ్యాటర్లు జో రూట్ (150బీ 248 బంతుల్లో 14 ఫోర్లు) శతకం చేయగా.. ఓపెనర్లు జాక్ క్రాలీ (84బీ 113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ (94బీ 100 బంతుల్లో 13 ఫోర్లు), వన్డౌన్ బ్యాటర్ ఓలీ పోప్ (71బీ 128 బంతుల్లో 7 ఫోర్లు) కీలక ఇన్నింగ్సు ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4, జస్ప్రీత్ బుమ్రా 2, వాషింగ్టన్ సుందర్ 2, అంశుల్ కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు.

ఈ మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో ఐదు వికెట్లు (5/72), బ్యాటింగ్లో చేసిన సెంచరీ చేసిన బెన్ స్టోక్స్ ఓ రికార్డు అందుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు, సెంచరీ చేసిన ఐదో కెప్టెన్గా ఘనత సాధించాడు. 42 ఏళ్ల తర్వాత టెస్టుల్లో ఈ ఫీట్ నమోదు కావడం విశేషం. అంతకుముందు డెన్నీస్ అట్కిన్సన్ (ఆస్ట్రేలియాపై, 1955), గ్యారీ సోబర్స్ (ఇంగ్లాండ్పై, 1966), ముస్తాక్ మహమ్మద్ (వెస్టిండీస్పై, 1977), ఇమ్రాన్ ఖాన్ (భారత్పై, 1983) ఈ ఘనత సాధించారు.

# ఆసియా కప్ 2025 షెడ్యూల్ ఫిక్స్..

## సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరుగుతుందని ఏసిసి ప్రకటన




ఆసియా కప్ 2025 షెడ్యూల్కు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ 2025 ఎడిషన్ ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరుగుతుందని ధృవీకరించారు. యూఏఈ వేదికగా ఈ టోర్నీ జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రకటన చేశారు. "ఏసీసీ పురుషుల ఆసియా కప్ 2025 తేదీలను ధ్రువీకరించడానికి నేను సంతోషిస్తున్నా. ఈ టోర్నీ యూఏఈలో జరుగుతుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరుగుతుంది. అద్భుతమైన క్రికెట్ మ్యాచ్ల కోసం ఎదురుచూస్తున్నాం. త్వరలోనే షెడ్యూల్ విడుదల అవుతుంది" అని ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అయిన మొహ్సిన్ నఖ్వీ పేర్కొన్నారు.

# విదేశీ గడ్డపై టెస్ట్‌లో టీమిండియా చెత్త రికార్డ్

● పదేళ్ల తర్వాత 500లకు పైగారన్స్ సమర్పణ ● మాంచెస్టర్ టెస్ట్‌లో తేలిపోతున్న భారత బౌలర్లు



ఇంగ్లాండ్తో జరుగుతున్న నాలుగో టెస్టో టీమిండియా బౌలర్లు దారుణంగా విఫలమవుతున్నారు. విదేశాల్లో గత 10 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నిరాశపర్చారు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్టో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్లో భారీగా పరుగులు సమర్పించుకున్నారు. జూలై 26 ఎపిసోడ్: మొగుడు లేకపోతే ఫీలింగ్స్ రావా.. రావే.. అవనిపై అఘాయిత్యం.. తుక్కురేగ్గొట్టిన అక్షయ్ తెలంగాణలో పెన్షన్లు తీసుకునేవారికి గుడ్న్యూస్.. ఇక ఆ ఇబ్బంది లేదు, చాలా ఈజీగా..! విదేశాల్లో చివరిసారి భారత్.. 2015లో 500లకు పైగా రన్స్ ఇచ్చింది. సిడ్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచులో ఇది జరిగింది. ఆ తర్వాత పదేళ్ల తర్వాత ఈ ఫీట్ నమోదైంది. ఇక గడిచిన 20 ఏళ్లలో ఇంగ్లాండ్తో టెస్టులో ఇంగ్లాండ్.. 500 రన్స్ సాధించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. 2016లో రాజ్కోట్ టెస్టు 537, 2021లో చెన్నైలో 578 రన్స్ ఇంగ్లాండ్ స్కోరు చేసింది. ఆ తర్వాత భారత్పై ఇంగ్లాండ్.. 500 రన్స్ స్కోరు చేయడం ఇదే తొలిసారి.

ఇక ఇదే సమయంలో మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సెనా (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో భారత్.. 2010 నుంచి 2015 వరకు 14 సార్లు 500లకు పైగా రన్స్ సమర్పించుకుంది. అయితే 2015 నుంచి 2024 వరకు ఒక్కసారి కూడా ఇలా ప్రత్యర్థి జట్లు స్కోరు చేయలేదు. ఇందులో ఎక్కువ మ్యాచులలో విరాట్ కోహ్లీ టీమిండియా టెస్ట్ కెప్టెన్గా ఉండటం గమనార్హం.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
27 జూలై 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# సెప్టెంబర్ నుంచి "స్పిరిట్" రెగ్యులర్ షూటింగ్

వరుస పాన్-ఇండియా హిట్స్ అందించిన తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'స్పిరిట్'లోకి ఎంటరవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. హై-ఆక్టేన్ పాన్-వరల్డ్ యాక్షన్ థ్రిల్లర్గా ఈ చిత్రం సంచలనం క్రియేట్ చేసే పవర్ ఫుల్ కొలాబరేషన్ ని చూస్తోంది. ఈ చిత్రంలో ప్రభాస్కు జోడిగా త్రిప్తి దిమ్రి కనిపించనుంది. సందీప్‌రెడ్డివంగా దర్శకత్వం వహించిన యానిమల్లో తన అద్భుతమైన నటనతో పేరుతెచ్చుకున్న త్రిప్తి ఫస్ట్ టైమ్ ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ చివరి నుండి ప్రారంభం కానుందని టీం అధికారికంగా తెలియజేసింది. ఇది గ్రాండ్ సినిమాటిక్ జర్నీకి ప్రారంభాన్ని సూచిస్తుంది.
స్పిరిట్ గ్లోబల్ మూవీగా రూపొందుతోంది. దీనిని తొమ్మిది భాషలలో విడుదల చేయడానికి ప్లాన్స్ సిద్ధం చేస్తున్నారు. ఇంటర్నేషనల్ స్కేల్, యూనివర్సల్ అప్పీల్‌తో ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అలరించబోతోంది. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టి-సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. మ్యాసీవ్ స్కేల్, ఫ్రెష్ లీడ్ పెయిర్, బ్లాక్ బస్టర్ దర్శకుడితో స్పిరిట్ ఇండియన్ సినిమాలో ఒక ల్యాండ్‌మార్క్‌గా మారనుంది.





## 'బ్రాట్' యుద్ధమే రానే సాంగ్ బ్యూటీఫుల్ గా వుంది- నరేష్ వికె



డార్లింగ్ కృష్ణ, మనీషా హీరో హీరోయిన్స్‌గా శశాంక్ దర్శకత్వంలో రూపొందుతున్న మల్టీ లింగ్వల్ మూవీ 'బ్రాట్'. డాల్ఫిన్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై మంజునాథ్ కంద్కూర్ ఈ సినిమాని నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి యుద్ధమే రాని సాంగ్ ని రిలీజ్ చేశారు. సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాటని నవరసరాయ డాక్టర్ నరేష్ వికె లాంచ్ చేశారు. అర్జున్ జన్య సంగీతం అందించిన ఈ పాటకు సనారె లిరిక్స్ రాశారు. ఈ బ్యూటీఫుల్ లవ్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నవరసరాయ డాక్టర్ నరేష్ వికె మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి చాలా హార్ట్ ఫుల్‌గా వచ్చాను. మంజునాథ్ గారు మంచి స్నేహితుడు. మంచి వ్యక్తి. ఆడియన్స్ పల్స్ తెలిసిన ప్రొడ్యూసర్. నాతో కన్నడలో సూపర్ డూపర్ హిట్ సినిమా చేశారు. చాలా రోజుల తర్వాత అద్భుతమైన సినిమా బ్రాట్ తో వస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో చిత్రీకరించి విడుదల చేస్తున్నారు. ఈ సినిమా తెలుగులో పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ కృష్ణ కి తెలుగులోకి స్వాగతం పలుకుతున్నాను. ఈ సినిమా తనకు చాలా అద్భుతమైన పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. శశాంక్ చాలా ట్యాలెంటెడ్ డైరెక్టర్. మనిషా అద్భుతమైన నటి. ఈ సినిమాలో కూడా తన నటన అద్భుతంగా ఉంటుందని భావిస్తున్నాను .యూత్ కి పర్ఫెక్ట్ ఫిలిం ఇది. టీజర్ చూశాను. చాలా ప్రామిస్ గా ఉంది. మ్యూజికల్ గా ఈ సినిమా సూపర్ హిట్. సిద్ శ్రీరామ్ పాడారంటే తప్పకుండా ఆ పాటలో విషయం ఉంటుంది. సనారె లిరిక్స్ చాలా అందంగా రాశారు. టీమ్ అందరికీ కంగ్రాట్యులేషన్స్. ఈ సినిమా అన్ని భాషల్లో బిగ్ హిట్ కావాలని కోరుకుంటు న్నాను' అన్నారు. నిర్మాత మంజునాథ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నరేష్‌గారు నాకు చాలా మంచి ఫ్రెండ్. నాకు ఎలాంటి సపోర్ట్ కావాలన్నా ఆయనకే చెప్తాను. ఆయన ప్రతి సందర్భంలో నాకు సపోర్ట్ చేస్తున్నారు. ఈ పాట లాగే సినిమా కూడా మీ అందరికీ నచ్చుతుంది. చాలా పెద్ద హిట్ అవుతుందని నమ్మకం ఉంది. తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను చూసి పెద్ద విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు.

## జయ భేరి ఆర్ట్స్‌లో తీసిన చిత్రాలన్నీ ఒకెత్తు.. 'అతడు' ఇంకో ఎత్తు- మురళీ మోహన్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన 'అతడు' క్లాసిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. 'అతడు' చిత్రం క్రేజ్ ఇప్పటికీ ఎప్పటికీ చెక్కు చెదరకుండా అలానే నిలిచింది. జయభేరి ఆర్ట్స్ బ్యానర్ మీద మురళీ మోహన్ నిర్మించిన ఈ చిత్రాన్ని మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఆగస్ట్ 9న రీ రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. మురళీ మోహన్ మాట్లాడుతూ .. 'మా బ్యానర్‌లో 2005 ఆగస్ట్ 10న అతడు సినిమాను రిలీజ్ చేశాం. ఇప్పుడు ఆగస్ట్ 9న మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నాం. టెక్నాలజీ పరంగా అప్ గ్రేడ్ చేసి ఈ మూవీని మళ్లీ విడుదల చేస్తున్నాం. ఈ క్రమంలో మాకు ప్రసాద్ అండ్ టీం సహకరించింది. రైటర్‌గా త్రివిక్రమ్ గారు మంచి సక్సెస్‌లో ఉన్నప్పుడు మా బ్యానర్‌లో దర్శకుడిగా పరిచయం చేసి, ఆయనతో మొదటి సినిమా చేయాలని అనుకున్నాం. ఆ టైంలో కథ చెప్పమని ఆయన్ను పిలిపించాం. స్రవంతి కిషోర్ గారికి మాటిచ్చాను.. వారి బ్యానర్‌లో సినిమా చేసిన తరువాత మీ వద్దకు వస్తానని త్రివిక్రమ్ అన్నారు. ఆ తరువాత మా వద్దకు వచ్చి మూడు గంటల పాటుగా ఈ 'అతడు' కథను కళ్లకు కట్టినట్టుగా చెప్పారు. హీరో అంటే సుగుణాభిరాముడు అని అంతా అనుకునేలా పాత చిత్రాలు వస్తుండేవి. కానీ ఇందులో హీరో పాత్ర కాస్త నెగెటివ్ ధోరణిలో ఉంది కదా? అని అంటే.. ఇప్పుడు అదే ట్రెండ్ అని త్రివిక్రమ్ అన్నారు. సరే అని అంతా ఆయన మీదే భారం వేశాం. ఓ ఇంటి సెట్‌ను వేస్తే అందరూ అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు. దాదాపు 90 శాతం సీన్లు అదే సెట్‌లో షూటింగ్ చేశాం. ఆ తరువాత ఆ సెట్‌ను చాలా మంది వాడుకున్నారు. అయితే ఆ తరువాతి కాలంలో ఓఆర్ఆర్ రావడంతో ఆ సెట్ వెళ్లిపోయింది. లేదంటే అక్కడే ఓ స్టూడియో కూడా కట్టేవాళ్లం. 'అతడు' మూవీ కోసం మహేష్ బాబు గారు చాలా సహకరించారు. ఎంత ఆలస్యమైనా సరే, ఎన్ని డేట్లు అయినా సరే మహేష్ బాబు గారు ఇచ్చారు. క్లైమాక్స్ ఫైట్ కోసం చాలా కష్టపడ్డారు. సినిమాకు చాలా మంచి పేరు వచ్చింది. బుల్లితెరపై 'అతడు' కొత్త చరిత్రను సృష్టించింది. ఈ చిత్రం మా సంస్థకు మంచి గౌరవాన్ని తీసుకు వచ్చింది.



## కూలీలో అందరూ రిలేట్ అయ్యే చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను



సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమిర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రుతి హసన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

కూలీ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?
రజినీకాంత్‌గారితో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. చాలా గ్రేట్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాలో నా క్యారెక్టర్ నాకు పర్సనల్ చాలా కనెక్ట్ అయింది. ఆడియన్స్ కూడా తప్పకుండా కనెక్ట్ అవుతుందని నమ్మకం ఉంది. ముఖ్యంగా అమ్మాయిలు చాలా కనెక్ట్ అవుతారు. ఒక అమ్మాయిగా ఆ క్యారెక్టర్ కి నేను చాలా కనెక్ట్ అయ్యాను. నా క్యారెక్టర్‌లో చాలా మంచి ఎమోషన్ ఉంటుంది. డైరెక్టర్‌గారు చాలా అద్భుతంగా డిజైన్ చేశారు

మీరు ఈ సినిమాలో రజనీకాంత్‌గారి కూతురుగా కనిపిస్తారని వినిపిస్తోంది?
లేదండీ. నేను సత్య రాజ్‌గారి అమ్మాయిగా కనిపిస్తాను.

నాగార్జునగారు ఉపేంద్రగారు ఇలా చాలామంది స్టార్స్ ఉన్నారు. వాళ్ళ అందరితో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎలా అనిపించింది?
అమేజింగ్ ఎక్స్పీరియన్స్. ఇప్పటి వరకు చాలా మంది స్టార్స్ తో కలిసి పని చేశాను. కానీ ఈ ఎక్స్పీరియన్స్ మాత్రం చాలా డిఫరెంట్. ప్రతి ఆర్టిస్ట్ కి ఇంతమంది సూపర్ స్టార్స్ తో ఒకే సినిమాలో పని చేసే అవకాశం దొరకదు. ఇది చాలా స్పెషల్ మూవీ.

డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ గారు ఈ కథ గురించి చెప్పినప్పుడు మీకు నచ్చిన ఎలిమెంట్ ఏమిటి?
నేను మ్యూజిక్ ఆల్బమ్ కోసం ఆయన్ని కలవడం జరిగింది. ఆ వర్క్ జరుగుతున్నప్పుడు ఆయన సర్ప్రైజింగ్‌గా ఈ క్యారెక్టర్ గురించి చెప్పారు. లోకేష్ గారి సినిమాలు డార్క్, గన్స్. యాక్షన్‌తో ముడిపడి ఉంటాయి.

## డైలాగ్ కింగ్ సాయి కుమార్ బర్త్ డే స్పెషల్



విలక్షణ నటుడు సాయి కుమార్ పేరు వింటే ఎన్నో అద్భుతమైన డైలాగ్?లు మన కళ్ల ముందు మెదులుతాయి. హీరోగా, విలన్‌గా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా, డబ్బింగ్ ఆర్టిస్టుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలతో దక్షిణాది సినీ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. నేడు (జూలై 27) ఆయన 65వ పుట్టిన రోజు. ఇక ఈ ఏడాదితోనే ఆయనకు నటుడిగా 50 ఏళ్లు నిండాయి. ఈ 50ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో గొప్ప చిత్రాలతో మెప్పించిన సాయి కుమార్ ఈ ఏడాది బ్లాక్ బస్టర్ ప్రాజెక్ట్‌లతో బాక్సాఫీస్ వద్ద సందడి చేశారు. ఇలాంటి అద్వితీయ నటుడి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కథనం మీకోసం.
1975 జనవరి 9న 'దేవుడు చేసిన పెళ్లి' చిత్రంతో నటుడిగా అరంగేట్రం చేశారు. ఆ చిత్రం కూడా సంక్రాంతికి విడుదలై అప్పట్లో సంచలనం సృష్టించింది. నటుడిగా 50వ ఏటలోకి అడుగు పెట్టిన సాయి కుమార్ ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం అనే చిత్రంలో నటించి మెప్పించారు. ఆ సినిమా ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక ఇదే ఏడాది సాయి కుమార్ ప్రధాన పాత్రను పోషించిన 'కోర్ట్' మూవీ కూడా భారీ విజయాన్ని సాధించింది. కొత్త తరం ఆర్టిస్టులు వస్తున్నా, గట్టి పోటీ ఏర్పడినా.. నటుడిగా 50 ఏళ్లు గడిచినా కూడా సాయి కుమార్ ఇప్పటికీ చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ.. ప్రతీ సినిమాతో ప్రేక్షకుల్ని మెప్పిస్తున్నారు. ప్రస్తుతం ఆయన సాయి ధరమ్ తేజ్ 'సంబరాల ఏటిగట్టు', నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్', కిరణ్ అబ్బవరం 'కే ర్యాంప్', అల్లరి నరేష్ '12ఏ రైల్వే కాలనీ', 'ధర్మస్థల నియోజకవర్గం', 'రాజాధి రాజా', కోన వెంకట్ గారితో ఓ సినిమా, ఎస్వీ కృష్ణారెడ్డి గారితో మరో చిత్రం అంటూ ఇలా ఫుల్ బిజీగా ఉన్నారు. సాయి కుమార్ కేవలం తెలుగు ప్రాజెక్టులతోనే కాకుండా కన్నడ, తమిళ చిత్రాలతోనూ సందడి చేస్తున్నారు. కన్నడలో 'చౌకీదార్', 'సత్య సన్నాఫ్ హరిశ్చంద్ర', శివ రాజ్ కుమార్ గారితో ఓ సినిమా చేస్తున్నారు. తమిళంలో 'డీజిల్', విక్రమ్ ప్రభుతో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. ఇక వెబ్ సిరీస్‌ల విషయానికి వస్తే దేవా కట్టా 'మయసభ', క్రిష్ తెరకెక్కిస్తున్న 'కన్యా శుల్కం' అంటూ అలరించబోతోన్నారు. సాయి కుమార్ తన తనయుడు ఆదితో 'ఇన్‌స్పెక్టర్ యుగంధర్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఇక సాయి కుమార్ నట వారసత్వాన్ని కూడా ఆది ముందుకు తీసుకు వెళ్తున్నారు. ఆది త్వరలోనే 'శంబాల' అంటూ అందరినీ మెప్పించబోతోన్నారు. సాయి కుమార్ ఇలాంటి పుట్టిన రోజులెన్నో జరుపుకోవాలని అభిమానులు, సినీ ప్రేమికులు కోరుకుంటున్నారు.

## 'మిరాయ్' ఫస్ట్ సింగిల్ 'వైబ్ ఉంది'

హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిరాయ్'లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం గ్లింప్స్, టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి సింగిల్ వైబ్ ఉంది ప్రోమో సంచలనం సృష్టించింది. ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు, టీం సాంగ్ పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేసింది. వైబ్ ఉంది తుఫానులా మిమ్మల్ని తాకే మ్యూజికల్ వైబ్, పవర్ ఫుల్ కంపోజిషన్ తో సాంగ్ అదిరిపోయింది. ఈ ట్రాక్‌లో అకార్డియన్లు, సాక్సోఫోన్లు, పవర్ ఫుల్ డ్రమ్స్ హై-ఆక్టేన్ ఎనర్జీని క్రియేట్ చేశాయి. కృష్ణకాంత్ లిరిక్స్ తెలుగు, ఇంగ్లీషులను నేచురల్‌గా బ్లెండ్ చేసి హీరో ఎమోషన్‌ని, హీరోయిన్ అందాన్ని అద్భుతంగా హైలైట్ చేశాయి. తేజా సజ్జా ప్రతి ఫ్రేమ్‌లో ఎనర్జీ, ఛార్మ్, డాన్స్ స్టెప్స్‌తో అదరగొట్టాడు. డ్యాన్స్ మూమెంట్స్ లో అతని గ్రేస్ మెస్మరైజ్ చేసింది. అర్మాన్ మాలిక్ మాజిక్ వోకల్స్‌తో ఆకట్టుకున్నాడు. సాఫ్ట్‌గా, అలాగే హై బీట్‌కి తగ్గట్టే పవర్ఫుల్‌గా పాడాడు. విజువల్‌గా పాట నెక్స్ట్ లెవల్ లో వుంది. అర్బన్ సెట్టింగ్‌లో, స్టైలిష్ షాట్స్, లైటింగ్, డిజైన్ చూస్తుంటే అద్భుతం అనిపించింది. తేజ-రితికా నాయక్ కెమిస్ట్రీ, డాన్స్ మూమెంట్స్ అలరించారు. తేజ స్టైల్ గ్రేస్ టాప్ గేర్‌లో ఉంది. రితికా గ్లామరస్‌గా కిల్లింగ్ లుక్ లో మెరిసిపోతుంది. మొత్తానికి ట్రెండీ టచ్‌తో పాటు చిన్న క్లాసికల్ హింట్స్‌తో వైబ్ ఉంది పాట మాస్‌ని, క్లాస్‌ని రెండిటినీ కనెక్ట్ చేస్తోంది. వైబ్ ఉంది అన్ని మ్యూజిక్ చార్ట్స్‌తో టాప్‌లో ఉండబోతోంది. మనోజ్ మంచు ఈ సినిమాలో పవర్ ఫుల్ విలన్‌గా కనిపించబోతున్నారు. శ్రీయ శరణ్, జయరామ్, జగపతిబాబు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## చిత్రపురి కాలనీ పై వచ్చే ఆరోపణలకు క్లారిటీ ఇచ్చిన అధ్యక్షులు - వల్లభనేని అనిల్ కుమార్

హైదరాబాద్ లోని చిత్రపురి కాలనీ పై కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆరోపణలతో కూడిన వ్యాఖ్యలు మీడియాలో వినిపిస్తూ ఉన్నాయి. వాటిపై ఒక క్లారిటీ ఇస్తూ చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ గారు మీడియాతో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో చిత్రపరి కాలనీలో కొత్తగా నిర్మించబోతున్న సఫైర్ సూట్, రో హౌసెస్, డూప్లెక్స్ తదితర నిర్మాణాలకు సంబంధించి అలాగే టవర్స్ కి సంబంధించిన వాటిపై మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "సాధారణంగా చిత్రపురి కాలనీలో ఆరు నెలలకు ఒకసారి సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో అందరం ఒక కుటుంబ సభ్యులులాగా కూర్చుని మాట్లాడుకుని మాకు ఉన్న సమస్యల గురించి చర్చించుకుంటాము. కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది ఈ సమావేశంలో మాట్లాడకుండా చలో ఫిలిం ఛాంబర్, చలో గాంధీభవన్ అంటూ బయటికి వస్తున్నారు. వారిలో అసలు చిత్రపురి కాలనీకి సంబంధం లేని వారు కూడా ఉండటం ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. కాలనీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు, అలాగే కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. ఈ కారణంగా కాలనీలో ఉండే ఎంతోమంది కొన్ని భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే చిత్రపురి కాలనీ ఎన్నో సంవత్సరంలో ఉంది. ఆ సమస్యల నుండి ఎలా బయటపడాలి అని ఒక కుటుంబం లాగా అందరం కలిసి ముందుకు వెళున్నాము. అవినీతి జరిగింది అంటూ మా దగ్గర ఆధారాలు ఉన్నాయని మాట్లాడేవారు వారి దగ్గర ఉన్న ఆధారాలు తీసుకుని వస్తే బహిరంగంగా మాట్లాడేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసాము. కాని ఎవరు రాలేదు. అంతేకానీ ఈ సమావేశం వ్యక్తిగతమైనది కాదు. చిత్రపురి కాలనీలో 4713 కుటుంబాలు ఇప్పటికే నివాసం ఉంటున్నారు. 700 నుండి 850 కోట్ల మధ్య ఉన్న చిత్రపురి కాలనీ పై సుమారు 3000 కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు మాట్లాడుతున్నారు. చిత్రపురి కాలనీ స్థలం ఉచితంగా రాలేదు. ఆరోపణలు చేసే వారితో బహిరంగంగా మాట్లాడేందుకు లైవ్ పెట్టి మరి మీడియా సమక్షంలో మాట్లాడేందుకు ఈ సమావేశానికి రావడం జరిగింది. కోర్టులో ఉన్న కొన్ని విషయాలపై నేను మాట్లాడలేను కాని మిగతా వాటిపై నేను మాట్లాడతాను " అంటూ మీడియా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

- ఫిలిం ఛాంబర్ ను ఒక పెద్దదిగా చూసుకొని ఏదైనా సమస్య వస్తే ఛాంబర్ ముందుకు తీసుకుని వచ్చే తరుణంలో నేడు ఈ సమాసాన్ని ఫిలిం చాంబర్లో నిర్వహించడం జరిగింది.
- చిత్రపురి కాలనీలో జాయిన్ కావాలంటే కచ్చితంగా సినీ కార్మికులయ్యే ఉండాలి. ప్రస్తుతానికి సుమారు 60 శాతం మాత్రమే అలా ఉన్నారు. కొంతమంది అమ్ముకుని బయటకు వెళ్లిపోయారు.
- 2009లోనే పర్మిషన్లు తీసుకుని రో హౌసులు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత 2017లో కూడా మరికొన్ని పర్మిషన్లతో 2గా మరి కొన్ని రో హౌసులు నిర్మించడం జరిగింది. అవి అన్ని పెర్మిషన్ తోనే జరిగాయి కాని కొంతమంది కేసులు పెట్టిన కారణంగా ఆ కట్టడాలు ఆపడం జరిగింది.
- ఇప్పటికీ ఉన్న రేట్లు అన్ని సమావేశంలో చర్చించుకుని ఫిక్స్ చేసినవే. అలాగే కాలనీ పై ఉన్న అప్పును దృష్టిలో పెట్టుకొని ఆ రేట్లు నిర్ణయించడం జరిగింది. సఫైర్ సూట్ నిర్మించేందుకు అన్ని పర్మిషన్లతోనే ముందుకు వెళ్తున్నాము.
- శ్రావణమాసంలో కొత్త నిర్మాణాలు మొదలుపెట్టనున్నాము. చుట్టుపక్కల ఉన్న ఎన్నో గేటెడ్ కమ్యూనిటీలకు తగ్గట్లు అన్ని రకాల ఎమినిటీస్ తో సఫైర్ సూట్ నిర్మించబోతున్నాము. ఈ కొత్త ప్రాజెక్టు పూర్తి కాకపోతే కాలనీ మనుగడకే సమస్య వచ్చే అవకాశం ఉంది.



## జులై 28న ధనుష్ "మిస్టర్ కార్తీక్" రీ రిలీజ్

ఎన్నో సూపర్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకుడు శ్రీ రాఘవ దర్శకత్వంలో టాలెంటెడ్ హీరో ధనుష్ హీరోగా రీచా గంగోపాధ్యాయ హీరోయిన్ గా నటించిన చిత్రం మయక్కమ్ ఎన్న. తెలుగులో ఈ చిత్రం మిస్టర్ కార్తీక్ గా 2016 లో విడుదలై రొమాంటిక్ లవ్ స్టోరీగా మంచి విజయం సాధించింది. జివి. ప్రకాష్ అందించిన సంగీతం ఈ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలిచింది. ధనుష్ పుట్టినరోజు సందర్భంగా మిస్టర్ కార్తీక్ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు. జులై 28న ఈ చిత్రాన్ని భారీగా థియేటర్స్ లో రీ రిలీజ్ చేస్తున్నారు. ఓం శివగంగా ఎంటర్ప్రైజెస్ బ్యానర్ పై శ్రీమతి కాడబోయిన లతా మండేశ్వరి సమర్పణలో నిర్మాత కాడబోయిన బాబు రావు ఈ సినిమాను తెలుగులో రీ రిలీజ్ చేస్తున్నారు.
దర్శకుడు శ్రీ రాఘవ కొన్ని హృదయానికి దగ్గరగా ఉండే సన్నివేశాలను అద్భుతంగా తెరకెక్కిస్తారు, అలా ఈ మిస్టర్ కార్తీక్ సినిమాలో హీరో హీరోయిన్ మధ్య వచ్చే అనేక ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ఇటీవల తమిళంలో ఈ సినిమా రీ రిలీజ్ అయ్యి మంచి విజయం సాధించింది. ఇదే స్థాయిలో తెలుగులో సక్సెస్ కానుంది ఈ మూవీ.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.